వైసీపీ మూకల గొడ్డలివేటుకు మృతి చెందిన మునయ్య కుటుంబానికి టీడీపీ అండగా నిలిచింది. తక్షణ సాయంగా రూ.2 లక్షలు అందించింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఫోన్‌లో మునయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి భరోసా ఇచ్చారు. గిద్దలూరు మండలం పరమేశ్వరనగర్‌కు చెందిన మునయ్య ఇటీవల వైసీపీ నుంచి టీడీపీలోకి వెళ్లారు. ఈ నెల 10న మేదరమెట్లలో జరిగిన వైసీపీ సిద్ధం సభకు రావాలని అతనిపై నాయకులు ఒత్తిడి తెచ్చారు. అందుకు అంగీకరించని మునయ్య.. బొప్పూడి వద్ద జరిగిన టీడీపీ ప్రజాగళం సభకు గ్రామస్థులను సమీకరించుకొని వెళ్లారు. దీంతో కక్ష పెంచుకున్న వైసీపీ మూకలు ఇంటి బయట నిద్రిస్తున్న అతనిపై గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అతను హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఏడాదిన్నర క్రితమే చంపుతామని బెదిరింపు కాల్స్ రావడంతో అప్పట్లో ఆధారాలతో సహా మునయ్య ఫిర్యాదు చేసినా పోలీసులు ఏమాత్రం పట్టించుకోలేదు.

టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి

పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే

రూ.2లక్షల ఆర్థిక సాయం అందజేత

బాధిత కుటుంబాన్ని ఫోన్‌లో

పరామర్శించిన అచ్చెన్నాయుడు



మృతుడికుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

హత్య కేసులో నిందితులను వదిలేశారని ఆరోపణ

ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

కుట్రదారులపై కేసు నమోదు చేయాలని మృతుడు బంధువుల డిమాండ్

గిద్దలూరు టౌన్, మార్చి 21 : ఇంటి ఆవరణలో ఉన్న టీడీపీ నాయకుడు పాముల మునయ్యపై గ్రామానికి చెందిన నలుగురు వైసీపీ కార్యకర్తలు క్రూరంగా గాయపరచగా, చికిత్స పొందుతూ మునయ్య మంగళవారం మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం గిద్దలూరు మండలం గడికోట పంచాయతీలోని పరమేశ్వర్‌నగర్‌లో కుటుంబసభ్యులు మునయ్య అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల కార్యక్రమానికి టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మునయ్య భార్య మల్లమ్మ, తండ్రి చిన్నయ్య, తల్లి నాగమణితోపాటు బంధువులు మాట్లాడుతూ మునయ్య హత్య కేసులో వైసీపీ కార్యకర్తలు గూండాల చిన్నఅల్లూరయ్య, కొమ్మి రంగనాయకులు, గూండాల ఈశ్వరయ్య, గూండాల ప్రేమ్‌కుమార్‌లు హత్య చేశారన్నారు. వీరితోపాటు వైసీపీ నాయకులు గడికోట ఎంపీటీసీ సభ్యుడు పిడుగు శ్రీనివాసరెడ్డి, బీవీ కృష్ణారెడ్డిల పాత్ర ఉందని ఆరోపించారు. హత్య జరిగిన సమయంలో శ్రీనివాసరెడ్డి గ్రామపరిసరాలలో సంచరించాడని వారు పేర్కొన్నారు. ఈ హత్యకు ఆయనే ప్రణాళిక రూపొందించాడని చెబుతున్నారు. ఈ హత్య వెనుక శ్రీనివాసరెడ్డి, క్రిష్ణారెడ్డిల పాత్ర ఉందని, తాము ఎంత చెప్పినా పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ కేసులో లోతుగా దర్యాప్తు చేయాలని కోరారు.

రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేత

టీడీపీ నాయకుడు మునయ్య మృతితో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. గురువారం అంత్యక్రియల అనంతరం ముత్తుముల బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. మునయ్య తల్లిదండ్రులు చిన్నయ్య, నాగమణి, భార్య మల్లమ్మతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ధైర్యం చెప్పారు. అనంతరం అశోక్‌రెడ్డి మునయ్య భార్య మల్లమ్మకు రూ.2లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

మునయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం

గిద్దలూరుటౌన్, మార్చి 21 : వైసీపీ నాయకుల చేతిలో దారుణహత్యకు గురైన టీడీపీ నాయకుడు పాముల మునయ్య కుటుంబాన్ని టీడీపీ అన్నివిధాలా ఆదుకుంటుందని ఆ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ నెల 18న వైసీపీ నాయకుల చేతిలో తీవ్రంగా గాయపడిన మునయ్య హైదరాబాద్ కిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. గత రాత్రి మృతదేహం మండలంలోని గడికోట పంచాయతీ పరిధిలోని పరమేశ్వర్‌నగర్‌కు చేరుకొంది. దీంతో గురువారం టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి గ్రామానికి వెళ్లి మునయ్య మృతదేహానికి టీడీపీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మునయ్యను హత్య చేసిన వైసీపీ నాయకులను, వారి వెనుక ఉండి నడిపించిన సూత్రధారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వారిని వదిలేది లేదని హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో హత్యా రాజకీయాలకు తెరలేపిన వారిని ప్రజలు ఉపేక్షించబోరన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోషులకు శిక్షపడే వరకు టీడీపీ పోరాటం చేస్తోందన్నారు. అనంతరం అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అశోక్‌రెడ్డి అక్కడే ఉన్నారు. మునయ్య అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు. ఆయనతోపాటు జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్‌యాదవ్ కూడా పాడెను మోశారు. కార్యక్రమంలో మాగుంట తరఫున పరిశీలకులు శైలేంద్రకుమార్‌రెడ్డి, పూనూరు జగన్‌మోహన్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు షాన్షావలి, కౌన్సిలర్ చంద్రశేఖర్‌యాదవ్, బీజేపీ నాయకులు పిడతల రమేష్‌రెడ్డి, టీడీపీ నాయకులు బిల్లా రమేష్, యోగానంద్, జీవనేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మునయ్య(ఫైల్)

ఫోన్‌లో అచ్చెన్నాయుడు పరామర్శ

బాధిత కుటుంబసభ్యులను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటన జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

పోలీసుల బందోబస్తు

మునయ్య హత్యతో పరమేశ్వర్‌నగర్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. గిద్దలూరు అర్బన్, రూరల్ సీఐలు వీరసోమయ్య, ప్రసాద్‌తోపాటు కంభం, బేస్తవారపేట, రాచర్ల, కొమరోలు మండలాల ఎస్సైలతో పాటు 25 మంది సిబ్బంది గ్రామంలో మకాం వేశారు. ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకోకుండా పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశారు. గురువారం అంత్యక్రియలు ముగిసే వరకు గస్తీ కాశారు.



హత్యోదంతంపై ఎస్ఈసీ సీరియస్

స్వయంగా హాజరై వివరణ ఇచ్చిన ఎస్పీ

సీఈసీకి నివేదిక ఇవ్వనున్న ఎస్ఈసీ

ఒంగోలు(క్రైం), మార్చి 21 : ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత గిద్దలూరు మండలంలో టీడీపీ కార్యకర్త పాముల మునయ్య హత్యను ఎన్నికల కమిషన్ సీరియస్‌గా తీసుకుంది. బుధవారం సాయంత్రం ఎస్ఈసీ ఎదుట స్వయంగా హాజరు కావాలని ఎస్పీ పరమేశ్వరరెడ్డికి ఉత్తర్వులు అందాయి. దీంతో ఎస్పీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనా ఎదుట హాజరయ్యారు. మునయ్య హత్యపై నివేదిక ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా హత్య జరగడంపై ఎస్ఈసీ తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. శాంతిభద్రతల వైఫల్యం చెందడమేమిటి అని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అదేసమయంలో మునయ్య హత్యపై ఎస్పీ ఇచ్చిన నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిస్తామని మీనా తెలిపినట్లు సమాచారం. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు అదుపులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. మునయ్యను చంపుతానని వచ్చిన బెదిరింపు ఫోన్ కాల్ రికార్డును పోలీసులకు అందజేసినా పట్టించుకోలేదని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది.

నలుగురిని అరెస్టు చేశాం : మార్కాపురం డీఎస్పీ

మునయ్య హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు మార్కాపురం డీఎస్పీ బాలసుందరరావు తెలిపారు. ఇంకా విచారణ చేస్తున్నామని, అన్ని కోణాలలో దర్యాప్తు సాగుతోందని చెప్పారు. హత్య కేసులో ఎవరి పాత్ర ఉన్నా వదిలేది లేదన్నారు.

వలంటీర్లపై వేటు

కోడ్ ఉల్లంఘించినందుకు సింగరాయకొండలో

విధుల నుంచి ముగ్గురు తొలగింపు

తూర్పుగంగవరంలో మరొకరు.. కొమరోలులో వీఓఏ కూడా

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సింగరాయకొండ, మార్చి 21 : జిల్లావ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వలంటీర్లపై అధికారులు వేటువేశారు. బుధవారం సింగరాయకొండలో మంత్రి సురేష్, వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వలంటీర్లు పొన్నూరి సురేష్, సిరిమల్లె మణికంఠ, దేపూరి శివయ్య పాల్గొన్నారు. దీనిపై గురువారం ఆంధ్రజ్యోతిలో వైసీపీ.. వలంటీర్ అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. వారిని విధుల నుంచి తొలగించినట్లు ఎంపీడీవో నగేష్‌కుమారి చెప్పారు.

బూచేపల్లి ప్రచారంలో ఉన్నారని..

తాళ్లూరు : ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తూర్పుగంగవరం వలంటీర్ ఎన్.గోపిని ఎంపీడీవో కె.యుగకీర్తి విధుల నుంచి తొలగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తూర్పుగంగవరం గ్రామంలో మంగళవారం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ నిర్వహించిన ప్రచారంలో వలంటీర్ గోపి వైసీపీ బనియన్ వేసుకుని ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నాడు. దీనిపై కొందరు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన గోపిని విధుల నుంచి పూర్తిగా తొలగిస్తూ దర్శి ఈఆర్‌వోకు ఉత్తర్వులు జారీ చేశారు. వలంటీర్లు పాల్గొనవద్దని ఎన్నిల అధికారులు హెచ్చరిస్తున్నా కొందరు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు.

వైసీపీ కండువాలు వేయిస్తున్న వలంటీరు

పుల్లలచెరువు, మార్చి 21 : ప్రభుత్వ నుంచి జీతం తీసుకుంటూ వైసీపీకి అనుకూలంగా మురికిమల్ల తాండ వలంటీరు ఆ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గురువారం వైపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన కార్యక్రమంలో వారికి మురికిమల్లతాండ వలంటీరు ఆర్.వెంకటేశ్వరనాయక్ వైసీపీ కండువ వేసుకున్నారు. ఓ వైపు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వలంటీర్లు యథేచ్ఛగా వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొంటూ వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు. కోడ్ అమల్లో ఉన్న వైసీపీ కార్యక్రమంలో పాల్గొన్న వలంటీరుపై ఎన్నికల అధికారులు ఏటువంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.



ఎర్రగొండపాలెంలో వైసీపీ ఇన్‌చార్జితో కలిసి పార్టీ కండువాలు వేయిస్తున్న వలంటీరు వెంకటేశ్వరనాయక్

పార్టీ ప్రచారంలో పాల్గొనడంతో..

కొమరోలు: కొమరోలులోని బ్రాహ్మణవీధి, సుంకరి వీధుల్లో వైసీపీ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాజుపాలెం వీవోఏ బండారు శిరీషను విధుల నుంచి తొలగించినట్లు వైకేపీ ఏపీఎం పాండురంగప్రసాదు గురువారం తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కోడ్‌ను ఉల్లంఘించిన వీవో ఏను తొలగిస్తున్నట్లు గ్రామైక్య సభ్యులు అత్యవసర సమావేశం నిర్వహించి తీర్మానించారు. తీర్మానాన్ని మండల మహిళా సమాఖ్యకు పంపి తొలగించినట్లు ఏపీఎం తెలిపారు. వైకేపీ పరిధిలో ఎవరైనా ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనవద్దన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

ఎన్నికల కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన



కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 21 : సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పకడ్బందీగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. 2024 ఎన్నికల కోసం ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభమైందన్నారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీ విజిల్, ఎన్నికల వ్యయం, స్వీప్, సువిధ సెల్, మీడియా మానిటరింగ్ సెల్ తదితర విభాగాలను కూడా పనిచేస్తాయని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి 14 మంది నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ఠంగా, ఖచ్చితంగా అమలయ్యేలా అవసరమైన అన్నీ చర్యలు తీసుకుంటామన్నారు. సీవిజిల్ యాప్‌లో మోడల్ కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదులను ప్రజలు పంపవచ్చని తెలిపారు. పార్టీలకు చెందిన వారు మద్యం, నగదు, బహుమతులు వంటివి పంపిణీ చేస్తే లైవ్ ఫొటోలు, వీడియోలు ఈ యాప్ ద్వారా పంపవచ్చని తెలిపారు. యాప్‌లో పెట్టిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరిస్తామన్నారు. దీనితోపాటు 1950కాల్ సెంటర్ నెంబరుకు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గ కేంద్రాలలో కమాండ్ కంట్రోల్ రూములు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట డ్వామా పీడీ అర్జున్‌రావు, జిల్లా ఉపాధికల్పనా అధికారి భరద్వాజ్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

దర్శిపై టీడీపీ తుది కసరత్తు

తాజాగా సత్య పేరు పరిశీలన

నేడోరేపో తుది నిర్ణయం

రేపోమాపో దర్శి, చీరాల అభ్యర్థుల ప్రకటన

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

దర్శి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిపై ఆ పార్టీ అధిష్ఠానం తుది కసరత్తు చేపట్టింది. హైదరాబాద్‌లో గురువారం టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మధ్య జరిగిన చర్చల అనంతరం టీడీపీ అభ్యర్థుల తుది జాబితాపై కసరత్తు ముమ్మరం చేసినట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇంకా 16 అసెంబ్లీ అభ్యర్థులను టీడీపీ ప్రకటించాల్సి ఉండగా అందులో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో దర్శితోపాటు చీరాల అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. కాగా దర్శి నుంచి ఇప్పటికే ఆ పార్టీ పరిశీలనలో ఉన్న నాయకుల పేర్లలో జిల్లాకు చెందిన టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పేరును పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని భావించిన సత్యకు పార్టీ అధిష్ఠానం ఉత్తరాంధ్ర జిల్లా కోఆర్డినేటర్ పదవి అప్పగించింది. ఆ బాధ్యతల నిర్వహణలో సత్యా సఫలీకృతులయ్యారని అధినాయకత్వం భావించినట్లు తెలిసింది. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లాలో సమస్యలు ఉన్న నియోజకవర్గాల్లో సత్యకు బాధ్యతలు అప్పగించారు. దర్శి పాదయాత్ర సమయంలో సత్య తన వంతు ప్రోత్సాహం అందించారు. ఈ నేపథ్యంలో దర్శి నుంచి సత్యను రంగంలో దింపితే ఎలా ఉంటుందనే అంశంపై గురువారం అధిష్ఠానం ఒక పరిశీలన చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఉమ్మడి జిల్లాకు చెందిన ఒకరిద్దరు ముఖ్య నాయకులతో కూడా కీలక నాయకులు మాట్లాడటం విశేషం.

ప్రస్తుతం జనసేన తరఫున పనిచేస్తున్న గరికపాటి వెంకట్‌తో పాటు టీడీపీ ఇన్‌చార్జి రవికుమార్, ఇటీవల పార్టీలో చేరిన బాచిన కృష్ణచైతన్య, దివంగత గొట్టిపాటి నర్సయ్య కుమార్తె లక్ష్మీ పేర్లు ఆ పార్టీ పరిశీలన ఉన్న విషయం తెలిసిందే. మధ్యలో టీడీపీలోని ఒకరిద్దరు ముఖ్య నాయకులు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పేరును అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. వీరందరితోపాటు తాజా పరిస్థితుల నేపథ్యంలో సత్య పేరును పరిశీలిస్తుండటం విశేషం. అలాగే చీరాల నుంచి బీసీ అభ్యర్థిని రంగంలో దించాలనే గట్టి నిర్ణయంతో ఉన్న ఆ పార్టీ అధిష్ఠానం ప్రస్తుత ఇన్‌చార్జి ఎంఎం కొండయ్యతోపాటు చేనేత వర్గానికి చెందిన గుంటూరు జిల్లాలోని ఒక మహిళ పేరుతోపాటు మరొకరి పేరు ప్రతిపాదనకు వచ్చాయి. అయితే కొండయ్యయాదవ్ పట్ల అధిష్ఠానం ఎక్కువ మొగ్గు చూపుతోంది. దర్శి అభ్యర్థి విషయంలో నేడో రేపో ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత రెండు స్థానాల అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఇంకో వైపు ఒంగోలు ఎంపీ స్థానం నుంచి మాగుంట రాఘవరెడ్డి పోటీచేస్తారని ఆయన తండ్రి ఎంపీ మాగుంట ప్రకటించి ఉన్నారు. అయితే దేశ వ్యాప్తంగా చోటుచేసుకున్న కొన్ని ఘటనల నేపథ్యంలో తండ్రీకొడుకుల్లో ఎవరైతే బాగుంటుందనే అంశంపై కూడా పరిశీలన చేస్తున్నట్లు సమాచారం.



గిద్దలూరులో అశోక్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కౌన్సిలర్లు

టీడీపీ స్పీడు..!

రోజంతా జనం మధ్యనే, ఇంటింటి ప్రచారం

కార్యకర్తలతో భేటీ, పార్టీలో చేరే వారికి సాదర స్వాగతం

ఒంగోలు, మార్చి 21, (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థులు స్పీడు పెంచారు. ఇంచుమించు అందరూ, వారికి మద్దతుగా నిలుస్తున్న నేతలు, రోజంతా జనం మధ్యనే కనిపిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఆర్భాటపు ప్రచారం కన్నా, నేరుగా ఓటర్లను కలుసుకునేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అదేసమయంలో కార్యకర్తలతో భేటీలు, అలాగే వైసీపీ నుంచి టీడీపీలో చేరేవారికి సాదర స్వాగతం పలికి పార్టీలో చేర్చుకునే పనిలో నిమగ్నమయ్యారు. జిల్లావ్యాప్తంగా గురువారం అన్నీ నియోజకవర్గాలలో ఈ పరిస్థితి కనిపించింది. కొన్నిచోట్ల వైసీపీలో ముఖ్య నాయకులు టీడీపీలో చేరారు. మరికొన్నిచోట్ల ఆత్మీయ సమావేశాలు, గ్రామస్థాయిలో సభలు జరిగాయి.

- కొండపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి శింగరాయకొండలో పార్టీ ముఖ్య నేతలు నిర్వహించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి మరింత ఎక్కువగా తీసుకెళ్లేలా సూచనలు చేశారు. యువనేత దామచర్ల సత్య టంగుటూరు మండలంలోని పదికిపైగా గ్రామాలలో సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో చర్యలపై చర్చించారు. కారుమంచిలో సీనియర్ నేత పూర్ణచంద్రరావు సమక్షంలో పలువురు పార్టీలో చేరారు.



సత్య ఆధ్వర్యంలో టీడీపీలో చేరికలు

- ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఉదయం నగరంలోని 33వ డివిజన్, అలాగే 10వ డివిజన్‌లో కార్యకర్తలతో, అనంతరం పార్టీ కార్యాలయంలో కొత్తపట్నం మండల జనసేన నేతలతో సమావేశం నిర్వహించారు. రాత్రికి నగరంలో 16వ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్నారు.



బూదవాడలో యువకులను ఆహ్వానిస్తున్న బీఎన్

- ఎస్ఎన్‌పాడు మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ఉదయం ఒంగోలులోని తన కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమీక్షలు చేశారు. రాత్రికి చీమకుర్తి మండలం బూదవాడలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా పలువురు చేరికతోపాటు భారీ ర్యాలీ, సభ నిర్వహించారు.

- కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి నేతృత్వంలో చేరికల జోరు కొనసాగింది. వెలిగండ్ల మండలం మొగుళ్ళపల్లికి చెందిన పలువురు పార్టీలో చేరారు. పీసీపల్లి మండలం వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరారు.

- గిద్దలూరులో మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సమక్షంలో వైసీపీ ముఖ్య నేతలు టీడీపీలో చేరారు. నగర పంచాయతీలోని కౌన్సిలర్లు గడ్డం భాస్కర్‌రెడ్డి, లొక్కు రమేష్, కోఆప్షన్ సభ్యుడు జనార్దన్‌తోపాటు వెల్లుపల్లె ఎంపీటీసీ శ్రీనాధ్ టీడీపీలో చేరడంతో వైసీపీకి భారీషాక్ తగిలింది. రాత్రికి కొమరోలు మండలం ఇడమకల్లులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

- మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పొదిలితోపాటు కేకేమిట్ల మండల కార్యకర్తలతో సమావేశం నిర్వహించి సూచనలు చేయగా, ఆయన కుటుంబసభ్యులు ఇంటింటి ప్రచారం చేశారు.

-యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు సమక్షంలో పుల్లలచెరువు మండలం కవలకుంట్ల మాజీ సర్పంచ్ బాలి వెంకటరెడ్డి టీడీపీలో చేరారు. అలాగే వైపాలెం మాజీ ఉపసర్పంచ్ షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. సాయంత్రం పెదారవీడులో ఇంటింటి ప్రచారంలో ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.



ఒంగోలులోని బాలాజీరావు పేటలో జనార్దన్ సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

లోగ్రేడ్‌కు భారీ డిమాండ్

మేలి రకంతో సమానంగా పలుకుతున్న ధర

కిలో రు.220 నుంచి రు.225 లభిస్తున్న వైనం

బేళ్ల కోసం పోటీపడుతున్న పలు కంపెనీల బయ్యర్లు

ఆ రకం తెచ్చేందుకు రైతులు ప్రాధాన్యం

ఒంగోలు, మార్చి 21(ఆంధ్రజ్యోతి) : పొగాకు మార్కెట్‌లో లోగ్రేడ్ హవా నడుస్తోంది. ఆ రకం బేళ్ల కోసం పలు కంపెనీల బయ్యర్లు పోటీపడుతున్నారు. లోగ్రేడ్‌లో మంచిరకం బేళ్లు కనిపిస్తే వాటి కోసం ఆసక్తి చూపుతుండటంతోపాటు మేలురకంతో సమానంగా ధర ఇస్తున్నారు. ప్రస్తుతం మేలు రకం గరిష్ఠ ధర కిలో రూ.231 పలుకుతోంది. ఆ రకంలో ఎక్కువ బేళ్లు కిలో రూ.225 నుంచి రూ.230లోపు ఉంటున్నాయి. అదే సమయంలో లోగ్రేడ్ గరిష్ఠ ధర కూడా రూ.225 వరకు లభిస్తుండటం విశేషం. రైతులు కూడా ప్రస్తుత మార్కెట్ తీరుతో అమ్మకాలకు లోగ్రేడ్ బేళ్లనే అధికంగా తెస్తున్నారు. కొనుగోళ్లు ప్రారంభమై పక్షంరోజులు దాటడంతో ప్రస్తుతం మార్కెట్ ఊపందుకుంది. దక్షిణాదిలో ఉన్న 11 వేలం కేంద్రాలలో రెండు, మూడు చోట్ల మినహా ఇతరచోట్ల రోజు వారీ సగటున 500 బేళ్లకు పైగానే వస్తున్నాయి. అలా రోజుకు 5వేల బేళ్లకు తగ్గకుండా వేలంకేంద్రాలకు వస్తుండగా అందులో 85 నుంచి 90 శాతం వరకు లోగ్రేడ్ ఉంటున్నాయి. ప్రస్తుతం లోగ్రేడ్ కోసం వ్యాపారులు పోటీపడుతున్నారు. కర్నాటకలో వేలం ముగియగా, అక్కడి పొగాకులో కలుపుకొనేందుకు ఉపకరించే లోగ్రేడ్‌లు అయిన ఎఫ్4, ఎఫ్41, ఎఫ్7 రకాలను ఇక్కడి మార్కెట్లో వ్యాపారులు పోటీపడి కొంటున్నారు. అంతేకాక మరోపక్షం తర్వాత లోగ్రేడ్ ధరలు తగ్గుముఖం పడతాయన్న ప్రచారం కూడా ఉంది. దీనికి తోడు మేలురకం గ్రేడ్‌కు భవిష్యత్‌లో ధరలు పెరుగుతాయన్న సంకేతాలు ఇటు బోర్డు అధికారి, అటు వ్యాపారవర్గాల నుంచి ఉన్నాయి. దీంతో మేలురకం బేళ్లను కాకుండా లోగ్రేడ్ బేళ్లను అధికంగా రైతులు అమ్మకాలకు తెస్తున్నారు. అయినా మంచి ధరలే లభిస్తున్నాయి. మేలురకం బేళ్లను కిలో రూ.225 నుంచి రూ.231 వరకు కొంటున్న వ్యాపారులు లోగ్రేడ్ బేళ్లలో నాణ్యత ఉన్న వాటికి కిలో రూ.220 నుంచి రూ.225 వరకు ఇస్తున్నారు. అంతేకాక మార్కెట్లో పెద్ద కంపెనీగా పేరున్న ఐటీసీ, జీపీఐ కంపెనీలకన్నా ఎక్స్‌పోర్టర్లు, డీలర్లే అధికంగా బేళ్ల కోసం పోటీపడుతున్నారు.

పొద్దుపొద్దున్నే ప్రజలతో మమేకం..!

పలు డివిజన్లలో టీడీపీ అభ్యర్థి దామచర్ల విస్తృత పర్యటనలు

పార్టీ గెలుపుపై నాయకులతో సమీక్షలు

ఒంగోలులో ఊపందుకున్న ప్రచారం

వైసీపీ ఎత్తుగడలను తిప్పికొట్టాలని శ్రేణులకు దిశానిర్దేశం



33వ డివిజన్‌లో పర్యటిస్తున్న దామచర్ల జనార్దన్



కొప్పోలులో రఘుని పరామర్శిస్తున్న దామచర్ల

ఒంగోలు (కార్పొరేషన్), మార్చి 21 :ఒంగోలు నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా, ప్రజలతో మమేకం కావడంతోపాటు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడంలో తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ అభ్యర్థి దామచర్ల జనార్దన్ స్పీడు పెంచారు. ఈ మేరకు గురువారం నగరంలోని 33వ డివిజన్, 10వ డివిజన్ నాయకులతో సమావేశమయ్యారు. గతంలో జరిగిన పొరపాట్లును సరిదిద్దుకుంటూ, వైసీపీ వైఫల్యాలను ఎత్తి చూపుతూ సమష్టిగా ముందుకు పోవాలని దామచర్ల సూచించారు. ఐక్యంగా అందరూ కలిసి పనిచేయాలని కోరారు. వైసీపీ ఓటమి తప్పదనే భయంతో స్థానిక ఎమ్మెల్యే, ఆయన కుమారుడు టీడీపీ శ్రేణులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఎవరూ భయపడవద్దని పేర్కొన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి లవచ్చేవారిని బెదిరించడం, లేదంటే డబ్బుతో కొనే పనిలో ఉన్నారని, వాటికి లొంగవద్దని కోరారు. అధికారులు, వలంటీర్లు ప్రలోభాలకు గురి చేస్తే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా సుమారు రూ.2600 కోట్లు వెచ్చించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, వైసీపీ వచ్చాక ఒంగోలు నగరం మరో ఇరవై ఏళ్ళు వెనక్కి పోయిందన్నారు. తిరిగి నగరాన్ని అభివృద్ధి చేసుకోవడంతోపాటు, వైసీపీ ఎత్తుగడలను తిప్పి కొట్టడానికి అందరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి రోజు ప్రజల మధ్య ఉండాలని కోరారు. అందరి ముందు ఉన్న ఏకైక లక్ష్యం తెలుగుదేశం ప్రభుత్వాన్ని సాధించుకోవడమేనని చెప్పారు. ఎన్నికలు సమీపంలోనే ఉన్నాయని, ఓవర్ కాన్ఫిడెన్స్ లేకుండా అందరూ పనిచేయాలన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్‌లపైనా దృష్టి సారించాలని కోరారు.

జనసైనికులతో సమావేశం

త్వరలో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కూటమిగా ముందుకు సాగుతున్నాయని, అందువల్ల మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు అన్నదమ్ముల్లా కలిసి పనిచేసి కూటమి గెలుపు కోసం కృషి చేయాలని దామచర్ల పిలుపునిచ్చారు. గురువారం ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో కొత్తపట్నం మండలం జనసేన పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. పార్టీల మధ్య బేధాలు లేకుండా తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

ఎమ్మెల్యేగా మరో అవకాశం ఇవ్వండి...

"ఒంగోలు నియోజకవర్గం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగింది. తాను ఎమ్మెల్యేగా సుమారు రూ.2600 కోట్లు నిధులను నియోజకవర్గ అభివృది కి వెచ్చించా. తనపై నమ్మకముంచి 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించారని, అందుకోసం అభివృద్ధి పనులు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చా. మరోసారి తనను ఎమ్మెల్యేగా పని చేసే అవకాశం ఇవ్వండి" అంటూ తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ అభ్యర్థి దామచర్ల జనార్దన్ కోరారు. గురువారం రాత్రి నగరంలోని 16వ డివిజన్‌లో దామచర్ల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నగర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. చెత్తపైన పన్ను వేసిన పనికిమాలిన ప్రభుత్వం వైసీపీ అని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నాని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి రాగానే 16వ డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు కొఠారి నాగేశ్వరావు, మంత్రి శ్రీనివాసరావు, కామేల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, గోళ్ళమూడి వెంకటేశ్వర్లు, రాపూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు దామచర్లకు హారతులతో స్వాగతం పలికారు.

పరామర్శ

డివిజన్ పర్యటనలో భాగంగా గురువారం ఉదయం దామచర్ల కొప్పోలులో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ సర్పంచ్ కాట్రగడ్డ రఘు వైరల్ ఫీవర్‌తో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం డివిజన్‌లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థను తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తుందని తెలిపారు. వైసీపీ ప్రలోభాలకు గురై ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేయవద్దని సూచించారు.

ఇంత అధ్వానమా..?

చెత్తపన్ను వసూలు చేస్తారు..కానీ తొలగించరు..

కార్పొరేషన్ తీరుపై టీడీపీ అభ్యర్థి దామచర్ల ధ్వజం



చెత్తతో నిండిపోయిన కుండీని చూపుతున్న దామచర్ల జనార్దన్

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 21 : ఒంగోలు నగరంలో పారిశుధ్యం పరమ అధ్వానంగా ఉందని, చెత్తపై పన్ను ముక్కుపిండి మరీ వసూలు చేస్తారని, అయితే ఎక్కడి చెత్త అక్కడే ఉంటున్నా కార్పొరేషన్ అధికారులు పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి దామచర్ల జనార్దన్ విమర్శించారు. గురువారం నగరంలోని 33వ డివిజన్‌లోని మంగమూరురోడ్‌లో నల్లూరి గోపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి దామచర్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దామచర్ల డివిజన్‌లో పర్యటించారు. అయితే రోడ్లపై కుప్పలుగా ఉన్న చెత్తను చూసిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. 2014-2019 దేశంలో 72వ స్థానం, రాష్ట్రంలో 7వ స్థానంలో ఒంగోలు కార్పొరేషన్ అవార్డు తీసుకున్నట్లు వెల్లడించారు. నాడు నగర సుందరీకరణ కోసం రూ.కోట్లు వెచ్చించామని, ఒక్కపైసా ప్రజల నుంచి వసూలు చేయలేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్తపైన పన్ను వేసి నగరాన్ని చెత్తదిబ్బలా మార్చేశారని మండిపడ్డారు. చీరల పంపిణీతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న ఎమ్మెల్యే బాలినేని, నగర సుందరీకరణలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. కార్పొరేషన్‌లో కార్పొరేటర్ల తీరు కూడా అదేవిధంగా ఉందన్నారు. వసూళ్ళపై దృష్టి తప్ప నగర అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఉదయం 10-30 గంటలు అవుతున్నా వీధుల్లో చెత్త ఇంకా తొలగించకపోవడం అధికారుల పనితీరును తెలియజేస్తుందన్నారు. ఒకవైపు అధికార వైసీపీ అభివృద్ధిని వదిలేయగా, కార్పొరేషన్ అధికారులు ప్రజారోగ్యాన్ని విస్మరించారని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయుకులు పాల్గొన్నారు.

బీఎన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్యచౌదరి

నాగులుప్పలపాడు, మార్చి 21: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్యచౌదరి కోరారు. గురువారం రాత్రి కనపర్తిలో టీడీపీ కార్యకర్తల సమావేశం గ్రామ అధ్యక్షుడు ఏడుగుండ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వీరయ్యచౌదరి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. అధికార పార్టీపై ప్రజలు విసుగు చెందారని, టీడీపీని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యకర్తలు సమష్టిగా పని చేసి నియెజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయాలని సూచించారు. టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఎన్.విజయ్‌కుమార్ ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చాట్ల నారాయణ, కుక్కల నాగార్జున, కన్నా లక్ష్మీనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కవిత్వం సమాజానికి దిక్సూచి కావాలి



సాహితీవేత్తలను సన్మానిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు(కల్చరల్), మార్చి 21: కవిత్వం సమాజానికి దిక్సూచిలా మార్గనిర్దేశం చేయాలని పలువురు సాహితీ వేత్తలు పేర్కొన్నారు. ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా కళామిత్ర మండలి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో సభా కార్యక్రమం, కవి సమ్మేళనం జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ కవికి వర్తమానాన్నే కాకుండా గతాన్ని, భవిష్యత్‌ను దర్శించే నేర్పు ఉండాలన్నారు. ముఖ్యఅతిథి నాగభైరవ ఆదినారాయణ మాటాడుతూ కవి సమాజాన్ని మేల్కొలపాలన్నారు. నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ ఆలోచనాత్మకంగా అంతరాంతర భావాలను బహిర్గతం చేసే విధంగా కవిత్వం ఉండాలన్నారు. డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మనిషిని సంస్కరించి నడిపేదే కవిత్వమని చెప్పారు. అనంతరం ప్రముఖ భావకవి కొరిశపాటి బాలకృష్ణారెడ్డి, డాక్టర్ డి.ధాత్రికుమారిలను కళామిత్ర ప్రతిభా పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సింహాద్రి జ్యోతిర్మయి, కుర్రా ప్రసాద్‌బాబు, మిడసల మల్లికార్జునరావు, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, డాక్టర్ మున్నంగి రాజకుమారి, ఓరుగంటి ప్రసాద్, పీవీ. సురేష్, బీరం అరుణ, పరాంకుశం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

అనుక్షణం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తా..!

తెలుగుదేశం పార్టీ ఎస్ఎన్‌పాడు అభ్యర్థి బీఎన్ • బూదవాడలో వలంటీర్లతో సహా వైసీపీ నాయకులు భారీగా టీడీపీలో చేరిక





టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బీఎన్, కరపత్రాలను పంపిణీ చేస్తున్న విజయ్‌కుమార్

చీమకుర్తి, మార్చి 21 : "గెలిచినా..ఓడినా నియోజకవర్గంలోనే ఉన్నాను. అనుక్షణం మీ సంక్షేమం, అభివృద్ధి కాంక్షించా. మరోసారి నన్ను గెలిపిస్తే అభివృద్ధికి చిరునామాగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా. సమస్యలను పరిష్కరించటంలో చిత్తశుద్ధితో కృషి చేస్తా" అని టీడీపీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. చీమకుర్తి మండలం బూదవాడ గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన విజయ్‌కుమార్‌కు మహిళలు, యువకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరగా వారికి పార్టీ కండువా కప్పిన బీఎన్ సాదరంగా ఆహ్వానించారు. ఇద్దరు వలంటీర్లు సైతం చేరటం విశేషం. తరువాత విజయ్‌కుమార్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేసే సూపర్‌సిక్స్ పథకాలను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా జరిగే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించటం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో పయనించేలా చేయాలని కోరారు. అందరూ మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర సెక్రటరీ ఆడకా స్వాములు, మండల అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు శివప్రసాద్, నాయకులు లగడపాటి శ్రీనివాసరావు, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, మేదరమిట్ల కోటేశ్వరరావు, యడ్లపల్లి రామబ్రహ్మం, యర్రగుంట్ల శ్రీను, పుట్టా బ్రహ్మయ్య, ఉన్నం సుబ్బారావు, జంగ్రాజుపల్లి పురుషోత్తం, బత్తుల నరసింహారావు, ప్రసాద్, జగదీష్, తిరుపతి నాయుడు, జాస్తి శ్రీను, రామారావు, రమణయ్య, బాలరాజు, ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ,జనసేన,బీజేపీ కూటమిదే అధికారం

ఎమ్మెల్యే స్వామి • సూపర్‌సిక్స్ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలని సూచన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి



చెన్నయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న స్వామి

సింగరాయకొండ, మార్చి 21 : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిదే అధికారమని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చెప్పారు. అధోగతిపాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్లటానికే మూడు పార్టీలు జత కలిశాయని చెప్పారు. సింగరాయకొండ టీడీపీ కార్యాలయంలో గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలని సూచించారు. టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 59 ఏళ్ల వరకు ఇంట్లో ఎంతమంది మహిళలున్నా ఒక్కొక్కరికీ నెలకు రూ.1500 చెల్లిస్తామని చెప్పారు. తల్లికి వందనం పేరిట ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ఏడాదికి ఒక్కొక్కరికీ రూ.15 వేలు చెల్లిస్తామని చెప్పారు. ఒక్కో మహిళకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని చెప్పారు. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు యువగళం నిధి కింద ఉద్యోగం వచ్చేంత వరకూ నెలకు రూ.3వేలు భృతి కల్పిస్తామని చెప్పారు. బీసీలకు దన్నుగా బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, షేక్ సందానీబాషా, కూనపరెడ్డి సుబ్బారావు, శీలం చంటి, గాంధీచౌదరి, మించల బ్రహ్మయ్య, గాలి హరిబాబు, బ్రహ్మేశ్వరరావు, గుడే వెంకటేశ్వర్లు, యస్దాని, సనావుల్లా, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే స్వామి

మద్దిపూడి: మండల టీడీపీ సీనియర్ నాయకుడు చిలంకూరు గ్రామానికి చెందిన వీరేళ్ల చెన్నయ్య మృతి టీడీపీకి తీరని లోటని శాసనసభ్యులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చెప్పారు. గురువారం చెన్నయ్య మృదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడని కొనియాడారు. జిల్లా పాల కేంద్రం డైరెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేసి పాడిరైతుల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారని చెప్పారు.

తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ శ్రేణుల చేరిక

• ఆహ్వానించిన దామచర్ల పూర్ణచంద్రరావు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పూర్ణచంద్రరావు

సింగరాయకొండ, మార్చి 21 : మండలంలోని పాతసింగరాయకొండ పంచాయతీ పరిధి గౌదగట్లవారిపాలెంలో బుధవారం రాత్రి వైసీపీ చెందిన 15 కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వారికి టీడీపీ సీనియర్ నేత దామచర్ల పూర్ణచంద్రరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశంలో చేరిన వారిలో గవదగట్ల మోహన్‌రావు, వేణు, వెంకటసుబ్బమ్మ, కోటేశ్వరమ్మ, చింపిరయ్య, బసవమ్మ, ధనమ్మ, బుసి వెంకటరమణయ్య, రంగయ్య శివనాగరాజు, మనోజ్, తిరుపతమ్మ, నాగలక్ష్మి పలు కుటుంబాల వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య నేతలు చీమకుర్తి కృష్ణ, గాలి హరిబాబు, మించల బ్రహ్మయ్య, సవిడిబోయిన మురళి పాల్గొన్నారు.

కారుమంచిలో 25 కుటుంబాలు..

టంగుటూరు: మండలంలోని కారుమంచిలో ఎస్సీకాలనీకి చెందిన 25 వైసీపీ కుటుంబాల వారు గురువారం టీడీపీలో చేరారు. వీరందరికీ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. గ్రామస్థాయిలో ఒకేసారి 25 కుటుంబాలు పార్టీని వీడడంతో వైసీపీకి పెద్ద షాక్ తగిలినట్లయింది. అలాగే టీడీపీ క్యాడర్‌లో జోష్ పెరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కామని విజయకుమార్, తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బ్రహ్మానందం, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రవీంద్ర, ఈదర ప్రభాకర్ ఉన్నారు.

రాజీవ్‌గాంధీ విశ్వవిద్యాలయం బస్సు ప్రారంభం

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 21 : ఒంగోలులోని రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయానికి సంబంధించిన నూతన బస్సును కలెక్టర్ దినేష్‌కుమార్ గురువారం ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన బస్సును అందుబాటులోకి తేవడం సంతోషమన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం డైరెక్టర్ డాక్టర్ భాస్కర్‌పటేల్, డీన్ ఎం. రూపాస్‌కుమార్, కోఆర్డినేటర్ డాక్టర్ డి.రవిచంద్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

రాజకీయ ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

• కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 21: సాధారణ ఎన్నికల సందర్భంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచార ప్రకటనలకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ అనుమతులు తప్పనిసరని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అనుసరించి వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రకటనలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అనుమతి తీసుకుని ప్రచురించిన, ముందస్తు అనుమతి లేకుండా ప్రచురించిన, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఇచ్చిన ఫిర్యాదులు మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వాటిని కమిటీ గమనించాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కనీసం 48 గంటల ముందు అనుమతిని కోరుతూ ఫారం-ఎ ద్వారా ఎంసీఎంసీకి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ కలెక్టర్ ఝాన్సీలక్ష్మి, నోడల్ అధికారి అర్జున్‌రావు, ఆడిట్ అధికారి శంకర్‌నారాయణరెడ్డి, ఉపాధి కల్పనాధికారి భరద్వాజ్, యూత్ కో ఆర్డినేటర్ కమల్, డీపీఆర్వో రమేష్, డివిజనల్ పీఆర్వో దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ అజయ్‌కుమార్

నాగులుప్పలపాడు మార్చి 21 : సార్వత్రిక ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని ఒంగోలు రూరల్ సీఐ అజయ్‌కుమార్ కోరారు. ఉప్పుగుండూరు గ్రామంలో గురువారం ఎన్నికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. గ్రామాల్లో గొడవలు సృష్టిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై బ్రహ్మనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ఒంగోలు(కల్చరల్), మార్చి 21: ఏజే సొల్యూషన్స్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలులోని సబ్‌జైలు పక్కన ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని గురువారం వైసీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చటానికి చలివేంద్రాన్ని ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. సంస్థ డైరెక్టర్ ప్రియ మాట్లాడుతూ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, రైల్వేస్టేషన్‌కు రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉండేలా ప్రతి ఏడాది మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కొల్లం దీపక్ సాహిత్య, కాకుమాను సునీల్, ఎం.సూర్య రాజేష్, చిక్కాల కిరణ్‌కుమార్, మన్నం సుధీర్‌కుమార్, సయ్యద్ అమిత్, దొంత శ్రీను, బాలు బ్రదర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు ముగిసిన సస్పెన్షన్



మొక్కను నాటుతున్న విద్యార్థి

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 21 : ఒంగోలు రిమ్స్ మెడికల్ కాలేజీలో విద్యార్థుల మధ్య చోటుచేసుకున్న ఘటనతో కొద్ది నెలల క్రితం తరగతుల నుంచి సస్పెండైన వైద్య విద్యార్థుల సస్పెన్షన్ ముగిసింది. ఈ మేరకు విద్యార్థులకు కళాశాల అధికారులు అధ్యాపకులు, విద్యార్థులు ఆహ్వానం పలికారు. గురువారంతో విద్యార్థులకు విధించిన ఆంక్షలు ముగియడంతో వారిని కళాశాల తరగతులకు అనుమతించారు. కాగా వారిని ఆహ్వానించే కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు. వారిచేత మొక్కలు నాటించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్‌నాయక్, రిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మేలిమి రకం పొగాకు కేజీకి రూపాయి పెంపు



వేలంలో పాల్గొన్న వ్యాపారులు

కొండపి, మార్చి 22 : రెండో రౌండ్ పొగాకు అమ్మకాలు కొండపి పొగాకు వేలం కేంద్రంలో ప్రారంభమయ్యాయి. గురువారం మద్దిపూడి మండలంలోని జువ్విగుంట, అయ్యవారిపాలెం, తంగెళ్ల కొండపి మండలంలోని జాళ్లపాలెం, జరుగుమల్లి మండలంలోని పీరాపురం గ్రామాలకు చెందిన రైతులు పొగాకు బేళ్లను వేలానికి తీసుకొచ్చారు. నాణ్యమైన ఎఫ్-1 రకం పొగాకు క్వింటా రూ.23,100 ధర పలికింది. గురువారం అదే రకం పొగాకు క్వింటాకు రూ.100పెరిగింది. మొత్తం 23 కంపెనీలు పాల్గొన్నాయని వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్ తెలిపారు.

పృధులగిరీశునికి హంసవాహన సేవ



హోమం నిర్వహిస్తున్న ఉభయదాతలు

మద్దిపూడి, మార్చి 21 : పృధులగిరి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా హంసవాహన సేవను వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు నారాయణం మారుతీ ఆచార్యులు శాస్త్రోక్తంగా హోమాధికాలు జరిపించారు. స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక అలంకరణ చేసి సహస్రనామార్చన చేశారు. శ్రీకంఠ, వినయ్‌కుమార్, మౌనిక దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. అనంతరం ఉత్సవమూర్తులను మాడవీధుల్లో ఊరేగించారు.

కోడ్ అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మద్దిపూడి, మార్చి 21 : మండలంలోని అయ్యపురాజుపాలెంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కోర్టు వివాదంలో ఉన్న భూమిలో ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ దాసరి వెంకటేశ్వర్లు, బుర్రి అంజయ్య నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇళ్లపట్టాలు ఇస్తామని వివాదంలో ఉన్న భూమిని ఎక్స్‌కవేటర్‌తో చదును చేసి ఆగమేఘాలమీద గుడిసెలు వేయిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి, వీఆర్వోలకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

'ఆ గొడవ మద్యం తాగిన వారిదే..'

కొండపి, మార్చి 21 : కె.ఉప్పలపాడులో మంగళవారం రాత్రి జరిగిన ఘటన గ్రామానికి చెందిన కొందరు మద్యం తాగినందున జరిగిందని, వారిలో వారు మాత్రమే గొడవపడ్డారని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసపాటి మణికంఠరెడ్డి బుధవారం ఆంధ్రజ్యోతికి వివరణ ఇచ్చారు. గ్రామంలో మంత్రి కొడుకు నిర్వహించిన సమావేశం సజావుగా జరిగిందని తెలిపారు.

తెలంగాణ మద్యం తరలిస్తున్న నలుగురి అరెస్ట్

• 8 ఫుల్‌బాటిళ్లు స్వాధీనం



మద్యం బాటిళ్లను చూపుతున్న ఎస్సై శ్రీరామ్, ఎస్ఈబీ ఎస్సై దయాకర్

సింగరాయకొండ, మార్చి 21 : తెలంగాణ మద్యం తరలిస్తున్న నలుగురు వ్యక్తులను గురువారం ఎస్సై శ్రీరామ్, ఎస్ఈబీ ఎస్సై సీహెచ్ దయాకర్‌లు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 8 ఫుల్‌బాటిళ్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. కొంతమంది వ్యక్తులు అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు ఎస్సైలు స్థానిక రైల్వేస్టేషన్‌రోడ్డులో తనిఖీలు నిర్వహించారు. తెలంగాణ మద్యం తరలిస్తున్న పొన్నలూరు గ్రామానికి చెందిన జి. బసవయ్య, కందుకూరు మండలం పెద ఓగూరుకు చెందిన అప్పనబోయిన వినోద్‌కుమార్, వీవీపాలెం మండలం కలవళ్ల గ్రామానికి చెందిన జడా ప్రదీప్, శానంపూడికి చెందిన చింతలపూడి మాల్యాద్రిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 8 ఫుల్‌బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీరామ్ తెలిపారు.



అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న పేదలు

ఘనంగా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు

● అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

కనిగిరి, మార్చి 21 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు మనువడు నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలను స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో గురువారం ఘ నంగా నిర్వహించారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్‌లో ఉచితంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ తనయుడు పుట్టినరోజును పురస్కరించుకుని కనిగిరిలోని అన్న క్యాంటీన్‌కు రూ.20 వేల విరాళాన్ని లోకేష్ అందజేశారు. జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కొనసాగుతున్న అన్న క్యాంటీన్‌లో టీడీపీ నాయకులు షేక్ నజిముద్దీన్, చిలకపాటి లక్ష్మయ్య పేదల కు భోజనాన్ని ఒడ్డించారు.

దర్శి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడీ సాయిబాబా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు యాదగిరి వాసు, తెలుగు యువత అధ్యక్షుడు పుల్లలచెరువు చిన్న, ఉపాధ్యక్షుడు కల్లూరి సుబ్బు, అధికార ప్రతినిధి గుర్రం బాలకృష్ణ, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు, నాయకులు దారం సుబ్బారావు, ఐటీడీపీ ఇన్‌చార్జి సందు రామయ్య, మారం శ్రీనివాసరెడ్డి, సంగు చంద్ర, అంజిబాబు, సతీష్ పాల్గొన్నారు.

'మన టీడీపీ యాప్'కు 3వ ర్యాంక్

పామూరు, మార్చి 21 : మన టీడీపీ సోషల్ మీడియా యాప్‌లో కనిగిరి నియోజకవర్గంలోనే టాప్-5 3వ ర్యాంక్‌లో నిలిచిందని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి పోకా నాయుడు బాబు తెలిపారు. ఈ మేరకు తనకు మెసేజ్ వచ్చినట్లు తెలిపారు. వైసీపీ అవినీతి, అరాచ కాలపై సోషల్ మీడియాలో ఇచ్చిన సమాచారానికి ప్రజ లు స్పందించారన్నారు. దీంతో నియోజకవర్గంలోనే టాప్3 ర్యాంక్ వచ్చినట్లు పోకానాయుడు వివరించారు. మన టీడీపీ యాప్‌ను ఇప్పటి వరకు 51,3750 పాయింట్ల పట్టికలో చేరాయని, గతంలో కూడా టీడీపీ అధినేత చేతులమీదుగా టీడీపీ టేబుల్ ఫ్లాగ్, ప్రశంసాపత్రాన్ని, టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర చేతులమీదుగా టేబుల్ స్టాండ్ సైకిల్ అ వార్డును అందుకున్నట్లు పోకా తెలిపారు. మన టీడీపీ యాప్‌తో ఉగ్ర గెలుపునకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



చంద్రబాబు నుంచి జ్ఞాపికను అందుకుంటున్న పోకా



మాట్లాడుతున్న కొండయ్య

క్రమశిక్షణకు మారుపేరు టీడీపీ

● నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య

చీరాల, మార్చి 21: అభ్యర్థిగా అధికారికంగా ప్రకటిస్తారు.. అప్పటివరకు ఆగుదామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. అందరం సంయమనం పాటిద్దాం.. అందరం కలసి సిద్ధాంతపరంగా పని చేద్దామని చెప్పారు. క్రమశిక్షణకు మారుపేరుగా అడుగులు వేద్దామని పా ర్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. గురువారం మధ్యాహ్నం నుంచి టీడీపీ మూడవ జాబితాను అధికారికంగా విడుదల చేస్తారని, అందులో టీడీపీ చీరాల నియోజకవర్గ అభ్యర్థిగా ఎంఎం కొండయ్య పేరు ఉంటుందని పార్టీ శ్రేణుల్లో విస్తృతంగా ప్రచారం జరిగింది. సోషల్ మీడియాలో కూడా వైరల్ అయ్యింది. ఆక్రమంలో స్థానిక పార్టీ కార్యాలయానికి ఒక్కొక్కరుగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేరారు. వాట్సాప్ గ్రూపులలో కొండయ్యకు అభినందనలు తెలుపుతూ పెద్దసంఖ్యలో పార్టీ శ్రేణులు పోస్టులు పెట్టా రు. ఈనేపథ్యంలో సాయంత్రం 7 గంటల సమయంలో కొండయ్య పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ శ్రేణులు కొండయ్యకు అభినందనలు తెలిపేందుకు పోటీపడ్డారు. ఈసందర్భంగా కొండయ్య మాట్లాడుతూ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తారు.. అప్పటివరకు సంయమనం పాటించాలని కోరారు. చీరాల పట్టణం, చీరాల, వేటపాలెం మండలాల పరిధిలో నియోజవకర్గ పరిధిలో ఎప్పుడు ఎక్కడ ఏ విధమైన అడుగులు వేయాలి.. ఎలా ముందుకు సాగుదామనే విషయంలో సమిష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

బోరు తవ్వకంపై విచారణ

అద్దంకిటౌన్, మార్చి 21: ఎన్నికల కోడ్ అమలులో ఉండగా లెక్కచేయకుండా ధేనువకొండ పునరావాసకాలనీ బలరామకృష్ణపురంలో నియోజకవర్గ వైసీపీ నాయకుల సాయంతో స్థానిక నాయకులు చర్చిలో బోరు తవ్వకంపై గరువారం వీఆర్వో విచారించారు. గ్రామంలోకి వచ్చి చర్చి ప్రాంగణంలో బోరు వేయడాన్ని ఫొటోలు తీసుకోవడంతో పాటు తన సొంత డబ్బులతో వేయించాననే వ్యక్తిని విచారించారు. అ లాగే కాలనీలో మిగిలిన కుటుంబాల వారిని విచారించగా వైసీపీ నాయకులు చెబితేనే బోరు వేశారని తెలిపారు. నాలుగురోజుల క్రితం కాలనీలోకి వైసీపీ నాయకులు వచ్చి వెళ్ళారని స్థానికులు తెలిపారు. ఈక్రమంలో బోరు వేయించానన్న వ్యక్తిని తహసీల్దార్ కార్యాలయానికి వీఆర్వో పిలిపించారు. అతని వద్ద రాతపూర్వకంగా తీసుకోవాలని తహసీల్దార్ చెప్పడంతో సదరు వ్యక్తిని కార్యాలయానికి పిలిపించినట్టు వీఆర్వో లక్ష్మయ్య తెలిపారు.

రాక్షస పాలనను అంతమొందిద్దాం

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య

టంగుటూరు మండలంలోని పలుగ్రామాల్లో విస్తృత పర్యటన

ప్రతిచోటా ప్రజల సమస్యలను నోట్ చేసుకుని పరిష్కారానికి హామీ



కందులూరులో సత్యతో కలసి ర్యాలీగా తరలి వస్తున్న టీడీపీ నాయకులు

టంగుటూరు, మార్చి 21 : రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించేందుకు అన్ని వర్గాల వారు కలసిరావాలని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. సత్య నేతృత్వంలో పలువురు టీడీపీ నాయకులు ముందుగా వాసేపల్లిపాడు చేరుకున్నారు. టీడీపీ నాయకుడు తిరుపతిస్వామి వీరికి ఘన స్వాగతం పలికారు. అక్కడ జరిగిన ఆత్మీయ సమావేశంలో సత్య ముందుగా గ్రామ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ గ్రామంలోని టీడీపీ, జనసేనలు ఉమ్మడిగా పనిచేసి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి విజయానికి పాటు పడాలని కోరారు కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ మనోజ్, మండల అధ్యక్షుడు రాంబాబు పాల్గొన్నారు.

వల్లూరులో...

వల్లూరులో టీడీపీ నాయకుడు బొజ్జా శ్రీనివాసరావు నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో సత్య మాట్లాడారు. ముందు గ్రామంలోని సమస్యలను సత్య అడిగి నోట్ చేసుకున్నారు.

శివపురంలో

శివపురంలో సర్పంచ్ రాచగర్ల వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సత్య గ్రామస్థులతో మాట్లాడారు. డొంకరోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని, అలాగే పాఠశాల భవన నిర్మాణం నేటికీ అసంపూర్తిగానే ఉందని తెలిపారు.

కారుమంచిలో

కారుమంచిలో జరిగిన ఆత్మీయ సమావేశం బహిరంగ సభను తలపించింది. సమావేశానికి అధిక సంఖ్యలో జనం హాజరయ్యారు. టీడీపీ నాయకులు ఈదర ప్రభాకర్, రవీంద్రల నేతృత్వంలో జరిగిన సమావేశంలో సత్య మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కారుమంచిలో వైసీపీకి 550 ఓట్ల ఆధిక్యత వచ్చిందని, ఈసారి అంతకు మించి మెజార్టీ రావాలని సూచించారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే సూపర్ సిక్స్ పథకాలు అమలులోకి వస్తాయని చెప్పారు.

సూరారెడ్డిపాలెంలో

సూరారెడ్డిపాలెంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో సత్య గ్రామస్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. వారు తెలిపిన సమస్యలను ఆయన నోట్ చేసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే గ్రామంలోని తాగునీటి సమస్య పరిష్కరిస్తానని సత్య హామీ ఇచ్చారు.

కందులూరులో

కందులూరు చేరుకున్న సత్య తొలుత బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటీవల గ్రామ ఎస్సీ కాలనీలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు యువకుల గృహాలను సందర్శించి వారికి నివాళుర్పించారు. మృతులు ఒక్కొక్కరికి రూ.50వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. తొలుత టీడీపీ నేత బసవయ్య సత్యకు ఘన స్వాగతం పలికారు. ఎం. నిడమలూరు, పొందూరు, కొణిజేడులోనూ సత్య ఆత్మీయ సమావేశాలు కొనసాగాయి. మర్లపాడులో ఎంపీటీసీ మాజీ సభ్యుడు హరిబాబు, ప్రస్తుత ఎంపీటీసీ సభ్యుడు వేణు, ఎం నిడమలూరులో టీడీపీ నాయకుడు కాకుమాని శ్రీకాంత్, సురేష్‌బాబు , కొణిజేడు సమావేశంలో టీడీపీ నాయకుడు రామా గోపి నేతృత్వంలో జరిగాయి. పొందూరు సమావేశంలో సర్పంచ్ కోటిలింగం, ఎంపీటీసీ సభ్యుడు పమిడి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఆత్మీయ సమావేశాల్లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నేత బెజవాడ వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బ్రహ్మానందం పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

» ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



రావినూతల టీడీపీ బూత్ ఇన్‌చార్జ్‌లు, కుటుంబ సారథులు, పార్టీ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

మేదరమెట్ల, మార్చి 21: రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ, నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం పంగులూరు మండలం ముప్పవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొరిశపాడు మండలం కుర్రవానిపాలెం, కొరిశపాడు, దైవాలరావూరు, రాచపూడి, బొల్లవరప్పాడు, ప్రాసంగులపాడు, పమిడిపాడు, రావినూతల గ్రామాల పార్టీ బూత్ ఇన్‌చార్జ్‌లు, పేజీ నేస్తం సభ్యులు, కుటుంబ సారథులు, గ్రామ పార్టీ నా యకులతో రవికుమార్ సమీక్ష చేశా రు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ భవిషత్ గ్యారెంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూప ర్ సిక్స్ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించి జనంలోకి తీసుకెళ్ళాలన్నారు. ఓటరు జాబితాలపై ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలకు సమాయత్తం కావాలన్నారు. జగన్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం లభించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో ఉచిత పథకాల పేరుతో పది రూపాయలు ఇస్తూ వంద రూపాయలు లాక్కుంటున్నారని ప్రజలకు తెలియజేయాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న, అన్నివర్గాల వారికి న్యాయం జరగాలన్న టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిని గెలిపించాలని దిశా నిర్ధేశం చేశారు. గ్రామాల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు.

తెలుగుదేశం సానుభూతి పరుడైన వృద్ధుడిపై తనిఖీ పేరుతో పోలీస్అధికారి చేయి చేసుకోవడం అహంకార ధోరణికి నిదర్శనమన్నారు. జగన్‌రెడ్డి భజన చేస్తున్న అధికారులు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కొరిశపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లు, పేజీ నేస్తం సభ్యులు పాల్గొన్నారు.



పంగులూరు: రవికుమార్‌కు సంఘీభావం తెలుపుతున్న కొండమంజులూరు నేతలు

గొట్టిపాటికి సంఘీభావం

పంగులూరు, మార్చి 21: ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు కొండమంజులూరుకు చెందిన వడ్డెర సామాజికవర్గానికి చెందిన పలువురు సం ఘీభావం తెలిపారు. గురువారం చిలకలూరిపేట లోని ఎమ్మెల్యే స్వగృహంలో కొండమంజులూ రుకు చెందిన వల్లెపు ఏడుకొండలు, పల్లపు కోటే శ్వరరావు, పల్లపు మోహనరావు, పల్లపు సుబ్బారా వు, మన్నెం రాంబాబు, తన్నీరు నాగరాజులు రవికుమార్‌ను కలసి తమ మద్దతు తెలిపారు. వీరివెంట టీడీపీ నేతలు చింతల సహదేవుడు, బొ ప్పూడి నాగేశ్వరరావు, బత్తుల వెంకటరావు, తదితరులు ఉన్నారు.

బల్లికురవ: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కోన్నారు. మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు సుజాతనగర్ కాలనీకి చెందిన యువకులు శ్రీరాం చిన్న, సురభి రామారావు, మేదర రాజేష్, రాచపూడి కిషోర్, మాసోగు దేవసహాయం గురువారం ఎమ్మెల్యే రవికుమార్‌ను చిలకలూరిపేటలోని ఆయన స్వగృహంలో కలిసి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అధికారంలోకి రాగానే కష్టపడిన వారికి న్యాయం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు రావులపల్లి గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీల అభివృద్ధి

» వైసీపీ పాలనలో అక్రమ కేసులు

» పలువురు నేతల వెల్లడి



సమావేశంలో పాల్గొన్న బీసీ నేతలు

పర్చూరు, మార్చి 21: తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా బీసీలు ఐక్యం కావాలని నేతలు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బీసీలకు సముచిత స్థానం కల్పించారన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. బీసీల అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. గురువారం మార్టూరు మండలం ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి కార్యాలయంలో జయహో బీసీ సదస్సు నిర్వహకు సన్నద్ధతపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ నేతలు మాట్లాడుతూ జయహో బీసీ సభను విజయవంతం చేయాలని కోరారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే జగన్ ప్రభుత్వం చూసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జయహో బీసీ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్న నేపథ్యంలో బీసీల నుంచి తెలుగుదేశం పార్టీకి అనూహ్య స్పందన లభిస్తుందని చెప్పారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, మైనార్టీలని మాట్లాడే జగన్మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో చేసిందని ఏమీ లేదన్నారు. అక్రమ కేసులు, దాడులు, హత్యలతో సరిపెట్టారన్నారు. బీసీల పట్ల జగన్మోహన్‌రెడ్డి కపట ప్రేమ చూపిస్తున్నారని, దీన్ని బీసీ సోదరులు గ్రహించాలన్నారు. జగన్ అంతం బీసీల పంతం అనే నినాదంతో వచ్చే ఎన్నికల్లో బీసీలు సత్తాచాలన్నారు.

కార్యక్రమంలో భాగంగా జయహో బీసీ సదస్సుకు పర్చూరు నియోజకవర్గ స్థాయిలో కోర్డినేషన్ కమిటీని నియమించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి గుంజి వెంకట్రావ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడూరి శేషబ్రహ్మాచారి, రాష్ట్ర శాలివాహన సాధికార సంఘం సభ్యులు ఇందుర్తి ఏడుకొండలు, గౌడ సాధికారత కమిటీ కార్యదర్శి కాటూరి ప్రసాద్, అగ్నికుల క్షత్రియ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి గొల్లపోతు వెంకటేశ్వర్లు, బాపట్ల పార్లమెంట్ రజక సాధికార కమిటీ సభ్యులు పోలూరి సింగయ్య, తుమ్మలపెంట రామయ్య, సాగర సాధికార కమిటీ గండికోట వీరయ్య, వడ్డెర సాధికార కమిటీ సభ్యులు పల్లపు అంకమ్మరావు, నాయిబ్రాహ్మణ సాధికారిత సభ్యులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు, యాదవ సాధికార కమిటీ సభ్యులు నక్కల రాఘవ, బీసీసెల్ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి అన్నవరపు శ్రీనివాసరావు, పర్చూరు నియోజకర్గ బీసీసెల్ నాయకులు శివరాత్రి శ్రీనివాసరావు, కూరపాటి జగన్, ఉప్పు గురవయ్య, గుంటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడిన 100 కుటుంబాలు

కండువాకప్పి పార్టీలోకి స్వాగతించిన టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర



ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన పెదయిర్లపాడు వైసీపీ నాయకులు, కార్యకర్తలు

పీసీపల్లి, మార్చి 21 : పీసీపల్లి మండలంలో వైసీపీ శ్రేణులు ఆ పార్టీకి బుధవారం రాత్రి గట్టిషాక్‌ను ఇచ్చారు. పెదఅలవలపాడు, పెదయిర్లపాడు, లింగన్నపాలెం గ్రామాలకు చెందిన 100 మంది వైసీపీ శ్రేణులు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వీరికి కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పటికే పలు గ్రామాల్లో వందలాది కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరుతూ షాక్‌లను ఇస్తున్నారు. తాజాగా ఎంపీపీ అత్యాల జపన్య గ్రామమైన లింగన్నపాలెంకు చెందిన 24 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. అనంతరం జడ్పీటీసీ సభ్యులు లక్ష్మీకాంతం గ్రామమైన పెదయిర్లపాడులో సర్పంచ్ లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ మరో 5గురు వార్డుమెంబర్లతో కలిపి మొత్తం 36 క ుటుంబాలు వైసీపీని వీడి ఉగ్ర సమక్షంలో టీ డీపీలో చేరారు. పెదఅలవలపాడు గ్రామం లో 31 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరా యి. ముద్దపాడు పంచాయతీ పెద్దన్నపల్లి గ్రామంలోని 9 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. దీంతో ఆయా గ్రామాల్లో వైసీపీకి గట్టిదెబ్బే తగిలింది. అనంతరం వైసీపీని వీడి టీడీపీలోకి చేరడానికి గల కారణాల ను వారు వివరించారు.వారు తెలిపిన వివరాల మేరకు వైసీపీ నాయకులు మాటలు నమ్మి వైసీపీకి ఓట్లు వేసి మండలంలో భారీ మెజారిటీ రావడానికి కృషిచేశాం. వైసీపీ అధికారంలోకి వచ్చి 5 సంవత్సరాలు పూర్తికావస్తున్నా ప్రజలకు అవసరమైన ఏ ఒక్కపని చేయలేదు. కనీసం తాగేందుకు కూడా మంచినీరు అందించలేకపోయారన్నారు. ఉగ్ర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పొగాకు రైతుల కోసం కనిగిరిలో పొగాకు బోర్డు ఏర్పాటు, పాలేటిపల్లి చెరువు నిర్మాణం, పాలేరు నదిపై బ్రిడ్జి, లోవోల్టేజీ సమస్యలను పరిష్కరించడం కోసం విద్యుత్ సబ్‌స్టేషన్‌లు ఏర్పాటుచేయడం వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పాలేటిపల్లి చెరువు కు కనీసం కాలువలు కూడా తీయించలేకపోయిందన్నారు. మా గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సా ధించాలంటే ఉగ్ర నవరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉంటేనే సాధ్యమని భావించి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో టీడీ పీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మాట్లాడుతున్న పార్టీ ఇన్‌చార్జి రవికుమార్, పాపారావు

టీడీపీ హయాంలోనే బీసీల అభివృద్ధి

దర్శి ఇన్‌చార్జి రవికుమార్, పాపారావు

దర్శి, మార్చి 21 : టీడీపీ హయాంలోనే బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని టీడీపీ ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన జయహో బీసీ సదస్సుకు దర్శి నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి న్యాయం చేశారన్నారు. టీడీపీకి బీసీలే ప్రాణమని అదే రీతిలో పార్టీ వారిని గుర్తించి గౌరవిస్తుందన్నారు. బీసీల అభ్యున్నతి కోసం టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని తెలిపారు. వైసీపీ పాలనలో బీసీలపై దాడులు జరిగాయని రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను వంచించిన వైసీపీకి గుణపాఠం చేప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం అం దరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, దర్శి క్లస్టర్ ఇన్‌చార్జి నారపుశెట్టి మధు, తెలుగు మహిళ నాయకులు ఎం.శోభారాణి, బీ జేపీ దర్శి నియోజకవర్గ కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు టీ నారాయణరెడ్డి, జనసేన పార్టీ నాయకులు కుప్పాల పాపారావు, అంజిబాబు పాల్గొన్నారు.

నకిలీ ఫాం-7లపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

బల్లికురవ, మార్చి 21: ఓటర్లు గ్రామాలలో ఉన్న తమ ఓట్లు తామే తీసివేయాలని ఆన్‌లైన్‌లో ఫాం 7 దరఖాస్తుల కారకులపై వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సుభద్ర గురువారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బల్లికురవ మండలంలోని వల్లాపల్లి, అంబడిపూడి, గుంటుపల్లి, వేమవరం, ఉప్పుమాగులూరు తదితర గ్రామాలలో 279 మంది తమ ఓట్లు తామే తొలగించాలని ఫోర్జరీ సంతకాలు చేసిన కొందరు ఫాం-7లను ఇటీవల ఆన్‌లైన్‌లో పెట్టారు. దీనిపై తహసీల్దార్ సుభద్ర వీఆర్వోలు, బీఎల్వోలచే విచారణ చేయించగా, 279 మంది ఓటర్లు తాము అసలు ఫాం 7 లు పెట్టలేదని ఎవరో కావాలనే పెట్టారని రాత పూర్వకంగా విచారణలో తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నకిలి ఫాం 7 దరఖాస్తులు చేసిన వారిపై చట్టపరంగా విచారణ జరిపి చర్యలు చేపట్టాలని తహసీల్దార్ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నాగశివారెడ్డికి ఫిర్యాదు చేశారు. టీడీపీ ఓటర్లే లక్ష్యంగా ఫాం 7లు పెట్టి తొలగించాలని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పెట్టినట్లు తెలుస్తుంది. అసలు ఓటర్లకు తెలియకుండా వారి సంతకాలను ఫోర్జరీ చేసి ఫాం7లు పెట్టటం మండలంలో చర్చనీయాంశంగా మారింది. పక్కాగా విచారణ జరిపితే ఇందుకు కారణమైన వారిని గుర్తించే అవకాశం ఉందని బాధిత ఓటర్లు అంటున్నారు.

నేడు యద్దనపూడిలో మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి

యద్దనపూడి(మార్టూరు), మార్చి 21: మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు 27వ వర్ధంతిని శుక్రవారం యద్దనపూడి గ్రామంలో నిర్వహించనున్నారు. ఈసందర్భంగా ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌తో పాటు పలువురు నాయకులు, గొట్టిపాటి అభిమానులు హాజరుకానున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దర్శి, మార్చి 21 : మండలంలోని చలివేంద్రం వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సీహెచ్ కృష్ణచైతన్య (32) మృతిచెందారు. మోటర్‌సైకిల్‌పై కురిచేడు వైపు నుంచి దర్శికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్రంగా గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. లంకోజనపల్లికి చెందిన కృష్ణచైతన్య పోస్టల్ శాఖలో ఉద్యోగం చేస్తున్నారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నాడు.



కృష్ణచైతన్య మృతదేహం

కొత్తపుంతలు తొక్కుతున్న వలంటీర్ల ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న వలంటీర్ (ఫైల్)

పొదిలి, మార్చి 21 : వలంటీర్లు ఎన్నికల్లో ప్రచారం చేయకూడదని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో పలువురు వలంటీర్లు కొత్త పుంతలు తొక్కుతున్నారు. నిన్నమొన్నటి వరకు వైసీపీ నాయకుల ప్రచారంలో అన్ని తామే అని అంటకాగిన వారు ఇప్పుడు లోగుట్టుగా కార్యక్రమాలు నెరుతున్నారు. ప్రస్తుతం నేతలకంటే ముందుగానే ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతలు ప్రచారం నిర్వహించే వార్డులలో ఆయా వార్డులకు సంబంధించిన వలంటీర్లు ముందుగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ హయాంలో మీరు లబ్ధిదారని వివరిస్తున్నారు. వచ్చే ఎన్నికలలో వైసీపీ విజయానికి తోడ్పడాల్సిందేనని ఓటర్లపై ఒత్తిడి పెంచుతున్నారు. దీనిలో భాగంగా వైసీపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారానికి హాజరుకావాలని ఒత్తిడి చేస్తున్నారు. ఇక వచ్చే నెలలో సామాజిక పింఛన్లు సైతం వాలంటీర్లతోనే పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. దీంతో ఎక్కడ పింఛన్లు ఇవ్వరోనని ఓటర్లుసైతం భయానికి గురువుతున్నారు. ఇప్పటికే వలంటీర్లకు మార్కపురం వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు ఆధ్వర్యంలో తాయిలాలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీనికి కృతజ్ఞతతో వైసీపీ విజయంకోసం వలంటీర్లు అహర్నిశం శ్రమిస్తున్నారు. ఇప్పటికైనా వలంటీర్లను కట్టడి చేయాలని ప్రతిపక్ష నేతలు కోరుతున్నారు. ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఉద్యోగులు వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని తహశీల్దార్, ఎంపీడీవో మహ్మద్‌జియా, గౌసియాబేగంలు హెచ్చరించారు.

గిద్దలూరులో వైసీపీకి భారీ షాక్

- ఇద్దరు కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్, ఎంపీటీసీ సభ్యుడు టీడీపీలో చేరిక
- ఆహ్వానించిన ముత్తుముల అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, మార్చి 21 : గిద్దలూరు పట్టణంలో వైసీపీకి వరసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. నగర పంచాయతీలోని ఇద్దరు కౌన్సిలర్లు, ఒక కో-ఆప్షన్ సభ్యులు, ఇక మండలంలోని ఒక ఎంపీటీసీ సభ్యుడు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో నగర పంచాయతీ కౌన్సిలర్లు లొక్కు రమేష్, గడ్డం భాస్కర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు దమ్మాల జనార్దన్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యుడు గర్రె శ్రీనాథ్‌లు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వీరికి అశోక్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను శాసన సభ్యునిగా ఉన్న కాలంలో పట్టణానికి పక్కా ప్రణాళికతో మంచినీటి సమస్యను పరిష్కరించానన్నారు. మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని, మార్కాపు రాన్ని జిల్లాచేసేలా చంద్రబాబు చొరవ చూపుతారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, తనకు మద్దతు తెలుపాలని కోరారు. పార్టీలో చేరిన వారికి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్‌యాదవ్, పట్టణ అధ్యక్షులు షాన్వావలి, కౌన్సిలర్ చంద్రశేఖర్, బిల్లా రమేష్, మండ్ల శ్రీను, లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

వంగపాడు నుంచి 30 కుటుంబాల చేరిక

స్థానిక టీడీపీ కార్యాలయంలో ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో బేస్తవారపేట మండలం వంగపాడు గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసీపీని వీడి గురువారం టీడీపీలో చేరాయి. వీరందరికీ అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మూల పాండు, రంగారెడ్డి, షేక్ ఖాశింసాహెబ్, బేరం కాశిరెడ్డి, షేక్ మౌళ, షేక్ నాగూర్, ఎల్.కొండయ్య, వి.రమణరెడ్డి, ఎల్.వెంకటేశ్వరరెడ్డి, టి.నారాయణరెడ్డి, కె.రామిరెడ్డి, సీహెచ్.వెంకట నరసయ్య, షేక్ చిన్నఖాశింసాహెబ్, సి.హెచ్.నరసింహారావుతో పాటు మండల పార్టీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్ రెడ్డి, గుంటక నరసింహయాదవ్, పూనూరు భూపాల్‌రెడ్డి, చేగిరెడ్డి పోతిరెడ్డి ఉన్నారు.

చెరుకుపల్లిలో 20 కుటుంబాలు

బేస్తవారపేట మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బి.వెంకటసుబ్బయ్య, బి.కిరణ్, బి.క్రిష్ణారావు, అశోక్‌బాబు, వార్డు సభ్యుడు వెంకటయ్య, రంగయ్య, తిరుమల ఆంజ నేయులు, జి.చిన్నరాయుడు, బి.పిచ్చయ్య, కె.ఆదామ్, జి.నారాయణ, బి.రాయుడు, సీహెచ్. ప్రసాద్‌తోపాటు టీడీపీ నాయకులు సోరెడ్డి మోహన్‌రెడ్డి, గుంటక నరసింహయాదవ్, పూనూ రు భూపాల్‌రెడ్డి, కాశయ్య, డాక్టర్ శ్రీనివాస్, పుట్టా కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

టీడీపీలోకి 100 బీసీ కుటుంబాలు



మోడంపల్లిలో టీడీపీలో చేరిన బీసీ కుటుంబాలు

గిద్దలూరు టౌన్ : నగర పంచాయతీ పరిధిలోని మోడంపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన 100 బీసీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారిలో మొరస సుబ్బారావు, దేమా రామయ్య, దేమా నాగేశ్వరరావు, మొరస గురువయ్య, బాలగురువయ్య, లక్ష్మయ్య, గుంత రంగస్వామి, చిన్నరంగస్వామి, రాయల శేషయ్య, పొట్టిపల్లె అశోక్‌తోపాటు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు శాగం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాచర్ల నుంచి కుటుంబాలు చేరిక

రాచర్ల గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన 10 కుటుంబాలు గురువారం టీడీపీలో చేరాయి. వీరందరికీ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాచర్ల మండలంలో అశోక్‌రెడ్డికి అత్యధిక మెజారిటీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

అవీ..ఇవీ..

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

మార్కాపురం రూరల్, మార్చి 21: ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం అధికారులు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా లేబర్ ఆఫీసర్ బాలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు చాలా ప్రాధాన్యం ఉందని ఓటు హక్కును యువత వినియోగించుకోవాలని సూచించారు. ఓటుహక్కు, ఈవీఎం, వీవీ ప్యాట్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.ఉషాఈశ్వరన్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి ఓటు ఊపిరిలాంటిదన్నారు. ఓటుహక్కు కలిగి ఉండటం పౌరుల ప్రథమ బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో విభాగాధిపతులు కె.సురేంద్రరెడ్డి, సాయిబాబా, పుష్పలత, నసీమా, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

కొమరోలు, మార్చి21: కొమరోలు మండలంలోని 2024లో జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని పార్టీలు సహకరించాలని తహసీల్దార్ మల్లికార్జున నాముడు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సాయంత్రం వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధానాలను అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మల్లికార్జుననాయుడు మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలోనైనా, ఏ వీధిలోనైనా పార్టీ ప్రచారం చేసుకునేందుకు తప్పనిసరిగా ఎన్నికల కమిషన్ విడుదలచేసిన సువిధ యాప్‌ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాన్నారు. ఎన్నికల ప్రచారాన్ని ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే చేసుకోవాలన్నారు. అనుమతి లేకుండా ప్రచారం నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల ప్రచారాలను దేవాలయాలు, ప్రార్థనామందిరాల్లో చేయకూడదన్నారు. ప్రచారంలో మైకులు వాడాల్సి వస్తే తప్పనిసరిగా పోలీసు అనుమతి తీసుకోవాలన్నారు. ఇంకా ఎవరైన ఓటు నమోదు చేసుకోవాలంటే ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. మండలంలోని నల్లగుంట్ల పోలింగ్ బూత్‌ను అదే గ్రామంలోని రైతు బరోసాకేంద్రంలోను, రెడ్డిచర్ల ఎస్సీ పాలెంలోని పోలింగ్ బూత్‌ను అంగన్‌వాడీ కేంద్రంలోనికి మార్చామన్నారు. కార్యాక్రమంలో ఎంపీడీవో నరసింహారావు, డీటీ సలీం బాష, అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పరిశీలకుల నియామకం

గిద్దలూరు, మార్చి 21 : అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గిద్దలూరు నియోజకవర్గంలో 16 మంది పరిశీలకులను నియమించినట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.నాగజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించి వివిధ అంశాల నిర్వహణకు, పరిశీలనకు 16 మంది పరిశీలకులను (అబ్జర్వర్లను), వారికి సహాయకులను మండలశాఖ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యేంత వరకు వివిధ అంశాలపై పర్యవేక్షణ చేసి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేస్తామన్నారు.

వృద్ధులకు ఇంటివద్దే ఓటుహక్కు

పొదిలి, మార్చి 21 : భారత ఎన్నికల సంఘం వృద్ధులకు ఇంటివద్దే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని తహసీల్దార్ మహమ్మద్ జియా అన్నారు. గురువారం మండలంలోని కాటూరివారిపాలెం గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. 80 సంవత్సరాలు నిండి మంచానికే పరిమితమైన వృద్ధులు, వికలాంగులు, 40శాతం అంగవైకల్యంతో ఉన్న వారికి తమ ఓటును వారి ఇంటివద్దే వినియోగించుకునే వెసులుబాటును ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. గ్రామల వారీగా ఇంటికే పరిమితమైన వారిని పరిశీలించి ఉన్నతాధికారులకు పంపించినట్లు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అంతేకాకుండా ఎన్నికలు జరిగే సమయంలో మండలంలో పలు గ్రామాల్లో ఓటుహక్కుపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నగరపంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సీడీపీవో సుధామారుతి, వీఆర్వోలు సుబ్బారావు, మురళీ తదితర వీఆర్వోలు ఉన్నారు.

పిల్లల్లో ఎదుగుదల గమనించాలి



మాట్లాడుతున్న డాక్టర్ కిషోర్ కుమార్

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 21: ప్రతి ఒక్కరూ పిల్లల్లో ఎదుగుదలను గమనించాలని డాక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా బాలభవిత కేంద్రంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ.. డౌన్‌సిండ్రోమ్ వలన పిల్లల్లో ఎదుగుదల లోపిస్తోందన్నారు. కళ్లు చిన్నవిగా ఉండటం, చేతి, కాలి వేళ్లుపొట్టిగా ఉంటాయన్నారు. వీటికి డీఈఈఐసీలో చికిత్స లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి రెడ్డి, సైకాలజిస్ట్ సుబ్బారావు, ఫిజియోథెరపి యశ్వంత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మార్కాపురం వన్ టౌన్, మార్చి 21: ప్రైవేట్ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత విద్యను వినియోగించుకోవాలని బీజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకుడు రాజా శ్రీకాంత్ అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యహక్కు చట్టంప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25శాతం సీట్లు సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు కేటాయించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ విధంగా 90 వేల సీట్లు అందుబాటులో ఉన్నాయ ని, ఈనెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మునయ్య హత్య కేసులో నిందితుల అరెస్టు

గిద్దలూరు టౌన్, మార్చి 21 : మండలంలోని గడికోట పంచాయతీ పరమేశ్వర్‌నగర్‌లో హత్యకు గురైన టీడీపీ నాయకుడు పాముల మునయ్య హత్య కేసులో నిందితులుగా ఉన్న గూండాల చిన్నఅల్లూరయ్య, కొమ్మి రంగనాయకులు, గూండాల ఈశ్వరయ్య, గూండాల ప్రేమ్‌కుమార్‌లను 20వ తేదీ బుధవారం రాత్రి ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద అరెస్టు చేసినట్లు అర్బన్ సీఐ వై.వి.సోమయ్య తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఆరోపణల నేపథ్యంలో కేసును ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు. దర్యాప్తులో తేలితే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

అదుపు తప్పి ట్రాక్టరు బోల్తా

- ఇటుకలు మీదపడి డ్రైవరు మృతి



బోల్తాపడిన ట్రాక్టర్, సింహాద్రి (ఫైల్)

త్రిపురాంతకం, మార్చి 21: ఇటుకల లోడుతో వెళుతున్న ట్రాక్టరు అదుపుతప్పి బోల్తాపడి డ్రైవరు మృతి చెందిన ఘటన మండల కేంద్రం సమీపంలోని చెరువు వద్ద చోటుచేసుకొంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజుపాలెం గ్రామానికి చెందిన గంపసాని సింహాద్రి(20) స్థానికంగా ఒక ఇటుకల బట్టీ లో ట్రాక్టరు డ్రైవరుగా పనిచేస్తున్నాడు. ఇటుకల లోడుతో ఉన్న ట్రాక్టరును అన్‌లోడింగ్ కోసం త్రిపురాంతకం వైపు వస్తున్న క్రమంలో చెరువు కట్టపై స్పీడ్ బ్రేకర్ వద్ద ట్రాక్టరు అదుపుతప్పి చెరువులోకి బోల్తా పడింది. దీంతో లోడులో ఉన్న ఇటుకలు సింహాద్రిపై పడ్డాయి. గమనించిన స్థానికులు డ్రైవరును బయటకు తీసి వైద్యశాల కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. సింహాద్రికి తల్లి, తండ్రి ఉన్నారు.

21 మద్యం సీసాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

మార్కాపురం రూరల్, మార్చి 21: మండలంలోని చింతగుంట్ల గ్రామం లో అక్రమంగా విక్రయిస్తున్న 21 మద్యం సీసాలను రూరల్ ఎస్ఐ వెంకటేశ్వరనాయక్ స్వాధీనం చేసుకు న్నట్లు గురువారం తెలిపారు. గ్రామంలోని ఓ ఇంట్లో విక్రయం కోసం నిల్వ ఉంచిన ఆంజనేయులు అనే వ్యక్తి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్రం నాగయ్య మృతి

- గ్రామ సేవకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గతంలో సేవలు



ఎర్రగొండపాలెం(పుల్లలచెరువు), మార్చి 21: రోడ్డు దాటుతుండగా మోటరు సైకిల్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన ఆలసంగా వెలుగుచూసింది. రాష్ట్ర గ్రామ సేవకుల సంఘం మాజీ అధ్యక్షుడు గుర్రం నాగయ్య (68) బుధవారం సాయంత్రం ఆయన ఇంటి వద్ద రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో మోటరు సైకిల్ ఢీకొని గాయపడ్డాడు. ఆయన్ను వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు.

వలంటీర్ స్థలం ఆక్రమించాడు

- తహసీల్దార్‌కు బాధితురాలి ఫిర్యాదు



వినతిపత్రం ఇస్తున్న డాక్టర్ సూరె లక్ష్మీకుమారి

కంభం, మార్చి 21 : మండలంలోని కందులాపురం పంచాయతీ పరిధిలో సర్వే నెంబరు 546/1 లోని పది అడుగుల మేర తన సొంత స్థలాన్ని వలంటీర్ కల్లకుంట ఆక్రమించాడని అదే గ్రామానికి చెందిన డాక్టర్ సూరె లక్ష్మీకుమారి, కుటుంబ సభ్యులు గురువారం పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశా రు. కల్లకుంట భాస్కర్ వారి కుటుంబసభ్యులు తమ భూమిని ఆక్రమించిందే కాకుండా తమను చంపుతామని బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దౌర్జన్యంగా ఆక్రమించిన స్థలాన్ని తనకు ఇప్పించడమేకాక రక్షణ కల్పించాలని సదరు వినతిపత్రంలో పేర్కొన్నారు. బాధితురాలు సూరె లక్ష్మీకుమారి మాట్లాడుతూ .. తన భర్త సూరె నాగయ్య కానిస్టేబుల్‌గా విదులు నిర్వహించి ఇటీవల మరణించారన్నారు. తాను పిల్లలతో కందులాపురంలో నివసిస్తున్నట్లు తెలిపారు. తమ కుటుంబం టీడీపీ సానుభూతి పరులమన్నారు. అయితే వారి ఇంటి ఖాళీ స్థలం పై కన్నేసిన వలంటీర్ భాస్కర్, కుటుంబసభ్యులు శనివారం రాత్రి కూలీలతో వచ్చి ఇంటిముందు ఉన్న గార్డెన్ స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించాడ న్నారు. రాత్రికి రాత్రే అక్రమ కట్టడం నిర్మించారని, ఇదేమి న్యాయమని ప్రశ్నించిన తనను, కుటుంబసభ్యులను బెదిరిస్తు న్నట్లు తెలిపారు. ఆ మేరకు ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్పందించిన శ్రీనివాసరావు విషయం ఉన్నతా.దికారుల దృష్టికి తీసుకెళతామని బాధితులకు తెలిపారు.

అరాచక పాలనకు త్వరలోనే చరమగీతం

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్‌బాబు



దోర్నాలలో కరపత్రాలు అందజేస్తున్న ఎరిక్షన్‌బాబు

పెద్దారవీడు, మార్చి 21: రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడనున్నారని, ఎర్రగొండ పాలెం టీడీపీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. పట్టణంలోని 17వ వార్డులో సోమవారం 'మహాశక్తి-భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. పెద్దారవీడులో గురువారం టీడీపీ సూపర్ సిక్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే ఏపీలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 'తల్లికి వందనం' పథకంలో భాగంగా ఒక ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఒక్కొక్క రికీ రూ.15వేలు అందజేస్తారన్నారు. ఆడబిడ్డ నిధి కింద 15 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు, దీపం పేరుతో ఏడాదికి మూడు సిలెండర్లు ఉచితంగా ఇవ్వను న్నట్లు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితం ప్రయాణం, ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థికసాయం అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల కమిటీ అధ్య క్షుడు మొట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షుడు గొట్టం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, జడ్పీటీసీ మాజీ సభ్యులు గుమ్మా గంగరాజు, జడ్డా రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీలో చేరుతున్న కవలకుంట్ల మాజీ సర్పంచ్

పుల్లలచెరువు : ఎన్నికల సమీపిస్తున్న కొద్ది టీడీపీలోనికి చేరికల జోరు కొనసాగుతోంది. గురువారం ఎర్రగొండపాలెంలోని టీడీపీ కార్యాలయంలో పుల్లలచెరువు మండలం కవలకుంట్ల గ్రామంలో వైసీపీ నుంచి మాజీ సర్పంచులు వీరదాసు ఏసోబు, శనగా బాలవెంకటరెడ్డిలతో టీడీపీలోకి 50 కుటుం బాలు చేరాయి. ఎర్రగొండపాలెం పట్టణంలో మాజీ ఉపసర్పంచి షేక్ మస్తాన్, ముస్లిం లు 20 కుటుంబాలకు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. వెలిగొండ ప్రాజెక్టును వైసీపీ పాలకులు పట్టించుకున్న పాపన పోలేదన్నారు. మంచి నీటి సమస్య తీవ్రంగా ఉన్నా, ప్రభుత్వం కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వైసీపీ పాలనలో దాచుకోవడం దోచుకోవడం మినహా ప్రజలకు చేసిందేమి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు పయ్యావుల ప్రసాద్, చేకూరి సుబ్బయ్య, టీడీపీ మండల నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, శనగా నారాయణరెడ్డి, కామేపల్లి వెంకటేశ్వర్లు, మంత్రునాయక్, ద్వారకచర్ల అంజిరెడ్డి, కవలకుంట్ల సర్పంచి వెంకటరెడ్డి, జనసేన అధ్యక్షులు అచ్చయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్య

కురిచేడు, మార్చి 21 : కురిచేడు మండలం దేకనకొండ గ్రామానికి చెందిన విద్యార్థిని మార్కాపురం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. కురిచేడు మండలం దేకనకొండ గ్రామానికి చెందిన పి భార్గవి (19) దర్శిలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్నది. గురువారం స్వగ్రామం నుంచి కాలేజీకి వెళుతున్నాని చెప్పి వెళ్లింది. సాయంత్రం మార్కాపురం రైల్వే పోలీసులు భార్గవి తల్లిదండ్రులకు ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం ఇచ్చారు. వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ మార్కాపురం వెళ్లారు. ఆమె ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. ఆమె పర్సులో ఓ ఉత్తరం ఉన్నట్లు సమాచారం. దానిని చదివితే కానీ ఆమె ఆత్మహత్య విషయం బయటకు రాదు. నంద్యాల రైల్వే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భార్గవి అక్క లలిత నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమ విఫలమై ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. ఆమె చెల్లెలు సైతం ఆత్మహత్య చేసుకుని మృతి చెంచడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు విషాదంలో మునిగిపోయారు. అక్కా చెల్లెళ్లు ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో కుటుంబం అనాథలా మిగిలి పోయింది. భార్గవి తల్లి దేకనకొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్నారు. ఇద్దరు బిడ్డలు మృతి చెందడంతో ఆమె తీవ్ర విషాదంలో మునిగి పోయారు.

మైక్‌కు అనుమతి తీసుకోవాల్సిందే

కంభం, మార్చి 21 : ఎన్నికల ప్రధాన అధికారి ఈనెల 16న ఎన్నికల షెడ్యూలు ప్రకటించినందున రాజకీయ పార్టీల వారు ఎవరైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలన్నా, మైక్ పర్మిషన్ తీసుకోవాలన్నా సువిధ ఆన్‌లైన్ పోర్టల్ నందు లేదా ఆఫ్‌లైన్‌లో పర్మిషన్ కొరకు ఎన్నికల అధికారికి 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలన్నారు. అనుమతి లేకుండా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావలి ప్రకారం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ రామయ్య తెలిపారు.

ఎన్నికల శంఖారావం పూరించండి

- కార్యకర్తలకు కందుల నారాయణరెడ్డి కర్తవ్య నిర్దేశం




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

పొదిలి,మార్చి21: రానున్న సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మార్కాపురం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కొనకనమిట్ల, పొదిలి మండలాల టీడీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఐదుసార్లు పార్టీ టిక్కెట్టు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేష్‌బాబుకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. రానున్న సార్వత్రి ఎన్నికల్లో తన గెలుపుకోసం జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముందుకు పోతున్నట్లు తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి 20 ఏళ్ల వెనక్కు పోయిందన్నారు. ఈ విషయాన్ని ఊరూరా గడపగడపలో ప్రజలకు అవగాహన కలిగించాల న్నారు. వచ్చే ఏన్నికలు 22 ఏళ్ల తన ప్రజాసేవకు అధికార పార్టీ నాయకుల అవినీతి డబ్బుకు మధ్య జరుగుతున్న యుద్ధమన్నారు. ఈ యుద్ధంలో ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేసి టీడీపీ విజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పొదిలి పట్టణ, పొదిలి మండల, కొనకనమిట్ల మండలాల క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జులు, బూతుకమిటీ కన్వీనర్‌లు, గ్రామకమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణానికి పొంచి ఉన్న తాగునీటి ఎద్దడి

- 15 రోజులకొకసారే నీరు సరఫరా
- ఎండిన మార్కాపురం చెరువు
- దూపాడు ఎస్‌ఎస్ ట్యాంకులో అడుగంటిన జలాలు
- మోగుతున్న ప్రమాద ఘంటికలు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 21: డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో తీవ్రనీటి ఎద్దడి నెలకొనే దుస్థితి నెలకొంది. ఇప్పటికే మార్కాపురానికి సాగర్‌జలాల సరఫరా నిలిచిపోయింది. మండుతున్న ఎండలకు తీవ్ర వర్షాభావ పరిస్థితిలో మార్కాపురం చెరువు ఎండిపోయింది. మార్కాపురం చుట్టుపక్కల పల్లెలకు భూగర్భ జలాలు పెరిగేందుకు చెరువులో నీరు ఉంటేనే సాధ్యపడుతుంది. మార్కాపురం పట్టణంలో ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా తీవ్రమైన నీటికష్టాలు ప్రజలు ఎదుర్కొంటున్నారు. 2003లో వర్షాభావ పరిస్థితులతో పట్టణ ప్రజలు ఈ అనుభవాన్ని చవిచూశారు. అప్పట్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేవారు. ప్రజలు నిద్రపోయినా కలలో నీళ్ల ట్యాంకర్లు, బిందెలు కనిపించేవి. అటువంటి గడ్డు పరిస్థితులను అప్పట్లో ఎదుర్కొన్నారు. 2006 నుంచి మార్కాపురానికి సాగర్ జలాలు వచ్చినప్పటి నుంచి నీటి కష్టాలు కాస్త తగ్గాయి. కానీ దూపాడు ఎస్‌ఎస్ ట్యాంకులో 20 రోజులకు సరిపడా నీరు మాత్రమే ఉండటంతో పాటు మార్కాపురానికి నీరందించే సాగర్ పైపులు కేసినేని పల్లె వద్ద పగిలిపోవటంతో ములిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా తయారైంది. సాగర్ జలాల పైపులు వేసే సమయంలో కాంట్రాక్టర్ నాసిరకం పైపులు వినియోగించడంతో పదేపదే కేసినేనిపల్లె వద్ద పైపులు పగిలిపోతున్నాయి. ఈ విధంగా జరిగినప్పుడల్లా పట్టణం లో సాగర్ జలాల సరఫరా నిలిచిపోతుంది. ఇటీవల రూ.4.75కోట్లతో కేసినేనిపల్లె నుంచి దూపాడు ఎస్‌ఎస్ ట్యాంకు జీఆర్‌పీ పైప్‌లైన్ల స్థానంలో డీఐ పైప్‌లైన్‌లు నూతనంగా వేసే పనిని ప్రారంభించారు. 3 కి.మీ వరకు ఈ పైప్‌లైన్ నిర్మాణం జరగాల్సి ఉండగా 2 కి.మీ మాత్రమే పనులు జరిగాయి. పనులకు నిధులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు. దీంతో సమస్య అక్కడికక్కడే ఉండిపోయింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు చెరువులోని 8 బోర్లు, గుండ్లకమ్మ నదీ ఒడ్డున ఉన్న 5 బోర్ల ద్వారా నీటిని తోడి 15 రోజులకొకసారి పట్టణ ప్రజలకు అందిస్తున్నారు. సాగర్ డ్యామ్ నుంచి ఇటీవల నీరు విడుదల చేసినా గుంటూరు జిల్లాకు అవి తరలిపోయాయి. జనవరిలో 4 రోజుల పాటు నీరు వదిలినా ఎస్‌ఎస్ ట్యాంకు పూర్తి స్థాయిలో నిండ లేదు. పట్టణంలో ఉన్న 200 డీప్ బోర్ల ద్వారా 35 వార్డులలో నీరు అందిస్తున్నా వాటిలో 50 బోర్ల వరకు భూగర్భజలాలు అడుగంటాయి. దూపాడు ఎస్‌ఎస్ ట్యాంకు నిండాలంటే దాదాపు 60 రోజులన్నా నీటిని వదిలితే ఎస్‌ఎస్ ట్యాంకును పూర్తి స్థాయిలో నింపవచ్చని అధికారులు తెలుపుతున్నా, పాలకపక్షాలు, అధికారుల ముందు చూపు లేకపోవడంతో మార్కాపురం పట్టణానికి రానున్న మూడు నెలలో తీవ్ర నీటి సమస్య ఎదురయ్యే





జలాలు అడుగంటిన దూపాడు ఎస్‌ఎస్ ట్యాంకు, కేసినేనిపల్లె వద్ద పైపుల లీకులు



ఎండిన మార్కాపురం చెరువు



చంద్రబాబు నుంచి జ్ఞాపికను అందుకుంటున్న పోకా

'మన టీడీపీ యాప్'కు 3వ ర్యాంక్

పామూరు, మార్చి 21 : మన టీడీపీ సోషల్ మీడియా యాప్‌లో కనిగిరి నియోజకవర్గంలోనే టాప్-5 3వ ర్యాంక్‌లో నిలిచిందని టీఎన్ఎస్‌ఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి పోకా నాయుడు బాబు తెలిపారు. ఈ మేరకు తనకు మెసేజ్ వచ్చినట్లు తెలిపారు. వైసీపీ అవినీతి, అరాచకాలపై సోషల్ మీడియాలో ఇచ్చిన సమాచారానికి ప్రజలు స్పందించారన్నారు. దీంతో నియోజకవర్గంలోనే టాప్3 ర్యాంక్ వచ్చినట్లు పోకానాయుడు వివరించారు. మన టీడీపీ యాప్‌ను ఇప్పటి వరకు 51,3750 పాయింట్ల పట్టికలో చేరాయని, గతంలో కూడా టీడీపీ అధినేత చేతులమీదుగా టీడీపీ టేబుల్ ఫ్లాగ్, ప్రశంసాపత్రాన్ని, టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర చేతులమీదుగా టేబుల్ స్టాండ్ సైకిల్ అవార్డును అందుకున్నట్లు పోకా తెలిపారు. మన టీడీపీ యాప్‌తో ఉగ్ర గెలుపునకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

కొత్తపాలెంలో జ్వరాలు

వైద్య శిబిరం ఏర్పాటు

తాళ్లూరు, మార్చి 21 : కొత్తపాలెం గ్రామంలో మూడు రోజులుగా జ్వరాలు, విరోచనాలతో ప్రజలు బాధపడుతున్నారు. తాళ్లూరు పీహెచ్‌సీ వైద్యులు షేక్ ఖాదర్‌మస్తాన్ బీ, రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎక్కువ మందికి నీళ్ల విరోచనాలు కావడంతో ఇంటింటి సర్వే నిర్వహించి ఐవీఆర్ ద్రావణం, యాంటీబయాటిక్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు పి.రవికుమార్, ఎమ్ఎల్‌పీ హెచ్‌వోలు చంద్ర, కార్తీక్, ఏఎన్ఎం పద్మ వెంకట్రామన్, ఆశ, అంజలి, భారతి, సున మ్మ, మరియమ్మ పాల్గొన్నారు.

దొనకొండలో దాహం కేకలు..!

- నెలరోజులుగా సరఫరా కాని సాగర్ జలాలు
- ట్యాంకర్లను ఏర్పాటు చేయని అధికారులు
- అడుగంటిన చందవరం-1

దొనకొండ, మార్చి 21 : దొనకొండ మండలంలోని గ్రామాలకు నెల రోజులుగా సాగర్ జలాలు సరఫరా కాకపోవడంతో గ్రామాల్లో ప్రజలు గుక్కెడు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని గ్రామాల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు మండలంలోని చందవరం గ్రామ సమీపంలో ఏర్పాటైన చందవరం-1, మంచినీటి స్టోరేజీ నుంచి మండలంలోని 29 గ్రామాల ప్రజలకు నీటి సరఫరా జరుగుతుంది. ప్రస్తుతం స్టోరేజీలో సాగర్ జలాలు పూర్తిగా అడుగండడంతో నీటి సరఫరా జరగడం లేదు. వేసవి ప్రారంభంలోనే మంచి నీటి కష్టాలు తీవ్రతరం కావడంతో రానున్న రెండు నెలల పూర్తి వేసవిలో తాగనీటి కష్టాలు తలచుకుంటే భయాందోళనలు కల్గుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత మండల, జిల్లా అధికారులకు మంచినీటి సమస్యను పరిష్కరించాలంటూ ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎటువంటి ఫలితం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు లేక భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటడంతో గ్రామాల్లో బోర్లలో చుక్కనీరు బయటకు రావడం లేదు. దీంతో ప్రజలు మంచినీటి కోసం పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. గ్రామాల్లో ప్రజలు తాగేందుకు తప్పనిసరై మినరల్ వాటర్‌ను కొనుక్కొని దాహార్తి తీర్చుకుంటున్నారు. నీటి అవసరాలు తీర్చుకునేందుకు సుదూర ప్రాంతాల్లోని వ్యవసాయ పొలాల్లోని బోర్ల వద్ద నుంచి మోటార్ సైకిళ్లపై తెచ్చుకుంటున్నారు. గ్రామాల్లో మంచినీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది మంచినీటి ఇబ్బందులు ఎదురయ్యాయని ప్రజలు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అన్ని గ్రామాలకు ట్యాంకర్లు ఏర్పాటు చేసి మంచినీటి ఇబ్బందులు తొలగించకుండా కేవలం కొన్ని గ్రామాలకే తూతూ మంత్రంగా ట్యాంకర్లు ఏర్పాటు చేశారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇటీవల టీడీపీకి చెందిన నాయకుడు వీరపనేని వెంకన్న చౌదరి రెండు ట్యాంకర్లు ఏర్పాటు చేసి మండలంలో అవసరమైన గ్రామాలను నీటి సరఫరా చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అన్నీ గ్రామాలకు ట్యాంకర్లు ఏర్పాటు చేసి మంచినీటి కష్టాలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



అడుగంటిన చందవరం-1 సాగర్ జలాల స్టోరేజీ



ట్యాంకర్ వద్దకు నీటి కోసం గుంపులుగా చేరిన ప్రజలు

నీటి సరఫరాకు చర్యలు

చందవరం-1 స్టోరేజీలో నీరు పూర్తిగా అడుగంటింది. గ్రామాలకు నీటి సరఫరా నిలిపివేశాం. స్టోరేజీలోని గుంతల్లో ఉన్న నీటిని పంపింగ్ చేసి దొనకొండ టౌన్‌కు నాలుగు విడతలుగా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోనున్నాం. కొచ్చెర్లకోట పంచాయతీ పరిధిలోని ఆరు గ్రామాలకు, రామాపురం, ఇండ్లచెరువు, అనంతవరం, సంగాపురం, పోలేపల్లి ఎస్సీ కాలనీలకు ట్యాంకర్లు ఏర్పాటు చేయటం జరిగింది. ఏప్రిల్‌లో కెనాల్‌కు సాగర్ నీటి సరఫరా జరిగితే యుద్ధప్రాతిపదికన స్టోరేజీని నింపి గ్రామాలకు మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు చేపడతాం.

- మధుసూదన్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

కేంద్ర సాయుధ బలగాలు వచ్చేశాయ్

- ఎన్నికల కోడ్‌పై ప్రజలకు అవగాహన
- పట్టణంలో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించిన సిబ్బంది



కవాతు చేస్తున్న బలగాలు

కనిగిరి, మార్చి 21: ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కేంద్ర సా యుధ బలగాలు తమ విధులు నిర్వర్తించేందుకు గురువారం కనిగిరికి వచ్చాయి. ఈ సందర్భంగా కనిగిరిలోని పురవీధుల్లో ఎన్నికల కోడ్ నియమావళిని తెలియ చేస్తూ సాయుధ బలగాల సిబ్బంది మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అసాంఘిక శక్తుల ఆటకట్టించేందుకు ప్రజలకు రక్షణగా తామున్నామంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న డీఎస్పీ రామరాజు మాట్లాడు తూ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కేంద్ర సాయుధ బలగాలు మోహరించినట్లు తెలిపారు. వారు ఎలక్షన్ బూత్‌ల వద్ద, గ్రామాల్లో గస్తీ చేస్తారన్నారు. ఎక్కడైనా ప్రజలకు అసాంఘిక శక్తుల వలన ఇ బ్బందులు ఎదురైనా, ఓటర్లను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించినా, ఓటర్లపై బెదిరింపులకు పాల్పడినా అడ్డుకుంటారు. దాదాపు కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది ఒక్కో మండలానికి 20 మంది చొప్పున విధులు నిర్వహిస్తారని, వారు గ్రామాల్లో కూడా తిరుగుతారు. ప్రతి ఒక్కరూ వారికి సహకరించాలని వారు కోరారు. ప్రజలు తమ ఓటును ప్రశాంతంగా వేసుకోవాలని సూచించా రు. తొలుత పోలీసులతో కలసి సీఆర్‌పీఎఫ్ సిబ్బంది స్థానిక చెక్‌పోస్టు నుంచి ప్రధాన వీధుల గుండా కొత్తూరు వరకు కొత్తూరు నుంచి కనిగిరికి మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు వైద్య పరీక్షలు

పామూరు, మార్చి 21 : పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అంకాలమ్మ వీధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులలో రక్త హీనత నివారణకు ప్రతి రోజూ ఉడికించిన కోడిగుడ్డుతో పాటు శనగ ముద్ద ఇవ్వాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. రోగనివారణ శక్తి కోసం అవసరమైన టానిక్, మందులను అందజేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు లక్ష్మీరాజ్యం, కృష్ణవేణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాదిగల ద్రోహి కనకారావు



నిరసన తెలుపుతున్న నాయకులు

వెలిగండ్ల, మార్చి 21 : మంద కృష్ణ మాదిగా ఎన్నికలప్పుడు ప్యాకేజీ కోసం వర్గీకరణ అంశాన్ని తెరపైకి తెస్తున్నారంటూ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు మాదిగ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కనిగిరి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకుడు జేపీరాజు మాదిగా డిమాండ్ చేశారు. గురువారం వెలిగండ్లలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలకు టీడీపీ పార్టీ 19 సీట్లను కేటాయిస్తే, వైసీపీ కేవలం 10 సీట్లను కేటాయించి మాదిగలపై వివక్ష చూపిందన్నారు. దీనిపై కనకారావు ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. ఎస్సీ కార్పొరేషన్‌లోని 27 పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేస్తే పదవి పోద్దని కనకారావు మౌనంగా ఉండిపోయారన్నారు. 1999 నుంచి 2004 వరకు చంద్రబాబు ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంతో 22వేల ఉద్యోగాలు వచ్చాయన్నారు. చర్మ, డప్పు కళాకారులకు రూ.3000 పింఛన్ అందజేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. వాస్తవాలు తెలుసుకొని కనకారావు మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గోనా వెంకటయ్య గోనా దేవా, యోహాను, కొండయ్య, మనోహర్, బద్రి, ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



కృష్ణచైతన్య మృతదేహం

దర్శి మార్చి 21 : మండలంలోని చలివేంద్రం వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సీహెచ్ కృష్ణచైతన్య (32) మృతిచెందారు. మోటర్‌సైకిల్‌పై కురిచేడు వైపు నుంచి దర్శికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్రంగా గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. లంకోజనపల్లికి చెందిన కృష్ణచైతన్య పోస్టల్ శాఖలో ఉద్యోగం చేస్తున్నారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నాడు.



అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న పేదలు

ఘనంగా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు

- అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

కనిగిరి, మార్చి 21 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు మనువడు నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలను స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్‌లో ఉచితంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ తనయుడు పుట్టినరోజును పురస్కరించుకుని కనిగిరిలోని అన్న క్యాంటీన్‌కు రూ.20 వేల విరాళాన్ని అందజేశారు. జనసీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కొనసాగుతున్న అన్న క్యాంటీన్‌లో టీడీపీ నాయకులు షేక్ నజీముద్దీన్, చిలకపాటి లక్ష్మయ్య పేదలకు భోజనాన్ని ఒడ్డించారు.

దర్శి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడీ సాయిబాబా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు యాదగిరి వాసు, తెలుగు యువత అధ్యక్షుడు పుల్లలచెరువు చిన్న, ఉపాధ్యక్షుడు కల్లూరి సుబ్బు, అధికార ప్రతినిధి గుర్రం బాలకృష్ణ, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు, నాయకులు దారం సుబ్బారావు, ఐటీడీపీ ఇన్‌చార్జి సందు రామయ్య, మారం శ్రీనివాసరెడ్డి, సంగు చంద్ర, అంజిబాబు, సతీష్ పాల్గొన్నారు.

డాక్టర్ రత్నంకు ఘన సన్మానం



రత్నంను సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

తాళ్లూరు, మార్చి 21 : తూర్పుగంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్ర స్థాయిలో పేరుతెచ్చుకున్న డాక్టర్ బంకా రత్నంను ఆదర్శంగా తీసుకోవాలని డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మి తెలిపారు. జాయింట్ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొంది ఏప్రిల్‌లో ఉద్యోగ విరమణ చే యనున్న డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మిని, తూర్పు గంగవరం పీహెచ్‌లో వైద్యునిగా పని చేస్తూ ఉన్నత చదువుల కోసం వెళ్లనున్న డాక్టర్ బీ రత్నంను స్థానిక వైద్య సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ డాక్టర్ రత్నం సేవలను కొనియాడారు. డెంగ్యూ, కరోనా సమయంలో ఆయన సేవలకు గుర్తింపుగా అవార్డులను అందుకున్నారని అన్నారు. అనంతరం డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మి, బదిలీపై వెళ్లిన డాక్టర్ రత్నంను వైద్యులు మౌనిక, శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దంత వైద్యులు రమ్య ఎంపీహెచ్ఈవో పి.చంద్రశేఖర్, వైద్యసిబ్బంది సుశీల, మస్తానమ్మ, సురేష్, శిల్పా, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

రామయ్యను పరామర్శించిన ఉగ్ర

పీసీపల్లి, మార్చి 21 : మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేమూరి రామయ్యను టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి బుధవారం రాత్రి పరామర్శించారు. రామయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. చెన్నైలోని ఓ వైద్యశాలలో చికిత్సపొంది స్వగ్రామం మాచర్లవారిపల్లికి వచ్చారు. విషయం తెలుసుకున్న డాక్టర్ ఉగ్ర రామయ్య ఇంటికి వచ్చి పరామర్శించారు. వైద్యపరంగా ఏదైనా అవసరమైతే వెంటనే తనకు సమాచారమివ్వాలని ఆయన అన్నారు. రామయ్యను పరామర్శించిన వారిలో ఓబుల్‌రెడ్డి, వెంకట్, సుబ్బారావు, వీరయ్య, వెంకటేశ్వరరెడ్డి, మాచర్ల, నానిబాబు, తిరుపతిరెడ్డి, నాగేంద్రబాబు ఉన్నారు.

టీడీపీ పాలనతో ఉజ్వల భవిష్యత్



ప్రచారం చేస్తున్న శ్రీనివాసులురెడ్డి

కనిగిరి, మార్చి 21 : టీడీపీ పాలనతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ సాధ్యమని మండల క్లస్టర్ ఇన్‌చార్జి నారపరెడ్డి (యడవల్లి) శ్రీనివాసులురెడ్డి అన్నారు. మండలంలోని బడుగులేరు గ్రామంలో గురువారం చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కలిస్తూ ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో రాష్ట్రం లో అభివృద్ధి పడకేసిందన్నారు. పథకాల పేరుతో బటన్ నొక్కుతూ అన్నిటిపైనా ధర లు పెంచి జగన్‌రెడ్డి ప్రజల గొంతుకను నొక్కారన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి జర గకపోగా పేదలపై దాడులు, వారి భూముల ఆక్రమణలకు పాల్పడి వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారన్నారు. దళిత భూములను కాజేసిన వైసీపీ నేతలను నిలదీసిన దళితులపై దాడులకు పా ల్పడ్డారన్నారు. కనిగిరి అభివృద్ధి జరగాలంటే ఉగ్రనరసింహారెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బేరిపుల్లారెడ్డి, గారపాటి రమణయ్య, సుబ్బయ్య, చెంచిరెడ్డి, ఓబులురెడ్డి, నాగిరెడ్డి, బూత్ కన్వీనర్ సుగుణపాల్, గ్రామపార్టీ అధ్యక్షుడు చెన్నయ్య పాల్గొన్నారు.

వైసీపీని వీడిన 100కుటుంబాలు

కండువాకప్పి పార్టీలోకి స్వాగతించిన టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర



ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన పెదయిర్లపాడు వైసీపీ నాయకులు, కార్యకర్తలు

పీసీపల్లి, మార్చి 21 : పీసీపల్లి మండలంలో వైసీపీ శ్రేణులు ఆ పార్టీకి బుధవారం రాత్రి గట్టిషాక్‌ను ఇచ్చారు. పెదఅలవలపాడు, పెదయిర్లపాడు, లింగన్నపాలెం గ్రామాలకు చెందిన 100 మంది వైసీపీ శ్రేణులు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వీరికి కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పటికే పలు గ్రామాల్లో వందలాది కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరుతూ షాక్‌లను ఇస్తున్నారు. తాజాగా ఎంపీపీ అత్తాల జఫన్య గ్రామమైన లింగన్నపాలెంకు చెందిన 24 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. అనంతరం జడ్పీటీసీ సభ్యులు లక్ష్మీకాంతం గ్రామమైన పెదయిర్లపాడులో సర్పంచ్ లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ మరో 5గురు వార్డుమెంబర్లతో కలిపి మొత్తం 36 కుటుంబాలు వైసీపీని వీడి ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. పెదఅలవలపాడు గ్రామం లో 31 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. ముద్దపాడు పంచాయతీ పెద్దన్నపల్లి గ్రామంలోని 9 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. దీంతో ఆయా గ్రామాల్లో వైసీపీకి గట్టిదెబ్బే తగిలింది. అనంతరం వైసీపీని వీడి టీడీపీలోకి చేరడానికి గల కారణాల ను వారు వివరించారు.వారు తెలిపిన వివరాల మేరకు వైసీపీ నాయకులు మాటలు నమ్మి వైసీపీకి ఓట్లు వేసి మండలంలో భారీ మెజారిటీ రావడానికి కృషిచేశాం. వైసీపీ అధికారంలోకి వచ్చి 5 సంవత్సరాలు పూర్తికావస్తున్నా ప్రజలకు అవసరమైన ఏ ఒక్కపని చేయలేదు. కనీసం తాగేందుకు కూడా మంచినీరు అందించలేకపోయారన్నారు. ఉగ్ర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పొగాకురైతుల కోసం కనిగిరిలో పొగాకు బోర్డు ఏర్పాటు, పాలేటిపల్లి చెరువు నిర్మాణం, పాలేరు నదిపై బ్రిడ్జి, లోవోల్టేజీ సమస్యలను పరిష్కరించడం కోసం విద్యుత్ సబ్‌స్టేషన్‌లు ఏర్పాటుచేయడం వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పాలేటిపల్లి చెరువుకు కనీసం కాలువలు కూడా తీయించలేకపోయిందన్నారు. మా గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సా ధించాలంటే ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉంటేనే సాధ్యమని భావించి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

టీడీపీ హయాంలోనే బీసీల అభివృద్ధి



మాట్లాడుతున్న పార్టీ ఇన్‌చార్జి రవికుమార్, పాపారావు

రవికుమార్, పాపారావు

దర్శి, మార్చి 21 : టీడీపీ హయాంలోనే బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని టీడీపీ ఇన్‌చార్జి గొరంట్ల రవికుమార్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన జయహో బీసీ సదస్సుకు దర్శి నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి న్యాయం చేశారన్నారు. టీడీపీకి బీసీలే ప్రాణమని అదే రీతిలో పార్టీ వారిని గుర్తించి గౌరవిస్తుందన్నారు. బీసీల అభ్యున్నతి కోసం టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని తెలిపారు. వైసీపీ పాలనలో బీసీలపై దాడులు జరిగాయని రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను వంచించిన వైసీపీకి గుణపాఠం చేప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, దర్శి క్లస్టర్ ఇన్‌చార్జి నారపుశెట్టి మధు, తెలుగు మహిళ నాయకులు ఎం.శోభారాణి, బీజేపీ దర్శి నియోజకవర్గ కన్వీనర్ మాదపాకుల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు టీ నారాయణరెడ్డి, జనసేన పార్టీ నాయకులు కుప్పాల పాపారావు, అంజిబాబు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ఈఆర్వో లోకేశ్వరరావు

దర్శి, మార్చి 21 : ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని నియోజకవర్గ ఈఆర్‌వో ఎంవీఎస్ లోకేశ్వరరావు సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తదనుగుణంగా రాజకీయ పార్టీలు నడుచుకోవాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సెక్టార్ అధికారులు, బూత్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ కచ్చితంగా అమలు అయ్యే విధంగా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు అన్ని ప్రాంతాల్లో పర్యటించి విధిగా కోడ్ అమలు చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, వివిధ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా కోడ్ అమలు

దొనకొండ, మార్చి 21 : ఎన్నికల నియామవళి అమలులో దొనకొండ మం డల అధికారులు తూతూమంత్రంగా వ్యవహరిస్తున్నారని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. మండలంలోని కొచ్చెర్లకోట పంచాయతీ పరిధిలో వైఎస్సార్ విగ్రహానికి పూర్తిస్థాయిలో ముసుగు వేయలేదు. సిమెంట్ బల్లలకు ఉన్న వైసీపీ రంగులను తొలగించలేదు. పలు గ్రామాల్లో సి మెంట్ రోడ్ల ప్రారంభానికి ప్రజాప్రతినిధుల ఫొటోలతో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను అలాగే వదిలేశారు. ఇప్పటికైనా గ్రామాల్లో పర్యటించి కోడ్ నిబంధనలను అమలు చే యాలని ప్రజలు కోరుతున్నారు.



కొచ్చెర్లకోటలో బల్లలకు తొలగించని రంగులు





నరసరావుపేట మండలం ములకలూరులో ఏడాదిగా పునాదులు దాటని తరగతి గది నిర్మాణం

అందుబాట్లో లేని.. ఆర్‌వోలు

- నియోజకవర్గాలకు చుట్టపుచూపుగా రాక
- కోడ్ అమల్లోకి వచ్చినా ఇంకా పాత ధోరణే
- జిల్లా కేంద్రాల్లోనే ఎక్కువ సమయం విధులు
- పలు ప్రాంతాల్లో యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘనలు
- ఏఈఆర్‌వోలపై అధికార పార్టీ నేతల కర్ర పెత్తనం
- సకాలంలో నిర్ణయాలు తీసుకోలేకపోతున్న అధికారులు



గుంటూరు, మార్చి 21 (ఆంధ్ర జ్యోతి): ఆర్‌వో.. రిటర్నింగ్ ఆఫీసర్. ఎన్నికల్లో వీరిదే కీలకపాత్ర. షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికలకు సంబంధించి అన్నీ వీరే చూడాలి. కోడ్ అమలు నుంచి అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత.. ఎన్నికల సక్రమంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత వీరిదే. ఇంతటి కీలక బాధ్యతల్లో ఉన్న కొందరు ఆర్‌వోలు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని ఆయా నియోజకవర్గాలకు చుట్టపు చూపుగా వెళ్లి వస్తున్నారన్న విమర్శలున్నాయి. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లోనే నివాసం ఉంటూ కోడ్ అమలుని పర్యవేక్షిస్తూ ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన వారు ఎక్కువ సమయం జిల్లా కేంద్రాల్లోనే ఉంటున్నారు. చివరకు ఎన్నికల సంఘం రాష్ట్ర ఉన్నతాధికారి ముఖేష్‌కుమార్ మీనా నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లకు కూడా కలెక్టరేట్ల నుంచే కొందరు హాజరౌతున్నారు. దీంతో కోడ్ అమలు చేసే భారం తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లపై పడుతోంది.

వీరిపై స్థానికంగా ఉండే నాయకులు పెత్తనం ఎక్కువగా ఉంటోంది. ఈ పరిస్థితుల్లో వారు సరైన నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. ఇదే అవకాశంగా పలు ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులు చెలరేగిపో తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా విభజన జరిగి దాదాపుగా రెండేళ్లు పూర్తి కావొస్తున్నా చాలామంది గుంటూరులోనే నివాసం ఉంటూ ఇక్కడి నుంచి వారి పని ప్రదేశాలకు వెళ్లి వస్తున్నారు. సాధారణ రోజుల్లో అంటే పెద్దగా పరిపాలనపై ప్రభావం ఉండదు. అయితే కోడ్ అమల్లోకి వచ్చిన సమయంలోనే పలువురు అదే వైఖరిని అవలంబిస్తున్నారు. ప్రత్తిపాడు, పొన్నూరు, మంగళగిరి, తాడికొండ ఆర్‌వోలు ఇక్కడే ఎక్కువ సమయం ఉంటున్నారు. బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని నియోజకవర్గాల్లో విధులు నిర్వహిస్తున్న ఆర్‌వోలలో కూడా కొందరు గుంటూరులోనే ఉంటున్నారు. ఈ పరిస్థితుల్లో కోడ్ సరిగా అమలు కావడం లేదని సమాచారం. షెడ్యూల్ విడుదల అయిన తరువాత జిల్లా అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లోనే సీఈవో ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ.. ఆర్‌వోలు ఆఫీసుల్లో కూర్చోవడం కాదు... క్షేత్రస్థాయికి వెళ్లాలి.. కోడ్ అమలుపై చర్యలు తీసుకోవాలని గట్టిగా హెచ్చరించారు. ఈ పరిస్థితికి కారణం పలువురు జిల్లా కేంద్రాలను దాటకపోవమేనని పలువురు చర్చించుకుంటున్నారు.

2019లో ఇలానే చేయగా...

2019 ఎన్నికల సమయంలోనూ కొంతమంది ఆర్‌వోలు ఇలానే చేయగా అప్పటి కలెక్టర్ కోన శశిధర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఆర్‌వో అయినా నియోజకవర్గం కేంద్రంలోనే ఉండాలని, వీడియో కాన్ఫరెన్స్‌లకు కూడా అక్కడి నుంచే హాజరు కావాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. దాంతో అప్పట్లో నరసరావుపేట లోక్‌సభ రిటర్నింగ్ అధికారి కార్యాలయం గుంటూరు కలెక్టరేట్ నుంచి నరసరావుపేట ఆర్డీవో కార్యాలయానికి మార్చారు. అప్పటి జేసీ హిమాన్షు శుక్లా నిత్యం అక్కడికే వెళ్లి సమావేశాలకు హాజరయ్యేవారు. ఇప్పుడు కూడా అధికారులు అలాంటి చర్యలు తీసుకోకపోతే సీఈవో ఆగ్రహానికి గురికాక తప్పదు.

> నాడు నేడు.. పనులు నత్తేనయం అన్నట్లుగా సాగుతున్నాయి. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన మాటేమో కాని విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. నిధులు రాక ఎక్కడికక్కడే పనులు నిలిచిపోయాయి. కొన్నిచోట్ల తరగతి గదులు నిర్మాణ సామగ్రితో నిండిపోగా, విద్యార్థులకు తరగతులను ఆరుబయట చెట్ల కింద నిర్వహిస్తున్నారు. రెండో విడతలో చేపట్టిన పనులు ముందుకు సాగడంలేదు. పనుల పూర్తిపై నిర్లక్ష్యం తాండవిస్తోంది. అధికారులు సమీక్షలతో సరిపుచ్చుతున్నారు. విద్యాసంవత్సరం ముగియనున్నా పాఠశాలల్లో నాడు నేడు పనులు ఒక కొలిక్కి రాలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మొత్తం మీద నాడు నేడు పనులపై పాలకుల చిత్తశుద్ధి లోపంతో పురోగతి అంతంతమాత్రంగానే ఉంది.

నాడు నేడుకు.. నిధుల గండం



నరసరావుపేట మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడాదిగా నిలిచిపోయిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు

- పనులు నత్తనడకతో పోటీ
- విద్యా సంవత్సరం ముగుస్తున్నా పూర్తికాని పనులు
- వసతులు లేక విద్యార్థుల ఇక్కట్లు
- గదులు చాలక ఆరుబయట తరగతులు
- మూడు జిల్లాల్లో 3138 పాఠశాలల్లో పనులు
- నిధులు మంజూరు రూ.699.28 కోట్లు
- విడుదల రూ.348.06 కోట్లు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అమలు చేస్తున్న నాడు నేడు పథకం రెండో విడతలో చేపట్టిన పనులు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. నిధులు కొరత వెంటాడుతోంది. పనులు అర్ధంతరంగా నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులకు నిధులు విడుదల కావడంలేదని పాఠశాలల పేరెంట్స్ కమిటీలు చెబుతున్నాయి. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో రెండో విడతలో 3,138 పాఠశాలల్లో పనులు చేపట్టారు. ఇందుకు రూ.699.28 కోట్లు నిధులు మంజూరు చేసినట్టు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. కానీ 348.06 కోట్లు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. నిధులు సకాలంలో విడుదల కాకపోతుండటంతో పేరెంట్స్ కమిటీలు పనులను నిలిపివేశాయి. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించక పోవడంతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు.

మున్సిపాల్టీల పరిధిలోని పాఠశాలల్లో పబ్లిక్ హెల్త్ శాఖ, గ్రామాల్లోని పాఠశాలల్లో పంచాయతీరాజ్, ఏపీఈడబ్ల్యూఐడీసీ, ఆర్‌డబ్ల్యూఎస్, సమగ్ర శిక్ష శాఖల పర్యవేక్షణలో పనులు చేపట్టారు. మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్, తాగునీటి వసతి, ఫర్నిచర్, మేజర్, మైనర్ మరమ్మతులు, తరగతి గదులు, ప్రహరీల నిర్మాణం, గ్రీన్ చాక్ బోర్డులు, ఇంగ్లీషు ల్యాబ్‌లు, భవనాలకు రంగులు వేసే పనులు చేపట్టారు.

ఉన్న గదులు కూల్చేశారు..

నిధుల లేమితో పాఠశాలల్లో పనులు ఇప్పట్లో పూర్తయ్యేలా లేవు. పాఠశాలల్లో ఉన్న తరగతి గదులను కూల్చివేశారు. నూతన గదులు నిర్మాణం అర్థంతరంగా నిలిచిపోయింది. దీంతో విద్యార్థులు తరగతి గదుల సమస్యను ఎదుర్కొంటున్నారు. నిధులు విడుదల చేయడంలో జాప్యంతో సొంత డబ్బుతో పనులు చేసేందుకు కమిటీలు ముందుకు రావడంలేదు. పనులు చేసి బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పాఠశాలల తల్లిదండ్రుల కమిటీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. నెలల తరబడి నిధులు విడుదల కాకపోవడంతో పనులను పూర్తిగా నిలిపివేశారు. ఇప్పట్లో నిధులు విడుదల అయ్యేలా లేవని అధికారులు చెప్పకనే చెబుతున్నారు.

బాపట్ల జిల్లా...

బాపట్ల జిల్లాలో 943 పాఠశాలల్లో పనులు చేపట్టారు. రూ.183.31 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేయగా ఇప్పటికి రూ.88.35 కోట్ల విలువైన పనులు మాత్రమే పూర్తయ్యాయి. పాఠశాలల్లో 6,265 పనులు చేపట్టారు. వీటిలో 4,099 పనులు పురోగతిలో ఉన్నాయి. 2,105 పనులు ఇంకా ప్రారంభమే కాలేదు. 112 పాఠశాలల్లో 272 అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టారు. 11 గదుల నిర్మాణం పూర్తి చేశారు. 326 స్కూల్స్‌లో మరుగుదొడ్ల బ్లాక్‌ను నిర్మించడం, ఉన్నవాటికి మరమ్మతులు చేపట్టడం వంటి పనులను చేపట్టగా 153 చోట్ల పనులు పూర్తయ్యాయి. 78 పాఠశాలలకు ప్రహరీ నిర్మాణ పనులను మంజూరు చేశారు. వీటిలో ఐదు పనులు పూర్తయ్యాయి. విద్యుత్ సరఫరా కోసం 326 పనులు చేపట్టగా 76 పనులు పూర్తయ్యాయి. మరమ్మతుల పనులు 745 చేపట్టగా 167 పనులను పూర్తి చేశారు.

గుంటూరు జిల్లా..

గుంటూరు జిల్లాలో 914 పాఠశాలల్లో పనులు చేపట్టారు. రూ.203.94 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేయగా ఇప్పటికి రూ.107.52 కోట్ల విలువైన పనులు మాత్రమే పూర్తయ్యాయి. 914 పాఠశాలల్లో 6,476 పనులు చేపట్టారు. వీటిలో 3,778 పనులు పురోగతిలో ఉన్నాయి. 2,446 పనులు ఇంకా ప్రారంభమే కాలేదు. 75 పాఠశాలల్లో 244 అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టారు. తొమ్మిది మాత్రమే అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి చేశారు. 394 స్కూల్స్‌లో మరుగుదొడ్ల బ్లాక్‌ను నిర్మించడం, ఉన్నవాటికి మరమ్మతులు చేపట్టడం వంటి పనులను చేపట్టారు. వీటిలో 190 స్కూల్స్‌లో పనులు పూర్తయ్యాయి. పనులు పూర్తికాక అనేక స్కూల్స్‌లో మరుగుదొడ్ల వసతి సరిగాలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 100 పాఠశాలలకు ప్రహరీ నిర్మాణ పనులకు గాను 24 స్కూల్స్‌లో పూర్తి చేశారు. విద్యుత్ సరఫరా కోసం 397 పనులు చేపట్టగా 163 పనులు పూర్తయ్యాయి. మరమ్మతుల పనులు 745 చేపట్టగా 120 పనులను పూర్తి చేశారు.

పల్నాడు జిల్లాలో ...

పల్నాడు జిల్లాలో 1,281 స్కూల్స్‌లో ఆయా పనులు చేపట్టారు. రూ.312.03 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేయగా ఇప్పటికి రూ.152.19 కోట్ల విలువైన పనులు మాత్రమే పూర్తయ్యాయి. ఐదు ప్రభుత్వం శాఖలకు పనులు అప్పగించారు. 1301 పాఠశాలల్లో 8,349 పనులు చేపట్టారు. వీటిలో 5,217 పనులు పురోగతిలో ఉన్నాయి. 3,127 పనులు ఇంకా ప్రారంభమే కాలేదు. స్కూల్స్‌లో 174 ప్యాకేజీల కింద 759 అదనపు తరగతి గదుల నిర్మాణం మంజూరు చేశారు. అయితే 25 మాత్రమే అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తయినట్టు సంబంధిత శాఖల లెక్కలు తెలియజేస్తున్నాయి. పాఠశాలల విలీనంతో తరగతి గదులు చాలక విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. గదుల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. 547 స్కూల్స్‌లో మరుగుదొడ్ల బ్లాక్‌ను నిర్మించడం, ఉన్నవాటికి మరమ్మతులు చేపట్టడం వంటి పనులను చేపట్టాలి. 139 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. అనేక స్కూల్స్‌లో మరుగుదొడ్ల వసతి సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 91 పాఠశాలలకు ప్రహరీ నిర్మాణం చేపట్టగా 27 పాఠశాలల్లో పనులు పూర్తి చేశారు. విద్యుత్ సరఫరా కోసం 553 పనులు చేపట్టగా 216 పనులు పూర్తయ్యాయి. మరమ్మతుల పనులు 913 చేపట్టగా 265 పనులను మాత్రమే పూర్తి చేశారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) 6.24(శుక్రవారం)

సహోరీ (ఉదయం) 4.54 (శనివారం)

రథాలు.. రెడీ

- ఎన్నికల ప్రచార రథాలకు కేరాఫ్ చిలకలూరిపేట

చిలకలూరిపేట, మార్చి 21: ఎన్నికల ప్రచార రథాలు.. అయితే చలో చిలకలూరిపేట! కేరళ, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల నుంచి ఎన్నికల ప్రచార రథాల కోసం అభ్యర్థుల అనుచరులు పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు తరలివస్తున్నారు. ఇక్కడ ఏ పార్టీకి చెందిన అభ్యర్థులకైనా ప్రచార రథాలను నాలుగైదు రోజుల్లో తయారుచేసి ఇస్తున్నారు. అభ్యర్థులకు నచ్చేరీతిలో వాహనాలకు పెయింటింగ్, స్టిక్కరింగ్ చేస్తున్నారు. దీనికి తోడు జనరేటర్, లైటింగ్, మైక్ సిస్టం కూడా వాహనానికి అమర్చి ఇస్తున్నారు. అభ్యర్థులు సులభంగా వాహనాలు ఎక్కేందుకు వీలుగా వెనుక వైపు మెట్లు తయారుచేసి మెట్లపై మ్యాట్ కూడా వేసి ఇస్తున్నారు. అభ్యర్థులు వారి వారి నియోజకవర్గాల్లో ఎటువంటి ఇబ్బంది లేకుండా సులువుగా ప్రచారం చేసేందుకు వీలుగా ఈ రథాలను సిద్ధం చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల బరిలోకి దిగిన అభ్యర్థులకు ఇప్పటికే సుమారు 60 వాహనాలు ఇక్కడ సిద్ధం చేసి ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో సుమారు 35 వాహనాలు ఇక్కడే తయారుచేసి ఇచ్చారు. కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా ప్రచార రథాల కోసం ఇక్కడికి బారులు తీరుతున్నారు. కేరళలో బీజేపీ తరఫున ఎన్నికల్లో పోటీ చేయబోతున్న కేంద్రమంత్రి వి.మురళీధరన్ ప్రచార రథాన్ని ఇప్పటికే ఇక్కడ సిద్ధం చేశారు. ఆ రథానికి మలయాళం భాషలో స్టిక్కరింగ్ చేశారు. నారా లోకేష్ (తెలుగుదేశం), అవినాష్ రెడ్డి (వైసీపీ, కడప) లోకం మాధవి (జనసేన, నెల్లిమర్ల, విజయనగరం) మాగుంట (తెలుగుదేశం, ఒంగోలు) తదితరుల ప్రచారరథాలు ఇక్కడ సిద్ధమయ్యాయి.







ముస్తాబైన ఎన్నికల ప్రచార రథాలు



ఈ ప్రచార రథాల రూపకర్త చిలకలూరిపేటకు చెందిన షేక్ కరిముల్లా. ఆటోలు, మినీ వాహనాలకు బాడీ బిల్డింగ్ చేయడంలో, గ్రిల్స్ కట్టడంలో ఆయనకు 25 సంవత్సరాల అనుభవం ఉంది. చిలకలూరిపేటలోని జాతీయ రహదారిపై ఏఎంజీ పక్కన కరీముల్లా ఆర్క్ వెల్డింగ్ వర్క్స్ పేరుతో ఈ యువకుడు ఏర్పాటుచేసిన షెడ్డులో ఎన్నికల ప్రచార రథాలు ముస్తాబవుతున్నాయి. ఈ సందర్భంగా ప్రచార రథాల గురించి వివరిస్తూ కరీముల్లా ఇప్పటివరకు అన్ని పార్టీలకు సంబంధించిన సుమారు 100 ప్రచార రథాలను సిద్ధం చేసి ఇచ్చాము. ఇప్పుడు మా చేతిలో మరో 10 ప్రచార రథాలకు ఆర్డర్లు ఉన్నాయి. ఒక్కో ప్రచార రథాన్ని అన్ని రకాలుగా ముస్తాబు చేసి ఇవ్వడానికి సుమారు రు.4.5 లక్షలు ఖర్చు అవుతుంది. వాహనాలను మాత్రం అభ్యర్థులే తమకు నచ్చిన కంపెనీల నుంచి కొనుగోలు చేసి తీసుకువస్తున్నారు. ముఖ్యంగా ఇసుజు, బొలెరో వాహనాలను అభ్యర్థులు తీసుకువస్తున్నారు."



షేక్ కరీముల్లా

- కోడ్ అమల్లో ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా ఎన్నికల అధికారి సూచన

ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదు



జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల, మార్చి 21: రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనరాదని, కార్యక్రమాల్లో వారి ప్రమేయం ఉండరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో గురువారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయపార్టీల ప్రచారంలో ఉద్యోగులు పాల్గొన్నట్లు ఫిర్యాదులు వస్తే తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అధికారులకు పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. ఎన్నికల విధుల నిర్వాహణకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను ఎన్‌ఐసీ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకు 12,927 మంది ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు పోర్టల్ లో పొందుపరిచామన్నారు. మిగిలిపోయిన వారి వివరాలను తక్షణమే నిక్షిప్తం చేయాలన్నారు. ఒప్పంద ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు. ఎన్నికల విధులు నుంచి ఉద్యోగులకు ఎలాంటి మినహాయింపు లేదని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా యంత్రాంగం సహకరించాలని కలెక్టర్ కోరారు. జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్ మాట్లాడుతూ విభిన్నప్రతిభావంతులైన ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల విధులు కేటాయిస్తామన్నారు. ఎన్నికల విధులకు గైర్హాజరైతే అలాంటి ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో డీఆర్వో సి.హెచ్.సత్తిబాబు, అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్వీయ ఫాం-7లపై
పోలీసులకు ఫిర్యాదు

- అధికారుల విచారణలో ఓటర్లు దాఖలు చేయలేదని నిర్ధారణ

అద్దంకి, మార్చి 21: అద్దంకి నియోజకవర్గంలో ఓటర్లకు తెలియకుండానే స్వీయ ఫాం-7లు దాఖలుపై అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీడీపీ మద్దతుదారుల ఓట్ల తొలగింపునకు వారికి తెలియకుండానే 1077 స్వీయ ఫాం-7లు దాఖలుపై ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేశారు. ఓటర్లకు తెలియకుండానే వారి ఓట్లు తొలగించాలని వేరే వ్యక్తు లు ఫాం-7 దాఖలు చేసినట్లు క్షేత్రస్థాయి విచారణలో అధికారులు తేల్చారు. అద్దంకి పట్టణంలో 68, మండలంలో 439, బల్లికురవ 279, సంతమాగులూరు 150, కొరిశపాడు 25, పంగులూరు మండలంలో 116 స్వీయ ఫాం-7లు దాఖలు చేసినట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో నకిలీ స్వీయ ఫాం-7లు దాఖ లుపై ఆయా పోలీస్ స్టేషన్లలో గురువారం తహసీల్దార్లు, అద్దంకి మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదులు చేశారు.

వెంకటేశ్‌కు
ఈసీ నోటీసు

- తాయిలాలు పంపిణీ చేసిన వైసీపీ చీరాల అభ్యర్థి
- టీడీపీ నేత ఫిర్యాదుపై స్పందించిన ఎన్నికల సంఘం

చీరాల, మార్చి 21: విలేకర్లకు తాయిలాలు పంపిణీ చేసిన వైసీపీ చీరాల నియోజకవర్గ అభ్యర్థి కరణం వెంకటేశ్‌కు ఈసీ నోటీసు జారీ చేసింది. ఈ నెల 14న నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో విలేకర్లకు ప్యాంట్, షర్ట్, చీర, కొంత నగదు ఉన్న గిఫ్ట్ కిట్లను ఆయన అందజేశారు. ఇందుకు సంబంధించి టీడీపీ రాష్ట్ర నేత ఒకరు ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఈసీ ఆరా తీసింది. తాయిలాలు పంపిణీ చేసిన వెంకటేశ్‌కు ఈసీ నోటీసు జారీ చేసింది. నోటీసు విషయమై చీరాల ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణరెడ్డిని వివరణ కోరగా తాయిలాల పంపిణీపై టీడీపీ నేత ఫిర్యాదు మేరకు ఈసీ నోటీసు అందిందన్నారు. దానిని సంబంధీకులకు ఇస్తామన్నారు. ఫిర్యాదులో పేర్కొన్న 14వతేదీకి కోడ్ అమలులో లేదన్నారు. ఎన్నికల నియమావళిని ఏ పార్టీ అతిక్రమించినా వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయన్నారు.



లోగ్రేడ్‌కు భారీ డిమాండ్

● మేలురకంతో సమానంగా పలుకుతున్న ధర
● కిలో రూ.220 నుంచి రూ.225 లభిస్తున్న వైనం
● బేళ్లకోసం పోటీపడుతున్న పలు కంపెనీల బయ్యర్లు
● ఆ రకం తెచ్చేందుకు రైతుల ప్రాధాన్యం

ఒంగోలు, మార్చి 21(ఆంధ్రజ్యోతి) : పొగాకు మార్కెట్‌లో లోగ్రేడ్ హవా నడుస్తోంది. ఆ రకం బేళ్ల కోసం పలు కంపెనీల బయ్యర్లు పోటీపడుతున్నారు. లోగ్రేడ్‌లో మంచిరకం బేళ్లు కనిపిస్తే వాటి కోసం ఆసక్తి చూపుతుండటంతోపాటు మేలురకంతో సమానంగా ధర ఇస్తున్నారు. ప్రస్తుతం మేలురకం గరిష్ఠ ధర కిలో రూ.231 పలుకుతోంది. ఆ రకంలో ఎక్కువ బేళ్లు కిలో రూ.225 నుంచి రూ.230 లోపు ఉంటున్నాయి. అదే సమయంలో లోగ్రేడ్ గరిష్ఠ ధర కూడా రూ.225 వరకు లభిస్తుండటం విశేషం. రైతులు కూడా ప్రస్తుత మార్కెట్ తీరుతో అమ్మకాలకు లోగ్రేడ్ బేళ్లనే అధికంగా తెస్తున్నారు. కొనుగోళ్లు ప్రారంభమై పక్షంరోజులు దాటడంతో ప్రస్తుతం మార్కెట్ ఊపందుకుంది. దక్షిణాదిలో ఉన్న 11 వేలంకేంద్రాలలో రెండు, మూడు చోట్ల మినహా ఇతరచోట్ల రోజు వారీ సగటున 500 బేళ్లకు పైగానే వస్తున్నాయి. అలా రోజుకు 5వేల బేళ్లకు తగ్గకుండా వేలంకేంద్రాలకు వస్తుండగా అందులో 85 నుంచి 90 శాతం వరకు లోగ్రేడ్ ఉంటున్నాయి. ప్రస్తుతం లోగ్రేడ్ కోసం వ్యాపారులు పోటీపడుతున్నారు. కర్ణాటకలో వేలం ముగియగా, అక్కడి పొగాకులో కలుపుకొనేందుకు ఉపకరించే లోగ్రేడ్‌లు అయిన ఎఫ్4, ఎఫ్41, ఎఫ్7 రకాలను ఇక్కడి మార్కెట్లో వ్యాపారులు పోటీపడి కొంటున్నారు. అంతేకాక మరోపక్షం తర్వాత లోగ్రేడ్ ధరలు తగ్గుముఖం పడతాయన్న ప్రచారం కూడా ఉంది. దీనికి తోడు మేలురకం గ్రేడ్‌కు భవిష్యత్‌లో ధరలు పెరుగుతాయన్న సంకేతాలు ఇటు బోర్డు అధికారి, అటు వ్యాపారవర్గాల నుంచి ఉన్నాయి. దీంతో మేలురకం బేళ్లను కాకుండా లోగ్రేడ్ బేళ్లను అధికంగా రైతులు అమ్మకాలకు తెస్తున్నారు. అయినా మంచి ధరలే లభిస్తున్నాయి. మేలురకం బేళ్లను కిలో రూ.225 నుంచి రూ.231 వరకు కొంటున్న వ్యాపారులు లోగ్రేడ్ బేళ్లలో నాణ్యత ఉన్న వాటికి కిలో రూ.220 నుంచి రూ.225 వరకు ఇస్తున్నారు. అంతేకాక మార్కెట్లో పెద్ద కంపెనీగా పేరున్న ఐటీసీ, జీపీఐ కంపెనీలకన్నా ఎక్స్‌పోర్టర్లు, డీలర్లుగా ఉండే వారే అధికంగా బేళ్ల కోసం పోటీపడుతున్నారు.



ఎన్నికల కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు చర్యలు

● కలెక్టర్ దినేష్‌కుమార్
● కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన

ఒంగోలు (కలెక్టరేట్), మార్చి 21 : సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎ.ఎస్.దినేష్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు పకడ్బందీగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. 2024 ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభమైందన్నారు.ఈ సెంటర్ ద్వారా సీ విజిల్, ఎన్నికల వ్యయం, స్వీప్, సువిధ సెల్, మీడియా మానిటరింగ్ సెల్ తదితర విభాగాలు కూడా పనిచేస్తాయని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి 14 మంది నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. జిల్లా ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా, ఖచ్చితంగా అమలు అయ్యేలా అవసరమైన అన్నీ చర్యలు తీసుకుంటామన్నారు. సీ విజిల్ యాప్‌లో మోడల్ కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదులను ప్రజలు పంపవచ్చని తెలిపారు. రాజకీయపార్టీలకు చెందిన వారు మద్యం, నగదు, బహుమతులు వంటివి పంపిణీ చేసినా లైవ్ ఫోటోలు, వీడియోలు ఈ యాప్ ద్వారా పంపవచ్చని తెలిపారు. యాప్‌లో పెట్టిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతుందని, దీనితోపాటు 1950కాల్ సెంటర్ నెంబరుకు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గ కేంద్రాలలో కమాండ్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట డ్వామా పీడీ అర్జున్ రావు, జిల్లా ఉపాధికల్పనా అధికారి భరద్వాజ్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగొండపాలెం వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ ఇన్‌చార్జితో కలిసి పార్టీ కండువాలు వేయిస్తున్న వలంటీరు ఆర్.వెంకటేశ్వరనాయక్ (వృత్తంలో)

వైసీపీ కండువాలు వేయిస్తున్న వలంటీరు

పుల్లలచెరువు, మార్చి 21 : ప్రభుత్వ నుంచి జీతం తీసుకుంటూ వైసీపీకి అనుకూలంగా మురికిమల్ల తాండ వలంటీరు ఆ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గురువారం వైపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన కార్యక్రమంలో వారికి మురికిమల్లతాండ వలంటీరు ఆర్.వెంకటేశ్వరనాయక్ వైసీపీ కండువ వేసుకున్నారు. ఓ వైపు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వలంటీర్లు యథేచ్ఛగా వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొంటూ వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు. కోడ్ అమల్లో ఉన్న వైసీపీ కార్యక్రమంలో పాల్గొన్న వలంటీరుపై ఎన్నికల అధికారులు ఏటువంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి
పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే
రూ.2లక్షల ఆర్థిక సాయం అందజేత
బాధిత కుటుంబాన్ని ఫోన్‌లో
పరామర్శించిన అచ్చెన్నాయుడు

మునయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం

ఇటీవల మునయ్య వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారు. అయినా ఈనెల 10న మేదరమెట్లలో జరిగిన సిద్ధం సభకు రావాలని వైసీపీ నాయకులు ఆయనపై ఒత్తిడి తెచ్చారు. అందుకు అంగీకరించని మునయ్య పల్నాడు జిల్లా బొప్పూడి వద్ద జరిగిన ప్రజాగళం సభకు గ్రామస్థులను సమీకరించుకొని వెళ్లారు. ఇది గ్రామ వైసీపీ నేతలకు కంటగింపుగా మారింది. అదే క్రమంలో అతనిపై మరింత కక్ష పెంచుకొన్న నేతలు ఇంటి బయట నిద్రిస్తున్న మునయ్యపై గొడ్డలితో దాడి చేశారు. తీవ్రగాయాలైన ఆయన హైదరాబాద్‌లో చికిత్సపొందుతూ మృతిచెందాడు. మునయ్యను ఏడాదిన్నర క్రితమే చంపుతామని బెదిరింపు కాల్స్ రావడం తో అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయనను చంపుతానని బెదిరిస్తూ చేసిన ఫోన్ కాల్ రికార్డును పోలీసులకు అందజేసినా పట్టించుకోలేదని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది.

గిద్దలూరు టౌన్, మార్చి 21 : వైసీపీ నాయకుల చేతిలో దారుణహత్యకు గురైన టీడీపీ నాయకుడు పాముల మునయ్య కుటుంబాన్ని టీడీపీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ నెల 18న వైసీపీ నాయకుల చేతిలో తీవ్రంగా గాయపడిన మునయ్య హైదరాబాద్ కిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. గత రాత్రి మృతదేహం మండలంలోని గడికోట పంచాయతీ పరిధిలోని పరమేశ్వర్‌నగర్‌కు చేరుకొంది. దీంతో గురువారం టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి గ్రామానికి వెళ్లి మునయ్య మృతదేహానికి టీడీపీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మునయ్యను హత్యచేసిన వైసీపీ నాయకులను, వారి వెనుక ఉండి నడిపించిన సూత్రధారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వారిని వదిలేది లేదన్నారు. ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో హత్యా రాజకీయాలకు తెరలేపిన వారిని ప్రజలు ఉపేక్షించరన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారు ఎంతటివారైనా పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోషులకు శిక్షపడే వరకు టీడీపీ పోరాటం చేస్తుందన్నారు. అనంతరం అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అశోక్‌రెడ్డి అక్కడే ఉన్నారు. మునయ్య అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. ఆయనతోపాటు జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్‌యాదవ్ కూడా పాడెను మోశారు. కార్యక్రమంలో మాగుంట తరఫున పరిశీలకులు శైలేంద్రకుమార్‌రెడ్డి, పూనూరు జగన్‌మోహన్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు షాన్షావలి, కౌన్సిలర్ చంద్రశేఖర్‌యాదవ్, బీజేపీ నాయకులు పిడతల రమేష్‌రెడ్డి, టీడీపీ నాయకులు బిల్లా రమేష్, యోగానంద్, జీవనేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేత

టీడీపీ నాయకుడు మునయ్య మృతితో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. గురువారం అంత్యక్రియల అనంతరం ముత్తుముల బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. మునయ్య తల్లిదండ్రులు చిన్నయ్య, నాగమణి, భార్య మల్లమ్మతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ధైర్యం చెప్పారు. అనంతరం అశోక్‌రెడ్డి మునయ్య కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సహాయాన్ని భార్య మల్లమ్మకు అందజేశారు.

ఫోన్‌లో అచ్చెన్నాయుడు పరామర్శ

బాధిత కుటుంబసభ్యులను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటన జరిగిన తీరును కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.

పోలీసుల బందోబస్తు

మునయ్య హత్యతో పరమేశ్వర్‌నగర్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. గిద్దలూరు అర్బన్, రూరల్ సీఐలు వీరసోమయ్య, ప్రసాద్‌తోపాటు కంభం, బేస్తవారపేట, రాచర్ల, కొమరోలు మండలాల ఎస్సైలతోపాటు 25 మంది సిబ్బంది గ్రామంలో మకాం వేశారు. ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకోకుండా పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశా రు. గురువారం అంత్యక్రియలు అయిపోయే వరకు కూడా పోలీసులు గస్తీ కాశారు.



మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డి, మాగుంట తరపున పరిశీలకుడు శైలేష్‌కుమార్

హత్యోదంతంపై ఎస్ఈసీ సీరియస్

● స్వయంగా హాజరై వివరణ ఇచ్చిన ఎస్పీ
● సీఈసీకి నివేదిక ఇవ్వనున్న ఎస్ఈసీ

ఒంగోలు(క్రైం), మార్చి 21 : ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత గిద్దలూరు మండలంలో టీడీపీ కార్యకర్త పాముల మునయ్య హత్యను ఎన్నికల కమిషన్ సీరియస్‌గా తీసుకుంది. బుధవారం సాయత్రం ఎస్ఈసీ ఎదుట స్వయంగా హాజరుకావాలని ఎస్పీ పరమేశ్వరరెడ్డికి ఉత్తర్వులు అందడంతో హుటాహుటిన ఎస్పీ బయలుదేరి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనా ఎదుట స్వయంగా హాజరయ్యారు. మునయ్య హత్యపై నివేదిక ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న తర్వాత హత్య ఘటన చోటుచేసుకోవడంపై ఎస్ఈసీ తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. శాంతిభద్రతల వైఫల్యం చెందడమేమిటి అని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అదేసమయంలో మునయ్య హత్యపై ఎస్పీ ఇచ్చిన నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిస్తామని మీనా తెలిపినట్లు సమాచారం. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు అదుపులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. హింసాత్మక ఘటన జరగడంపై ఈసీ అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మునయ్యను చంపుతానని వచ్చిన బెదిరింపు ఫోన్ కాల్ రికార్డును పోలీసులకు అందజేసినా పట్టించుకోలేదని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది.

నలుగురిని అరెస్టు చేశాం : మార్కాపురం డీఎస్పీ

మునయ్య హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు మార్కాపురం డీఎస్పీ బాలసుందరరావు తెలిపారు. ఇంకా విచారణ చేస్తున్నామని అన్ని కోణాలలో దర్యాప్తు సాగుతుందని అన్నారు. హత్య కేసులో ఏవరి పాత్ర ఉన్నా వదిలేది లేదన్నారు.

టీడీపీ స్పీడు..!

రోజంతా జనం మధ్యనే..
ఆపై ఇంటింటి ప్రచారం
కార్యకర్తలతో భేటీ
పార్టీలో చేరే వారికి సాదర స్వాగతం

ఒంగోలు, మార్చి 21, (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థులు స్పీడు పెంచారు. ఇంచుమించు అందరూ, వారికి మద్దతుగా నిలుస్తున్న నేతలు, రోజంతా జనం మధ్యనే కనిపిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఆర్భాటపు ప్రచారం కన్నా, నేరుగా ఓటర్లను కలుసుకునేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అదేసమయంలో కార్యకర్తలతో భేటీలు, అలాగే వైసీపీ నుంచి టీడీపీలో చేరేవారికి సాదర స్వాగతం పలికి పార్టీలో చేర్చుకునే పనిలో నిమగ్నమయ్యారు. జిల్లావ్యాప్తంగా గురువారం అన్నీ నియోజకవర్గాలలో ఈ పరిస్థితి కనిపించింది. కొన్నిచోట్ల వైసీపీలో ముఖ్య నాయకులు టీడీపీలో చేరారు. మరికొన్నిచోట్ల ఆత్మీయ సమావేశాలు, గ్రామస్థాయిలో సభలు జరిగాయి.

● కొండపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి శింగరాయకొండలో పార్టీ ముఖ్య నేతలు నిర్వహించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి మరింత ఎక్కువగా తీసుకెళ్లేలా సూచనలు చేశారు. యువనేత దామచర్ల సత్య టంగుటూరు మండలంలోని పదికిపైగా గ్రామాలలో సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో చర్యలపై చర్చించారు. కారుమంచిలో సీనియర్ నేత పూర్ణచంద్రారావు సమక్షంలో పలువురు పార్టీలో చేరారు.

● ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఉదయం నగరంలోని 33వ డివిజన్, అలాగే 10వ డివిజన్‌లో కార్యకర్తలతో, అనంతరం పార్టీ కార్యాలయంలో కొత్తపట్నం మండల జనసేన నేతలతో సమావేశం నిర్వహించారు. రాత్రికి నగరంలోని 16వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

● ఎస్ఎన్‌పాడు మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ఉదయం ఒంగోలులోని తన కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమీక్షలు చేశారు. రాత్రికి చీమకుర్తి మండలం బూదవాడలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా పలువురు చేరికతోపాటు భారీ ర్యాలీ, సభ నిర్వహించారు.

● కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి నేతృత్వంలో చేరికల జోరు కొనసాగింది. వెలిగండ్ల మండలం మొగుళ్ళపల్లికి చెందిన పలువురు పార్టీలో చేరారు. పీసీపల్లి మండలం వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరారు.

● గిద్దలూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సమక్షంలో వైసీపీ ముఖ్య నేతలు టీడీపీలో చేరారు. నగర పంచాయతీలోని కౌన్సిలర్లు గడ్డం భాస్కర్‌రెడ్డి, లొక్కు రమేష్, కోఆప్షన్ సభ్యుడు జనార్దన్‌లతోపాటు వెల్లుపల్లె ఎంపీటీసీ శ్రీనాథ్‌లు టీడీపీలో చేరడంతో అధికారపార్టీకి భారీ షాక్ తగిలింది. రాత్రికి కొమరోలు మండలం ఇడమకల్లులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

● మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పొదిలితోపాటు కేకేమిట్ల మండల కార్యకర్తలతో సమావేశం నిర్వహించి సూచనలు చేయగా, ఆయన కుటుంబసభ్యులు ఇంటింటి ప్రచారం చేశారు.

● యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో పుల్లలచెరువు మండలం కవలకుంట్ల మాజీ సర్పంచ్ బాలి వెంకటరెడ్డి టీడీపీలో చేరారు. అలాగే వైపాలెం మాజీ ఉపసర్పంచ్ షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. సాయంత్రం పెదారవీడులో ఇంటింటి ప్రచారంలో ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.



ఒంగోలు నగరంలోని బాలాజీరావుపేటలో జనార్దన్ సమక్షంలో టీడీపీలో చేరిన యువకులు



ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన పెదయిర్లపాడు వైసీపీ నాయకులు, కార్యకర్తలు

రాజకీయ ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

● కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలక్టరేట్), మార్చి 21:సాధారణ ఎన్నికల సందర్భంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచార ప్రకటనలకు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను పాటిస్తూ మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటి అనుమతులు తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కమిటి తొలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అనుసరించి వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రకటనలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అనుమతి తీసుకుని ప్రచురించిన, ముందస్తు అనుమతి లేకుండా ప్రచురించిన, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఇచ్చిన ఫిర్యాదులు మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వాటిని కమిటీ గమనించాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కనీసం 48 గంటల ముందు అనుమతిని కోరుతూ ఫారం ఏ ద్వారా ఎంసిఎంసికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. సమావేశంలో స్పెషల్ కలెక్టర్ ఝాన్సీలక్ష్మి, నోడల్ అధికారి అర్జున్ రావు, ఆడిట్ అధికారి శంకర్ నారాయణ రెడ్డి, ఉపాధి కల్పనాధికారి భరద్వాజ్, యూత్ కో ఆర్డినేటర్ కమల్, డిపిఆర్ఓ రమేష్, డివిజనల్ పిఆర్ఓ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'మన టీడీపీ యాప్'కు 3వ ర్యాంక్

పామూరు, మార్చి 21 : మన టీడీపీ సోషల్ మీడియా యాప్‌లో కనిగిరి నియోజకవర్గంలోనే టాప్-5 3వ ర్యాంక్‌లో నిలిచిందని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి పోకా నాయుడు బాబు తెలిపారు. ఈ మేరకు తనకు మెసేజ్ వచ్చినట్లు తెలిపారు. వైసీపీ అవినీతి, అరాచ కాలపై సోషల్ మీడియాలో ఇచ్చిన సమాచారానికి ప్రజ లు స్పందించారన్నారు. దీంతో నియోజకవర్గంలోనే టాప్3 ర్యాంక్ వచ్చినట్లు పోకానాయుడు వివరించారు. మన టీడీపీ యాప్‌ను ఇప్పటి వరకు 51,3750 పాయింట్లు పట్టికలో చేరాయని, గతంలో కూడా టీడీపీ అధినేత చేతులమీదుగా టీడీపీ టేబుల్ ఫ్లాగ్, ప్రశంసాపత్రాన్ని, టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర చేతులమీదుగా టేబుల్ స్టాండ్ సైకిల్ అ వార్డును అందుకున్నట్లు పోకా తెలిపారు. మన టీడీపీ యాప్‌తో ఉగ్ర గెలుపునకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

దర్శిపై టీడీపీ తుది కసరత్తు

తాజాగా సత్య పేరు పరిశీలన
నేడో రేపో తుది నిర్ణయం
రేపో మాపో దర్శి- చీరాల అభ్యర్థుల ప్రకటన

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

దర్శి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిపై ఆ పార్టీ అధిష్ఠానం తుది కసరత్తు చేపట్టింది. హైదరాబాద్‌లో గురువారం టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మధ్య జరిగిన చర్చల అనంతరం టీడీపీ అభ్యర్థుల తుది జాబితాపై కసరత్తు ముమ్మరం చేసినట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇంకా 16 అసెంబ్లీ అభ్యర్థులను టీడీపీ ప్రకటించాల్సి ఉండగా అందులో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో దర్శితోపాటు చీరాల అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. కాగా దర్శి నుంచి ఇప్పటికే ఆ పార్టీ పరిశీలనలో ఉన్న నాయకుల పేర్లలో జిల్లాకు చెందిన టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పేరును పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని భావించిన సత్యకు పార్టీ అధిష్ఠానం ఉత్తరాంధ్ర జిల్లా కోఆర్డినేటర్ పదవి అప్పగించింది. ఆ బాధ్యతల నిర్వహణలో సత్యా సఫలీకృతులయ్యారని అధినాయకత్వం భావించినట్లు తెలిసింది. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లాలలో సమస్యలు ఉన్న నియోజకవర్గాల్లో సత్యను వినియోగించారు. దర్శి పాదయాత్ర సమయంలో సత్య తన వంతు ప్రోత్సాహం అందించారు.

ఈ నేపథ్యంలో దర్శి నుంచి సత్యను రంగంలో దింపితే ఎలా ఉంటుందనే అంశంపై గురువారం నాడు అధిష్ఠానం ఒక పరిశీలన చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఉమ్మడి జిల్లాకు చెందిన ఒకరిద్దరు ముఖ్య నాయకులతో కూడా కీలక నాయకులు మాట్లాడటం విశేషం. ప్రస్తు తం జనసేన తరఫున పనిచేస్తున్న గరికపాటి వెంకట్‌తో పాటు టీడీపీ ఇన్‌చార్జి రవికుమార్, ఇటీవల పార్టీలో చేరిన బాచిన కృష్ణచైతన్య, దివంగత గొట్టిపాటి నర్సయ్య కుమార్తె లక్ష్మీ పేర్లు ఆ పార్టీ పరిశీలన ఉన్న విషయం తెలిసిందే. మధ్యలో టీడీపీలోని ఒకరిద్దరు ముఖ్య నాయకులు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పేరును అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. వీరందరితోపాటు తాజా పరిస్థితుల నేపథ్యంలో సత్య పేరును పరిశీలిస్తుండటం విశేషం. అలాగే చీరాల నుంచి బీసీ అభ్యర్థిని రంగంలో దించాలనే గట్టి నిర్ణయంతో ఉన్న ఆ పార్టీ అధిష్ఠానం ప్రస్తుత ఇన్‌చార్జి ఎంఎం కొండయ్యతోపాటు చేనేత వర్గంకు చెందిన గుంటూరు జిల్లాలోని ఒక మహిళ పేరుతోపాటు మరొకరి పేరు ప్రతిపాదనకు వచ్చాయి. అయితే కొండయ్యయాదవ్ పట్ల అధిష్ఠానం ఎక్కువ ముగ్గుచూపుతోంది. దర్శి అభ్యర్థి విషయంలో నేడో రేపో ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత రెండు స్థానాల అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

ఇంకోవైపు ఒంగోలు ఎంపీ స్థానం నుంచి మాగుంట రాఘవరెడ్డి పోటీచేస్తారని ఆయన తండ్రి ఎంపీ మాగుంట ప్రకటించి ఉన్నారు. అయితే దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న కొన్ని ఘటనల నేపథ్యంలో తండ్రీ కొడుకుల్లో ఎవరైతే బాగుంటుందనే అంశంపై కూడా పరిశీలనలు చేస్తున్నట్లు సమాచారం.

కోడ్ ఉల్లంఘించినందుకు

వలంటీర్లపై వేటు

సింగరాయకొండలో ముగ్గురు విధుల నుంచి తొలగింపు
తూర్పుగంగవరంలో ఒకరు
కొమరోలులో వీఓఏ
ఆంధ్రజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు

సింగరాయకొండ, మార్చి 21 : జిల్లావ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వలంటీర్లపై అధికారులు వేటువేశారు. బుధవారం సింగరాయకొండలో మంత్రి సురేష్, వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వలంటీర్లు పొన్నూరి సురేష్, సిరిమల్లె మణికంఠ, దేపూరి శివయ్య పాల్గొన్నారు. దీనిపై గురువారం ఆంధ్రజ్యోతిలో వైసీపీ.. వలంటీర్ అను శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ముగ్గురు వలంటీర్లను విధుల నుంచి తొలగించినట్లు ఎంపీడీవో నగేష్ కుమారి చెప్పారు.

బూచేపల్లి ప్రచారంలో ఉన్నారని..

తాళ్లూరు : ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తూర్పుగంగవరం వలంటీర్ ఎన్.గోపిని ఎంపీడీవో కె.యుగకీర్తి విధుల నుంచి తొలగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తూర్పుగంగవరం గ్రామంలో మంగళవారం దర్శి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ నిర్వహించిన మనఊరు - మన శివన్న ప్రచార కార్యక్రమంలో వలంటీర్ గోపి వైసీపీ పార్టీ బనియన్ వేసుకుని ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నాడు. దీనిపై కొందరు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన గోపిని విధుల నుంచి పూర్తిగా తొలగిస్తూ దర్శి ఈఆర్‌వోకు ఉత్తర్వులు జారీ చేశారు. వలంటీర్లు పాల్గొనవద్దని ఎన్నిల అధికారులు హెచ్చరిస్తున్నా కొందరు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు.

పార్టీ ప్రచారంలో పాల్గొన్నారని..

కొమరోలు: కొమరోలు పట్టణంలోని బ్రాహ్మణవీధి, సుంకరి వీధుల్లో వైసీపీ నిర్వహించిన ఎన్నికల ప్రచారంతో పాల్గొన్న రాజుపాలెం వీవోఏ బండారు శిరీషను విధుల నుంచి తొలగించినట్లు వైకేపీ ఏపీఎం పాండురంగప్రసాదు గురువారం తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వీవోఏను తొలగిస్తున్నట్లు గ్రామైక్య సభ్యులు అత్యవసర సమావేశం నిర్వహించి తీర్మానించారు. తీర్మానాన్ని మండల మహిళా సమాఖ్యకు పంపి తొలగించినట్లు ఏపీఎం తెలిపారు. వైకేపీ పరిధిలో ఎవరైనా ఏ పార్టీలకు అనుబంధంగా ప్రచారాల్లో పాల్గొనవద్దన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దర్శి, మార్చి 21 : మండలంలోని చలివేంద్రం వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సీహెచ్ కృష్ణచైతన్య (32) మృతి చెందారు. మోటర్‌సైకిల్‌పై కురిచేడు వైపు నుంచి దర్శికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్రంగా గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. లంకోజనపల్లికి చెందిన కృష్ణచైతన్య పోస్ట ల్ శాఖలో ఉద్యోగం చేస్తున్నారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నాడు.



కృష్ణచైతన్య మృతదేహం



ఎమ్మెల్యే రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన బొడ్డువానిపాలెం సర్పంచ్ నేరెళ్ళ సుబ్బయ్య, తదితరులు

టీడీపీలో చేరిన బొడ్డువానిపాలెం సర్పంచ్

మేదరమెట్ల , మార్చి 21: మండలంలోని బొడ్డువానిపాలెం సర్పంచ్ నేరెళ్ల సుబ్బయ్య మాజీ సర్పంచ్ ఆరుమళ్ల సంతోషం, వార్డు సభ్యులు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం రాత్రి బొడ్డువానిపాలెం సర్పంచ్ నేరెళ్ల సుబ్బయ్యతోపాటు గ్రామానికి చెందిన పలువురు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ఐదేళ్లుగా రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగలేదన్నారు. దోచు కోవడం, దాచుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన సాగిందన్నారు. ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్ అన్నింటిలో దోపిడీకి పాల్పడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అక్రమంగా సంపాదించిన సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్నారు. వైసీపీ ఈసారి అధికారంలోకి వస్తే ప్రైవేట్ వ్యక్తుల ఆస్తులు దోచుకుంటారన్నారు.

సుబ్బయ్యతో పాటు తిరుపలశెట్టి నాగేశ్వరరావు, వార్డు సభ్యులు గుమ్మడిల్లి బ్రహ్మయ్య, కొండ్రు రజిత, పూరిమిట్ల సుభాషిణి, మానికొండ స్రవంతితో పాటు బొబ్బ శేషయ్య, అనీల్, గాజులవర్తి జక్రయ్య, పులి వెంకటసుబ్బయ్య, ప్రమీళ, కొండ్రు రాజారావు తదితరులు టీడీపీలో చేశారు.

రవికుమార్‌ను కలిసిన జనసేన నేతలు

బొడ్డువానిపాలెంకు చెందిన పలువురు జనసేన పార్టీ నేతలు జొన్నతాళిలో ఎమ్మెల్యే రవికుమార్‌ను కలిసి సంఘీభావం ప్రకటించారు. రవికుమార్‌ను కలిసిన వారిలో నేరేళ్ల సురేష్, సిద్ధంశెట్టి అనిల్, చింతం మణి, నేరేళ్ళ సతీష్, సిద్ధంశెట్టి పవన్, చింతం శివ, దాసరి కృష్ణ, చింతం అవినాష్, చింతం దినేష్, చింతం రామయ్య, నేరేళ్ల మణి, వాసు, నాని, ఆలపాటి వెంకటేష్, నేరేళ్ళ రామానాయుడు, ఉమ్మిడిశెట్టి మస్తాన్ తదితరులు ఉన్నారు.

నకిలీ ఫాం-7లపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

బల్లికురవ, మార్చి 21: ఓటర్లు గ్రామాలలో ఉన్న తమ ఓట్లు తామే తీసి వేయాలని ఆన్‌లైన్‌లో ఫాం 7 దరఖాస్తుల కారకులపై వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సుభద్ర గురువారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బల్లికురవ మండలంలోని వల్లాపల్లి, అంబడిపూడి, గుంటుపల్లి, వేమవరం, ఉప్పుమాగులూరు తదితర గ్రామాలలో 279 మంది తమ ఓట్లు తామే తొలగించాలని ఫోర్జరీ సంతకాలు చేసిన కొందరు ఫాం-7లను ఇటీవల ఆన్‌లైన్‌లో పెట్టారు. దీనిపై తహసీల్దార్ సుభద్ర వీఆర్వోలు, బీఎల్వోలచే విచారణ చేయించగా, 279 మంది ఓటర్లు తాము అసలు ఫాం 7 లు పెట్టలేదని ఎవరో కావాలనే పెట్టారని రాత పూర్వకంగా విచారణలో తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నకిలి ఫాం 7 దరఖాస్తులు చేసిన వారిపై చట్టపరంగా విచారణ జరిపి చర్యలు చేపట్టాలని తహసీల్దార్ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నాగశివారెడ్డికి ఫిర్యాదు చేశారు. టీడీపీ ఓటర్లే లక్ష్యంగా ఫాం 7లు పెట్టి తొలగించాలని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పెట్టినట్లు తెలుస్తుంది. అసలు ఓటర్లకు తెలియకుండా వారి సంతకాలను ఫోర్జరీ చేసి ఫాం7లు పెట్టటం మండలంలో చర్చనీయాంశంగా మారింది. పక్కాగా విచారణ జరిపితే ఇందుకు కారణమైన వారిని గుర్తించే అవకాశం ఉందని బాధిత ఓటర్లు అంటున్నారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు

మార్టూరు, మార్చి 21: మండలంలోని రాజుపాలెం గ్రామంలో గత రెండు రోజుల నుంచి విద్యుత్ అధికారుల బృందం ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. అధిక బకాయిలు ఉన్న 30 సర్వీసుల గృహాలకు సంబందించి తనిఖీలు చేశారు. అదనంగా విద్యుత్ లోడు ఉన్న ముగ్గురికి ఫెనాల్టీ విధించారు. చిరువ్యాపారికి సర్వీసు మీటరు ఉన్నప్పటికీ అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తుండటంతో అతని వివరాలు సేకరించారు. ఉన్నతాధికారులకు ఈ వినియోగదారునికి సంబంధించిన వివరాలను పంపిన తర్వాత ఫెనాల్టీ విధిస్తారని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

బోరు ఏర్పాటుపై వీఆర్వో విచారణ

అద్దంకిటౌన్, మార్చి 21: ఎన్నికల కోడ్ అమలులో ఉండగా లెక్కచేయకుండా ధేనువకొండ పునరావాసకాలనీ బలరామకృష్ణపురంలో నియోజకవర్గ వైసీపీ నాయకుల సాయంతో స్థానిక నాయకులు చర్చిలో బోరు తవ్వకంపై గురువారం వీఆర్వో విచారించారు. గ్రామంలోకి వచ్చి చర్చి ప్రాంగణంలో బోరు వేయడాన్ని ఫొటోలు తీసుకోవడంతో పాటు తన సొంత డబ్బులతో వేయించాననే వ్యక్తిని విచారించారు. అలాగే కాలనీలో మిగిలిన కుటుంబాల వారిని విచారించగా వైసీపీ నాయకులు చెబితేనే బోరు వేశారని తెలిపారు. నాలుగురోజుల క్రితం కాలనీలోకి వైసీపీ నాయకులు వచ్చి వెళ్లారని స్థానికులు తెలిపారు. ఈక్రమంలో బోరు వేయించానన్న వ్యక్తిని తహసీల్దార్ కార్యాలయానికి వీఆర్వో పిలిపించారు. అతని వద్ద రాతపూర్వకంగా తీసుకోవాలని తహసీల్దార్ చెప్పడంతో సదరు వ్యక్తిని కార్యాలయానికి పిలిపించినట్టు వీఆర్వో లక్ష్మయ్య తెలిపారు.

పలు గ్రామాల్లో మోడల్ కోడ్ అమలు పరిశీలన



నీలాయపాలెంలో మోడల్ కోడ్ అమలను పరిశీలిస్తున్న ఎంపీడీవో వరప్రసాద్

చిన గంజాం, మార్చి 21: మండలంలోని నీలాయపాలెం, పల్లెపాలెం, పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని బుచ్చిగుంట, కొత్తపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం, రామచంద్రానగర్ తదితర గ్రామాల్లో మోడల్ కోడ్ అమలును ఎంపీడీవో వరప్రసాద్ గురువారం పరిశీలించారు. గ్రామాల్లోని బహిరంగప్రదేశాల్లో ఏర్పాటుచేసిన పార్టీల జెండాలను వెంటనే తొలగించాలని గ్రామపంచాయతీ కార్యద ర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులను ఎంపీడీవో ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

చినగంజాం, మార్చి 21: మండల పరిధిలోని చినగంజాం, ఉప్పుగుండూరు గ్రామాల మధ్య ఏర్పాటుచేసిన చెక్‌పోస్ట్ వద్ద గురువారం ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి వాహనాన్ని పరిశీలించినట్టు ఎస్ఐ చెప్పారు. అక్రమ మద్యం, నగదు, బంగారం లాంటివి వాహనాల్లో తరలించకుండా నిరోధించడానికే చెక్‌పోస్టు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించ తర్వాతనే పంపాలని పోలీసు సిబ్బందికి సూచించారు.

ప్రజలను వేధిస్తున్న తాగునీటి కష్టాలు



నీరులేక అడుగంటిన కారంచేడు కొమ్మమూరు కాలువ

కారంచేడు(పర్చూరు), మార్చి 21: తాగునీటి కష్టాలు ప్రజలను వెంటాడుతున్నాయి. చెరువులు, వాగులు అడుగంటడం, ఉన్న అరకొర నీరు కాస్త కలుషితంగా మారటంతో సమస్య జటిలంగా మారింది. గ్రామాల్లో ఎక్కడ చూచినా అడుగంటిన చెరువులు, కుంటలే దర్శనమిస్తున్నాయి. మరోపక్క రోజు రోజుకు పెరుగుతున్న ఎండలతో ఉన్న కాస్త నీరు అడుగంటుతుండటంతో ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే అనేక గ్రామాల్లో మూడు రోజులకు ఒకసారి పంచాయతీ కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో చాలీచాలని నీటితోనే ప్రజలు కాలం వెల్లబుచ్చుకుంటున్నారు. మండల కేంద్రమైన కారంచేడులో సమస్య జటిలంగా మారింది. మూడు రోజులకు ఒక సారి వాడుక నీటిని సరఫరా చేస్తుండటంతో పశులకు సైతం నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇతర ప్రాంతాల నుంచి ఆర్వో ప్లాంట్‌ల ద్వారా వచ్చిన నీటిని కొనుగోలు చేసుకొని మంచినీటిగా వినియోగించుకుంటున్నారు. గత్యంతరం లేని వారు చెరువుల ద్వారా పంచాయతీ సరఫరా చేస్తున్న నీటితోనే కాలం వెల్లబుచ్చుతున్నారు. దీనికితోడు కారంచేడు గ్రామంలోని కొమ్మమూరు కాలువ సైతం చుక్కనీరు కూడా లేక అడుగంటింది. దీంతో భవిష్యత్‌లో నీటి ఎద్దడి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

సిద్ధం ఫ్లెక్సీలకు నిబంధనలు వర్తించవా!

- వల్లాపల్లి కాలనీలో విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న వైనం
- ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా పట్టించుకోని అధికారులు



వల్లాపల్లిలో విద్యుత్ స్తంభాలకు తొలగించకుండా ఉన్న సిద్ధం పోస్టర్లు

బల్లికురవ, మార్చి 21: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి నాలుగు రోజులు గడుస్తున్నా గ్రామాలలో మాత్రం రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను, జెండాలను మాత్రం అధికారులు తొలగించటం లేదు. ప్రతిపక్ష టీడీపీ జెండాలను మాత్రం ఆగమేఘాల మీద తొలగించటంతో పాటు సొంత గృహాలపై ఉన్నవాటిని సైతం పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి మరి తొలగిస్తున్నారు. వైసీపీ జెండాలను మాత్రం సరిగా తొలగించటం లేదని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. మండలంలోని వల్లాపల్లి ఎస్సీ కాలనీలో ఇటీవల వైసీపీ నిర్వహించిన సిద్ధం సభకు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను విద్యుత్ స్తంభాలకు పెట్టారు. అలాగే, పలుచోట్ల వైసీపీ జెండాలను కట్టారు. ఎన్నికల షెడ్యూల్ రాగానే అధికారుతు కట్టుదిట్టంగా ఎన్నికల నిబంధనలు అమలుచేయాలని గ్రామస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ వైసీపీకి చెందిన ఫ్లెక్సీలను తొలగించేందుకు అధికారులు వెనకడుగు వేస్తున్నారు. ఇవిచూసిన ప్రజలు సిద్ధం పోస్టర్లకు ఎన్నికల నిబంధనలు వర్తించవా అంటూ గుసగుసలాడుకొంటున్నారు. రెండురోజుల క్రితం వల్లాపల్లి గ్రామ సెంటర్‌లో ఉన్న టీడీపీ జెండాను అధికారులు తొలగింపజేశారు. గ్రామంలో ఉన్న అన్ని జెండాలను తీసివేయలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే, సామాజిక భవనం ప్రహరీ గోడకు అంటించిన పోస్టర్లను కూడా అలాగే ఉంచారని అంటున్నారు. అధికారులు వెంటనే ఎన్నికల నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, లేకుంటే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని టీడీపీ నేతలు అంటున్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



రావినూతల టీడీపీ బూత్ ఇన్‌చార్జ్‌లు, కుటుంబ సారథులు, పార్టీ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

మేదరమెట్ల, మార్చి 21: రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ, నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం పంగులూరు మండలం ముప్పవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొరిశపాడు మండలం కుర్రవానిపాలెం, కొరిశపాడు, దైవాలరావూరు, రాచపూడి, బొల్లవరప్పాడు, ప్రాసంగులపాడు, పమిడిపాడు, రావినూతల గ్రామాల పార్టీ బూత్ ఇన్‌చార్జ్‌లు, పేజీ నేస్తం సభ్యులు, కుటుంబ సారథులు, గ్రామ పార్టీ నాయకులతో రవికుమార్ సమీక్ష చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిషత్ గ్యారెంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించి జనంలోకి తీసుకెళ్లాలన్నారు. ఓటరు జాబితాలపై ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలకు సమాయత్తం కావాలన్నారు. జగన్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం లభించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో ఉచిత పథకాల పేరుతో పది రూపాయలు ఇస్తూ వంద రూపాయలు లాక్కుంటున్నారని ప్రజలకు తెలియజేయాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న, అన్నివర్గాల వారికి న్యాయం జరగాలన్న టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిని గెలిపించాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు.

తెలుగుదేశం సానుభూతి పరుడయిన వృద్ధుడిపై తనిఖీ పేరుతో పోలీస్‌అధికారి చేయి చేసుకోవడం అహంకార ధోరణికి నిదర్శనమన్నారు. జగన్‌రెడ్డి భజన చేస్తున్న అధికారులు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కొరిశపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లు, పేజీ నేస్తం సభ్యులు పాల్గొన్నారు.

గొట్టిపాటికి సంఘీభావం



పంగులూరు: రవికుమార్‌కు సంఘీభావం తెలుపుతున్న కొండమంజులూరు నేతలు

పంగులూరు, మార్చి 21: ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు కొండమంజులూరుకు చెందిన వడ్డెర సామాజికవర్గానికి చెందిన పలువురు సంఘీభావం తెలిపారు. గురువారం చిలకలూరిపేటలోని ఎమ్మెల్యే స్వగృహంలో కొండమంజులూరుకు చెందిన వల్లెపు ఏడుకొండలు, పల్లపు కోటేశ్వరరావు, పల్లపు మోహనరావు, పల్లపు సుబ్బారావు, మన్నెం రాంబాబు, తన్నీరు నాగరాజులు రవికుమార్‌ను కలసి తమ మద్దతు తెలిపారు. వీరివెంట టీడీపీ నేతలు చింతల సహదేవుడు, బొప్పూడి నాగేశ్వరరావు, బత్తుల వెంకటరావు, తదితరులు ఉన్నారు.

బల్లికురవ: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు సుజాతనగర్ కాలనీకి చెందిన యువకులు శ్రీరాం చిన్న, సురభి రామారావు, మేదర రాజేష్, రాచపూడి కిషోర్, మాసోగు దేవసహాయం గురువారం ఎమ్మెల్యే రవికుమార్‌ను చిలకలూరిపేటలోని ఆయన స్వగృహంలో కలిసి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అధికారంలోకి రాగానే కష్టపడిన వారికి న్యాయం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు రావులపల్లి గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీల అభివృద్ధి

- వైసీపీ పాలనలో అక్రమ కేసులు
- పలువురు నేతల వెల్లడి



సమావేశంలో పాల్గొన్న బీసీ నేతలు

పర్చూరు, మార్చి 21: తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా బీసీలు ఐక్యం కావాలని నేతలు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బీసీలకు సముచిత స్థానం కల్పించారన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. బీసీల అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. గురువారం మార్టూరు మండలం ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి కార్యాలయంలో జయహో బీసీ సదస్సు నిర్వహకు సన్నద్ధతపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ నేతలు మాట్లాడుతూ జయహో బీసీ సభను విజయవంతం చేయాలని కోరారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే జగన్ ప్రభుత్వం చూసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జయహో బీసీ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్న నేపథ్యంలో బీసీల నుంచి తెలుగుదేశం పార్టీకి అనూహ్య స్పందన లభిస్తుందని చెప్పారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, మైనార్టీలని మాట్లాడే జగన్మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో చేసిందని ఏమీ లేదన్నారు. అక్రమ కేసులు, దాడులు, హత్యలతో సరిపెట్టారన్నారు. బీసీల పట్ల జగన్మోహన్‌రెడ్డి కపట ప్రేమ చూపిస్తున్నారని, దీన్ని బీసీ సోదరులు గ్రహించాలన్నారు. జగన్ అంతం బీసీల పంతం అనే నినాదంతో వచ్చే ఎన్నికల్లో బీసీలు సత్తాచాలన్నారు. కార్యక్రమంలో భాగంగా జయహో బీసీ సదస్సుకు పర్చూరు నియోజకవర్గ స్థాయిలో కోర్డినేషన్ కమిటీని నియమించారు.

కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి గుంజి వెంకట్రావ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడూరి శేషుబ్రహ్మచారి, రాష్ట్ర శాలివాహన సాధికార సంఘం సభ్యులు ఇందుర్తి ఏడుకొండలు, గౌడ సాధికారత కమిటీ కార్యదర్శి కాటూరి ప్రసాద్, అగ్నికుల క్షత్రియ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి గొల్లపోతు వెంకటేశ్వర్లు, బాపట్ల పార్లమెంట్ రజక సాధికార కమిటీ సభ్యులు పోలూరి సింగయ్య, తుమ్మలపెంట రాఘవయ్య, సాగర సాధికార కమిటీ గండికోట వీరయ్య, వడ్డెర సాధికార కమిటీ సభ్యులు పల్లపు అంకమ్మరావు, నాయిబ్రాహ్మణ సాధికారిత సభ్యులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు, యాదవ సాధికార కమిటీ సభ్యులు నక్కల రాఘవ, బీసీసెల్ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి అన్నవరపు శ్రీనివాసరావు, పర్చూరు నియోజకర్గ బీసీసెల్ నాయకులు శివరాత్రి శ్రీనివాసరావు, కూరపాటి జగన్, ఉప్పు గురవయ్య, గుంటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు టీడీపీ

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య



మాట్లాడుతున్న కొండయ్య

చీరాల, మార్చి 21: అభ్యర్థిగా అధికారికంగా ప్రకటిస్తారు.. అప్పటివరకు ఆగుదామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. అందరం సంయమనం పాటిద్దాం.. అందరం కలసి సిద్ధాంతపరంగా పని చేద్దామని చెప్పారు. క్రమశిక్షణకు మారుపేరుగా అడుగులు వేద్దామని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గురువారం మధ్యాహ్నం నుంచి టీడీపీ మూడవ జాబితాను అధికారికంగా విడుదల చేస్తారని, అందులో టీడీపీ చీరాల నియోజకవర్గ అభ్యర్థిగా ఎంఎం కొండయ్య పేరు ఉంటుందని పార్టీ శ్రే ణుల్లో విస్తృతంగా ప్రచారం జరిగింది. సోషల్ మీడియాలో కూడా వైరల్ అయ్యింది. ఆక్రమంలో స్థానిక పార్టీ కార్యాలయానికి ఒక్కొక్కరుగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేరారు. వాట్సాప్ గ్రూపులలో కొండయ్యకు అభి నందనలు తెలుపుతూ పెద్దసంఖ్యలో పార్టీ శ్రేణులు పోస్టులు పెట్టారు. ఈనేపథ్యంలో సాయంత్రం 7 గంటల సమయంలో కొండయ్య పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ శ్రేణులు కొండయ్యకు అభినందనలు తెలిపేందుకు పోటీపడ్డారు. ఈసందర్భంగా కొండయ్య మాట్లాడుతూ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తారు.. అప్పటివరకు సంయమనం పాటించాలని కోరారు. చీరాల పట్టణం, చీరాల, వేటపాలెం మండలాల పరిధిలో నియోజవకర్గ పరిధిలో ఎప్పుడు ఎక్కడ ఏ విధమైన అడుగులు వేయాలి.. ఎలా ముందుకు సాగుదామనే విషయంలో సమిష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు



కవాతు నిర్వహిస్తున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజశేఖర రెడ్డి, ఏఎస్ఐ బాషా తదితరులు

మార్టూరు, మార్చి 21: రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మార్టూరు సెంటర్లో కేంద్రబలగాలతో కవాతు నిర్వహించారు. దేగరమూడి సర్వీసు రోడ్డు నుంచి జడ్పీ హైస్కూల్ మీదగా గన్నవరం సెంటరు, పెద్ద అండరు ఖానా గుండా నాగరాజుపల్లి సెంటరు వరకు కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిరంతరం పోలీసుల నిఘా గ్రామాలలో ఉంటుందన్నారు. గ్రామాలలో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే తీవ్ర చర్యలు ఉంటాయని చెప్పారు. గొడవలకు పాల్పడినా, ఘర్షణ వాతావరణాన్ని ప్రోత్సహించినా కేసులను నమోదు చేస్తామన్నారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు గ్రామాలలో పోలీసుల నిఘా కొనసాగుతుందన్నారు. అనంతరం నాగరాజుపల్లి గ్రామంలో కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో 35 మంది కేంద్ర బలగాలు, ఏఎస్ఐ లు భాషా, సైదాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

గ్రానైట్ ముడిరాయి లారీ పట్టివేత

బల్లికురవ, మార్చి 21: పర్మిట్ లేకుండా అక్రమమార్గంలో తరలివెళుతున్న గ్రానైట్ ముడిరాయి లారీని గురువారం విజిలెన్స్ మైనింగ్ ఏడీ ఈరేష్‌బాబు అదుపులోకి తీసుకొన్నారు. వీర్లకొండ క్వారీల నుంచి మార్టూరు వైపు వెళుతున్న గ్రానైట్ ముడిరాయి లారీని నిలుపుదలచేసి తనిఖీ చేశారు. ఎలాంటి పత్రాలు లేకపోవటంతో మైనింగ్ అధికారులు బల్లికురవ పోలీసు స్టేషన్‌కు అప్పగించారు.

నేడు యద్దనపూడిలో మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి

యద్దనపూడి(మార్టూరు), మార్చి 21: మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు 27వ వర్ధంతిని శుక్రవారం యద్దనపూడి గ్రామంలో నిర్వహించనున్నారు. ఈసందర్భంగా ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌తో పాటు పలువురు నాయకులు, గొట్టిపాటి అభిమానులు హాజరుకానున్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వలంటీర్ల తొలగింపు

అద్దంకి/బల్లికురవ, మార్చి 21: వైసీపీ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇద్దరు వలంటీర్లను గురువారం అధికారులు తొలగించారు. అద్దంకి మండలంలోని గోపాలపురంలో మంగళవారం రాత్రి వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాణెం హనిమిరెడ్డి పాల్గొన్న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వలంటీర్ నారాయణ, బల్లికురవ మండలంలోని వి.కొప్పెరపాడులో వైసీపీ నేతలతో కలిసి ప్రచారంలో పాల్గొన్న బుర్రి దానారావులను విధుల నుంచి తొలగిస్తూ అధికారులు గురువారం ఉత్తర్వులు ఇచ్చారు.

గుంటుపల్లి మహిళకు అమెరికాలో సత్కారం



మాదాల వీరమ్మను సత్కరిస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం సభ్యులు

బల్లికురవ, మార్చి 21: మండలంలోని గుంటుపల్లికి చెందిన పోలేరమ్మతల్లి దేవాలయ ధర్మకర్త అయిన మాదాల వీరమ్మను అమెరికాలో జరుగుతున్న నాట్స్ తెలుగు సంఘం వేడుకల్లో ఘనంగా సత్కరించారు. ఉత్తర అమెరికా నాట్స్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో డల్లాస్‌లో అక్కడ స్థిరపడినవారు తెలుగు వేడుకలను నిర్వహిస్తున్నారు. గుంటుపల్లికి చెందిన మాదాల వీరమ్మ కుమారుడు రాజేంద్ర అక్కడ స్థిరపడ్డారు. గ్రామంలో ఉన్న పోలేరమ్మ దేవాలయాన్ని అభివృద్ధి పరచటంతోపాటు ప్రతి ఆదివారం ఎన్నోఏళ్ల నుంచి అన్నదాన కార్యక్రమాన్ని ఆకలి బాధలు తీరుస్తున్నారు. ఈక్రమంలో తెలుగు సంఘం ఆమెను గుర్తించి అమెరికాకు ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మెమెంటోను అందించి ముున్ముందు చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపినట్లు వీరమ్మ తెలిపారు. కార్యక్రమంలో నాట్స్ ప్రెసిడెంట్ నూతి బాపయ్య చౌదరి, తెలుగు వేడుకల కన్వీనర్ మాదాల రాజేంద్ర, సభ్యులు స్వప్న, కావ్య, మాధవి పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గలవారిని ప్రోత్సహించాలి

అద్దంకిటౌన్, మార్చి 21: బధిరులలో లోపాలను మరచిపోయాల వారిని ప్రోత్సహించాలని ఎంఈవో2 బూదాటి సుధాకరరావు అన్నారు. వారి అభివృద్ధికి అందరూ కృషి చేయాలని చెప్పారు. గురువారం అద్దంకిలోని సత్రం బడి ఆవరణలో ఉన్న భవిత విద్యావనరుల కేంద్రంలో అంతర్జాతీయ డౌన్‌సిండ్రోమ్ దినోత్సవాన్ని హెచ్ఎం ఇట్లా రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బూదాటి సుధాకరరావు ప్రత్యేక అవసరాలుగల చిన్నారులకు బహుమతులు అందజేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు కొంగల శ్రీనివాస్, పాలపర్తి యోనా, సీఆర్పీ రామకృష్ణ, ఆయా లక్ష్మి పాల్గొన్నారు.

సాహితీ స్రవంతి అధ్యక్షుడు నారాయణరావుకు ఉగాది పురస్కారం

అద్దంకిటౌన్, మార్చి 21: గుంటూరులోని అమరావతి సాహితీ మిత్రులు సంస్థ ఉగాది వేడుకల సందర్భంగా తొమ్మిది మందిని పురస్కారాలకు ఎంపిక చేశారు. వీరిలో అద్దంకికి చెందిన ప్రముఖ కవి, సాహితీ స్రవంతి అధ్యక్షుడు చందలూరి నారాయణరావు ఉన్నారు. ఏప్రిల్ 7న గుంటూరులో జరిగి ఉగాది వేడుకల్లో ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. నారాయణరావు ధర్మవరం జడ్పీహెచ్ఎస్‌లో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు.

28న అద్దంకిలో వైద్య శిబిరం

అద్దంకిటౌన్, మార్చి 21: సహిత విద్య సమగ్ర శిక్ష, బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 28న అద్దంకిలోని గురుకాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 18 సంవత్సరాలలోపు ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఉచిత సహాయ ఉపకరణాల కోసం వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్టు ఎంఈవో-1 డి. గంగాధరరావు, ఎంఈవో-2 బూదాటి సుధకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అద్దంకి నియోజవర్గంలోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, పంగులూరు, కొరిశపాడు మండలాలలోని ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు వైద్యుల పరీక్షల అనంతరం ఉచితంగా యంత్రాలు, ఉపకరణాలు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. వైద్య శిబిరానికి వచ్చేవారు సదరం సర్టిఫికెట్, ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్‌లు, 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకురావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9849960723, 9490386762 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కోలలపూడిలో ఎస్‌బీఐ సేవా కేంద్రం ప్రారంభం

మార్టూరు, మార్చి 21: మండలంలోని కోలలపూడి గ్రామంలో గురువారం వలపర్ల ఎస్‌బీఐ పరిధిలో వినియోగదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. వలపర్ల బ్రాంచి మేనేజరు డి.నరేష్ కుమార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కేంద్రం ద్వారా వినియోగదారులు రోజుకు రూ.30 వేలు వినియోగించే అవకాశం ఉందన్నారు. కొత్త ఖాతాదారులు బ్యాంకు ఖాతాను ఈ కేంద్రం నుంచి పొందవచ్చునని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలోని వినియోగదారులకు సౌలభ్యంగా ఉండేందుకు సేవా కేంద్రాన్ని ప్రారంభించామన్నారు.

బాధితుడిని ఆదుకోవాలి

చీరాలటౌన్, మార్చి 21: ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన అలసిన యోధులను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని పలువురు నాయకులు పేర్కొన్నారు. సీపీఐ సీనియర్ నాయకుడు తన్నీరు నరసింహం (పుట్టిగుడ్డివాడు) వద్ద కొంతమంది నగదు తీసుకుని ఇవ్వకపోగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డిని కలిసి వినతిప్రతం అందజేశారు.

ఈక్రమంలో ఆయనకు మద్దతు తెలిపిన స్థానిక ఏఐటీయూసీ నా యకుడు బత్తుల శామ్యేల్, సీపీఐ నాయకుడు మేడా వెంకటరావు మాట్లాడు తూ మార్టూరు మండలం కొణిదెన గ్రామానికి చెందిన బాధితుడు ఎన్నో ప్రజా పోరాటాల్లో ముందుండి పోరాడినట్లు తెలిపారు. నేడు వయోప్రాయంలో ఉండగా గ్రామానికి చెందిన వ్యక్తి రూ.2లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. తిరిగి అడుగుతుంటే భయాందోళనకు గురిచేస్తున్నట్లు వివరించారు. ఆర్డీవోను కలిసిన వారిలో అట్లూరి శ్రీను, శీలం వెంకటేశ్వర్లు, రామేశ్వరం కుమార్ ఉన్నారు.

దాతల సహకారం మరువలేనిది

చినగంజాం, మార్చి 21: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దాతలు అందిస్తున్న సహకారం మరువ లేనిదని వైద్యాధికారి డాక్టర్ పి.సాయిశ్రీచరణ్ అన్నారు. చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని సోపిరాలకు చెందిన ఎన్ఆర్ఐలు శిఖరం రామాంజనేయులు, అనిల్‌కుమార్‌లు పీహెచ్‌సీకి డ్రెసింగ్ మెటీరియల్‌ను గురువారం అందజేశారు. వీరు సమకూర్చిన డ్రెసింగ్ మెటీరియల్‌ను వారి తండ్రి శిఖరం సూరిబాబు వైద్యాధికారికి అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఎం.చిరంజీవి, వైద్య సిబ్బంది ఎన్.మురళి, మహేష్, పి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


చిత్రలేఖనం పోటీలో విజేతలకు బహుతులు అందజేత

చినగంజాం, మార్చి 21: మండలంలోని పెదగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇనిషియేటివ్ అండర్ ట్రీస్ అవుట్ సైడ్ ఫారెస్ట్ ఇన్ ఇండియా(టీవోఎఫ్ఐ), ఎన్‌జీవో ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థులు 30 మందికి చిత్రలేఖనం పోటీలు నిరహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.దేవదత్తం అధ్యక్షతన జరిగిన సభలో ఎన్‌జీవో రాష్ట్ర అసోసియేట్ మెంబరు బి.ప్రతాప్‌నాయక్ విద్యార్థులకు అడవులను ఎందుకు కాపాడాలి, అడవుల వల్ల ఉపయోగాలు , మొక్కలు నాటవలసిన ఆవశ్యకత గురించి వివరించారు. చిత్రలేఖనం పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ఆవరణలో ఎన్‌జీవో సభ్యులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ వి.ఉద యభాస్కర్, పాఠశాల ఇన్‌చార్జ్ డి.నారాయణ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు బి.నాగేశ్వరరావు, ఎల్.శివప్రసాద్, డి.ఆశాలత, సంస్థ సభ్యులు అనుసాగర్, నాగరాజు, జస్వంత్, ఎన్.శ్రీరమణ, కె.నాగరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్రదర్ అనిల్‌కుమార్‌ను కలిసిన రంగారావు

చీరాల, మార్చి 21: గత ఎన్నికల్లో చీరాల అసెంబ్లీ నియోజవకర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన దేవరపల్లి రంగారావు ఈపర్యాయం కూడా పోటీలో ఉండేందుకు పావులు కదుపుతున్నారు. అందులోభాగంగా చీరాల నియోజకవర్గ పరిధిలోని పలువురు పాస్టర్లతో గురువారం హైదరాబాద్‌లో బ్రదర్ అనిల్‌కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారి మధ్య నియోజకవర్గ రాజకీయ ముఖచిత్రంపై చర్చ జరిగినట్లు సమాచారం.

ఆంధ్రజ్యోతి
5
ANDHRAJYOTHY
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వార్తలు
శుక్రవారం 22 మార్చి 2024



సోమశిలలో 11.424 టీఎంసీల నీరు



అనంతసాగరం, మార్చి 21: సోమశిల పూర్తి సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా గురువారం నాటికి ప్రాజెక్టులో 11.424 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ ఉత్తర కాలువకు 50, డెల్టాకు 1500, దక్షిణ కాలువకు 350 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

రంజాన్ వేళలు | ఇఫ్తార్ (శుక్రవారం) : 6.22 | సహరి (శనివారం) : 4.52

ఉష్ణోగ్రతలు | నెల్లూరు : 34.0 27.2 | కావలి : 33.0 24.0 | కందుకూరు : 34.0 24.0 | ఆత్మకూరు : 32.0 21.0 | ఉదయగిరి : 36.0 24.0



ప్రభుత్వ ముసుగు.. సేవలో లొసుగు


ఈ చిత్రంలో కనిపిస్తున్న కారు వెనుక భాగాన్ని గమనించండి. ఎరుపు రంగులో 'గవర్నమెంట్ వెహికల్' అని రాసి ఉంది. అంటే ప్రభుత్వ వాహనం అన్నమట. దాని వెనుకే ఉన్న వైసీపీ ప్రచార రథాన్నీ గమనించండి. 'కోడ్' కూసిన వేళ. ఆ కారు అధికార పార్టీ నాయకుల వద్ద ఎందుకు ఉందో ఎవరికీ అంతు చిక్కని ప్రశ్నగా మారింది. 'విజయీభవ' పేరుతో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి చేస్తున్న ప్రచార కార్యక్రమాల్లో సదరు కారు కూడా తిరుగుతోంది. నాయకులకు, కార్యకర్తలకు అవసరమైన మంచినీళ్ల సీసాలు, టిఫిన్ వంటివి ఈ కారులోనే సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ వాహనం పేరుతో నడుస్తున్న కారులో ఎవరున్నారో.. అధికార పార్టీ సేవలో ఎందుకు తరిస్తున్నారో మాత్రం అంతుపట్టడం లేదు.

- మర్రిపాడు

పోలీసులు వేధిస్తున్నారా..

అయితే ఫిర్యాదు చేయండి!

ప్రజలకు అండగా నిలవాల్సిన పోలీసులే ఇబ్బందులు పెడుతున్నారా!? ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే ఇబ్బందులు పడతామేమోనన్న భయంతో జంకుతున్నారా!? ఇప్పుడు ఆ భయం అవసరం లేదు. పోలీసుల ద్వారా బాధించబడిన వారి కోసం పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ ఏర్పడింది. గుంటూరు కేంద్రంగా నెల్లూరుజిల్లాతో పాటు మరో మూడు జిల్లాలకు చెందిన పోలీసులపై ఫిర్యాదులను స్వీకరించే సంస్థ ఇది. బాధితులు నేరుగా సదరు కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయవచ్చు. పూర్తి వివరాలకు 9849818351 నెంబరును సంప్రదించాలి.



నెల్లూరు (క్రైం) : దేశ అత్యున్నత న్యాయస్థానం 2006లో ప్రకాష్ సింగ్ కేసులో ఇచ్చిన చారిత్రాత్మకపు తీర్పు అనుసరించి పోలీసులపై వచ్చే ఫిర్యాదులను విచారించడానికి పోలీస్ ఫిర్యాదుల ప్రాతికార సంస్థలను ప్రారంభించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్ ప్రాధికార సంస్థలను ఏర్పాటు చేశారు. గుంటూరు ప్రధాన కేంద్రంగా గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సంబంధించి సంస్థ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. గుంటూరు కాజా టోల్ గేట్ సమీపంలో లాస్య రెసిడెన్సీ-2లోని 106, 107 ఫ్లాట్ నెంబర్లలో ఇటీవల ఈ సంస్థ ప్రారంభమైంది. చైర్మన్‌తోపాటు ముగ్గురు సభ్యులు ఉంటారు. కానిస్టేబుల్ నుంచి డీఎస్పీ వరకు వచ్చిన ఫిర్యాదులపై విచారిస్తారు.

● ఈ ఫిర్యాదులపై విచారణ

పోలీస్ కస్టడీలో జరిగే మరణాలు, లైంగిక దాడు లు, తీవ్రమైన గాయాలు కావడం, పోలీసులచే బల వంతపు వసూళ్లు, పోలీసులతో ఇళ్లు, భూ ఆక్రమ ణ, పోలీస్ అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగ పరచడం వంటి ఫిర్యాదులపై విచారిస్తారు.

● తీసుకోని ఫిర్యాదులు

అస్పష్టమైన, ఆకాశరామన్న ఫిర్యాదులు, చదవడానికి వీలులేని చేతిరాత, అప్రాధాన్యతగల ఫిర్యాదులు స్వీకరించరు. సర్వీసు విషయాలు, కార్మికులు, పారిశ్రామిక వివాదాలతో పాటు కోర్టులు, ట్రిబ్యునల్‌లో ఉన్న అంశాలపై ఫిర్యాదులు స్వీకరించరు.



కావలి : ఆముదాలదిన్నెలో వైసీపీ నేతలతో కలిసి ప్రచారంలో పాల్గొన్న వలంటీరు



అనంతసాగరం : వలంటీరు సెల్ ఫోన్‌లోని సమాచారం

ఎవరేమన్నా.. మాకేం!

● వైసీపీ సేవలో తరిస్తున్న వలంటీర్లు

అనంతసాగరం : పలువురు వలంటీర్లు స్వామి భక్తి చాటుతూ వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. బొమ్మవరం పంచాయతీ గోగులపల్లికి చెందిన వలంటీరు విజయ్ తన మొబైల్ స్టేటస్‌లో వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేస్తున్నట్లు గురువారం అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో ప్రత్యేక బృందం వలంటీరు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని విచారిస్తోంది. అలాగే చిలకలమర్రికి చెందని మరో వలంటీరు నెల్లూరు ఎంపీ వైసీపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. ఈ ఇద్దరు వలంటీర్లపై అధికారులు విచారిస్తున్నట్లు తెలిసింది.

● కావలి రూరల్/ఏఎస్‌పేట : కావలి మండలం ఆముదాలదిన్నెలో సర్పంచ్ ఊడా బ్రహ్మానందం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జరిగిన ప్రచారంలో వలంటీరు తాతా ప్రవీణ్ పాల్గొన్నా రు. దీనిని గుర్తించిన టీడీపీ, జనసేన నాయకు లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఎస్‌పేట మండలం చౌటభీమవరంలో ఇటీవల జరిగిన వైసీపీ ప్రచారంలో ఈ రేషన్ డీలర్ పాల్గొనడంపై పలు వురు విమర్శిస్తున్నారు.

ప్రసన్నుడికి

హనుమంతసేవ



బిట్రగుంట, మార్చి 21: బోగోలు మండలం కొండబిట్రగుంట ప్రసన్నుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామి వారికి హనుమంత వాహన సేవ నిర్వహించారు. భక్తులు స్వామి వారికి కర్పూరహారతులు సమర్పించారు. ఉభయకర్తలకు ఈవో రాధాకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కావలి పాతూరుకు చెందిన జనిగర్ల మహేంద్రయాదవ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ చేశారు. కాగా స్వామివారికి శుక్రవారం రాత్రి గరుడసేవ నిర్వహించనున్నారు.



శేషవాహనంలో రంగనాథుడు

దేవతలారా

దిగిరండి!

- ధ్వజముపై ఎగిరిన గరుడ పటం
- వైభవంగా రంగడి బ్రహ్మోత్సవాలు

తల్పగిరీశుడైన రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలుకుతూ గురువారం ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద మంత్రాలతో ధ్వజ స్తంభానికి గరుడ పటాన్ని ఎగురవేశారు. గరుడాళ్వారుకు నైవేద్యంగా పెట్టిన కొడిముద్దల కోసం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం విశేష పూలంగిసేవ, ప్రత్యేక పూజలు జరి గాయి. రాత్రి స్వామివారు శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాలను ఆలయ చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు, ధర్మకర్తలు, ఉభయ కర్తలు, ఈవో సహాయ కమిషనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

- నెల్లూరు (సాంస్కృతికం)



రంగనాథస్వామి ఆలయంలో ధ్వజారోహణం

పెంచలకోనకు

నేడు చంద్రబాబు

- నృసింహుడిని దర్శించుకోనున్న టీడీపీ అధినేత

రాపూరు (డక్కిలి), మార్చి 21 : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని పెంచకొనలో లక్ష్మీనృసింహుడిని దర్శించుకోనున్నారు. ఈ మేరకు క్షేత్రంలో టీడీపీ నాయకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుంచి హెలి కాప్టర్‌లో చంద్ర బాబు బయలుదేరి 3.15 గంటలకు గోనెపల్లికి చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన పెంచల కోనకు చేరుకుని, లక్ష్మీనృసింహుడిని దర్శనం చేసుకుం టారు. తిరిగి సాయంత్రం 4.30 గంటలకు గోనెపల్లికు చేరుకుని హెలికా ప్టర్‌లో ఉండవల్లికి బయలుదేరి వెళతారు. చంద్రబాబు పర్యటన గురించి తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గోనుపల్లికి చేరుకొని హెలిప్యాడ్ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. ఆలయం వద్ద దర్శన ఏర్పాట్లు చేయిస్తున్నారు.




గోనుపల్లి వద్ద హెలిప్యాడ్ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల

పేరుకే లస్కర్...

చేసేవన్నీ లాలూచీలే!

- 'ఇరిగేషన్'లో ఓ ఔట్‌సోర్సింగ్ లస్కర్ హవా
- ఏ ఎస్టిమేషన్ అయినా ఆయన కనుసన్నల్లోనే
- చేతిలో కీలకమైన సీఎఫ్ఎంఎస్ లాగిన్లు
- అందరికీ తెలుసు.. కానీ ఎవరూ పట్టించుకోరు..!

నెల్లూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : నీటిపారుదల శాఖలో ఆ వ్యక్తి పేరు తెలియని వారంటూ ఉండరు. చిన్న కాంట్రాక్టర్ నుంచి స్పెషల్ క్లాస్ కాంట్రాక్టరు వరకు ఆయన సుపరిచితుడు. ఆయనేమైనా ఎస్ఈ లేదా ఈఈ నా అంటే కాదు.. ఆయనో సాధారణ లస్కర్. ఏడాదిలో ఐదు నెలల పాటు రోజువారీ దినసరి వేతనం కింద పని చేస్తారు. కానీ ఏడాదంతా ఇరిగేషన్ శాఖలోని కీలకమైన టెక్నికల్ విభాగం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదేళ్లుగా నెల్లూరు సెంట్రల్ డివిజన్‌లో లస్కర్‌గా పని చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం లస్కర్లను తొలగించినా ఈయన మాత్రం రోజూ ప్రభుత్వ అధికారిలా కార్యాలయానికి వస్తుంటారు. పేపర్‌పై ఏదో కాలువ కింద లస్కర్‌గా చూపించినప్పటికీ సెంట్రల్ డివిజన్ కార్యాలయంలో పని చేస్తుంటారు. రూ.40 లక్షల్లోపు వర్కులన్నీ డివిజన్ స్థాయిలో టెండర్లు పిలుస్తుంటారు. ఈ వర్కులకు హెడ్ డ్రాఫ్ట్‌మెన్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లు (జేటీవో) ఎస్టిమేషన్లు తయారు చేయాలి. ఆ తర్వాత ఇంజనీర్లకు పంపి అనుమతులు తీసుకోవాలి. ఆ వర్కులను ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించాలి. ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరగాల్సి ఉంది. అలానే వర్కు పూర్తి చేశాక బిల్లులను సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇదంతా టెక్నికల్ విభాగం చేయాల్సిన పని. హెచ్‌డీలు, జేటీవోలు చేయాల్సిన పనులను అవుట్ సోర్సింగ్ లస్కర్‌కు అప్పగించారు. సెంట్రల్ డివిజన్, కావలి, ఆత్మకూరు, డ్రైనేజీ, గూడూరు డివిజన్లలో ఏ ఎస్టిమేషన్ తయారు చేయాలన్నా ఆ బాధ్యతలను ఈ లస్కర్‌కే అప్పగిస్తున్నారని ఇరిగేషన్ శాఖలో చెప్పుకుంటున్నారు. కీలకమైన అధికారుల సీఎఫ్ఎంఎస్ లాగిన్లను కూడా ఈ వ్యక్తే ఆపరేటర్ చేస్తున్నట్లు తెలుస్తోంది.



● బావమరిది పేరుతో వర్కులు

బాధ్యత కలిగిన ప్రభుత్వ అధికారులు చేయాల్సిన పనులను బాధ్యత లేని ఓ ప్రైవేటు వ్యక్తికి ఎలా అప్పగిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. అందులోనూ రూ.కోట్ల ప్రజాధనంతో కూడుకున్న పనులను ఇతరులు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రక్రియలో ఏదైనా తప్పు జరిగితే ఎవరు బాధ్యత తీసుకోవాలన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కాగా సదరు లస్కర్‌కు టెక్నికల్ బాధ్యతలు అప్పగించడంతో వచ్చిందే అవకాశంగా ఆ లస్కర్ సొంత ప్రయోజనాలకు తెరలేపారు. ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు సదరు లస్కర్ చేతులు తడపనిదే ఎస్టిమేషన్లు తయారు చేయడం, బిల్లులు అప్‌లోడ్ చేయడం జరగదని చెప్పుకుంటున్నారు. ఇక టెక్నికల్ బాధ్యతలన్నీ తన కనుసన్నల్లో జరుగుతుండడంతో సదరు లస్కర్ తన బావమరిది పేరుతో ఓ కాంట్రాక్ట్ లైసెన్స్‌ను తీసుకున్నారు. బావమరిది పేరుతోనే ఈ లస్కరే టెండర్లు వేయడం, ఆ పనులను ఇతరులకు పర్సంటేజీలు తీసుకొని రాష్ట్ర ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక్క ఎఫ్‌డీఆర్ పనుల్లోనే సమారు వంద వర్కులు బావమరిది పేరుతో తీసుకొని ఇప్పటికే 90 వర్కులకు బిల్లులు కూడా పొందారని అందులో స్పష్టం చేశారు. ఈ విధంగా సదరు అవుట్‌సోర్సింగ్ లస్కర్ రూ.కోట్లు సంపాదించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రైవేటు వ్యక్తికి కీలకమైన టెక్నికల్ పనులు అప్పగించడం తప్పు అని ఇరిగేషన్ ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ వారెవరూ పట్టించుకోకపోవడం చూస్తుంటే అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ అవుట్‌సోర్సింగ్ లస్కర్ వ్యవహారంపై సెంట్రల్ డివిజన్ అధికారులను సంప్రదించగా తాము రాక ముందు నుంచీ సదరు లస్కర్ పనిచేస్తున్నారని, అన్నీ తెలిసీ మళ్లీ మమ్మల్ని అడుగుతున్నారా.. అంటూ సమాధానం ఇవ్వడం గమనార్హం.



పొదలకూరు మండలంలో 21 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ యంత్రాంగం నిర్ణయించగా ఇందులో 16 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఐదింటిలో అసలు నిర్మాణాలే ప్రారంభం కాలేదు

మనుబోలు మండలంలో 13 క్లినిక్‌లకు అనుమతులు వచ్చాయి. అయితే ఇక్కడా 7 మాత్రమే నిర్మాణాలకు నోచుకోగా 6 నిర్మాణాలు ఇంకా ప్రారంభం కాలేదు.

కావలి రూరల్ మండలంలో 14 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే రెండేళ్లు పూర్తయినా నిర్మాణాలు నత్తనడకన నడుస్తున్నాయి. కేవలం ఐదు చోట్ల మాత్రమే నిర్మాణాలు పూర్తికావస్తుండగా మిగిలిన 9 చోట్ల పునాదుల స్థాయిలోనే నిర్మాణాలు కొనసాగుతున్నాయి.



వరికుంటపాడు : కాంచెరువులో గోడల దశలోనే..

ఆంధ్రజ్యోతి పరిశీలన

నత్తేనయం!

జిల్లాలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాల తీరిది. రెండేళ్లు గడుస్తున్నా నత్తేనయం అనేలా నిర్మాణాలు సా..గుతూనే ఉన్నాయి. సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోవటం, పంచాయతీలలో స్థల కేటాయింపులో చొరవ చూపక పోవటం తదితర కారణాలతో ఈ పరిస్థితి దాపురించింది. ఆయా నిర్మాణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా రూ.84 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించినా నేటికీ నిర్మాణాలు పునాదుల దశ దాటలేదు.

శ్మశానంలో నిర్మాణం

వలేటివారిపాలెం మండలం నూకవరంలో డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను స్మశానంలో నిర్మించారు. ఈ కేంద్రం పక్కనే మృతదేహాలను పూడ్చిపెడుతుండటంతో వైద్యసేవల కోసం ఎవరూ ఇటువైపు రావడం లేదు. మండలంలో 14 క్లినిక్‌లు మంజూరవగా 9 కేంద్రాల నిర్మాణం పూర్తయ్యాయి. నిధులు లేక పోవడంతో ఐదు కేంద్రాలు మాత్రం నిర్మాణ దశలోనే ఉన్నాయి. అందులో నూకవరంలోని హెల్త్ క్లినిక్ కేంద్రం కూడా ఒకటి. ప్రభుత్వ స్థలం లేకుంటే ప్రైవేట్ స్థలం కొనుగోలు చేసి క్లినిక్ నిర్మించాలి. అయితే, అధికారులు అనాలోచిత నిర్ణయంతో స్మశానంలో క్లినిక్ నిర్మించడ మేమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

- వలేటివారిపాళెం



సైదాపురం : అనంతమడుగులో పునాది దశలో ఆగిపోయిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం

- విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు గ్రహణం
- 497 క్లినిక్‌ల నిర్మాణానికి రూ.84 కోట్ల కేటాయింపు
- నిధుల భయంతో ముందుకు రాని కాంట్రాక్టర్లు
- అక్కడక్కడా చేపట్టినా మంజూరుకాని బిల్లులు
- అర్ధంతరంగా ఆగిపోయిన పనులు
- ఇప్పటిదాకా పూర్తయినవి 130 మాత్రమే

నెల్లూరు (వైద్యం), మార్చి 21 : గ్రామీణ స్థాయిలో మెరుగైన వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లకు శ్రీకారం చుట్టింది. డిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం 2015లో మొహల్లా క్లినిక్‌లను అందుబాటులో తెచ్చింది. 212 రకాల వ్యాధుల నిర్ధారణ పరీక్షలతోపాటు 109 రకాల మందులను అందుబాటులో ఉంచారు. ఈ క్లినిక్‌లు ప్రజాదరణ పొందటంతో ఆ తరహా విలేజ్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి రెండువేల జనాభాకు ఒక క్లినిక్‌ను ఏర్పాటు చేయాలని 2022, మార్చిలో ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మూడు గదుల నిర్మాణంతో ఈ క్లినిక్‌లు నిర్మించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా ఆరోగ్య కేంద్రాలలో బీఎస్సీ నర్సింగ్ చేసిన ఉద్యోగి ఓ ఏఎన్ఎంతోపాటు 54 రకాల మందులను అందుబాటులో ఉంచుకునేలా మార్గ దర్శకాలు చేశారు. చిన్న చిన్న వ్యాధులకు ఊడా ఇక్కడే చికిత్స అందిస్తారు. ఏవైనా అత్యవసర కేసులు వస్తే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, ఏరియా ఆసుపత్రులకు సిఫారసు చేస్తారు. పీహెచ్‌సీలకు అనుబంధంగా ఈ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు పని చేయనున్నాయి.

● అందుబాటులో నిధుల్లే.. కాంట్రాక్టర్లు రాక..!

విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు గ్రహణం పట్టింది. జిల్లా వ్యాప్తంగా చాలాచోట్ల కేంద్రాల నిర్మాణాలకు కాంట్రా క్టర్లు రాకపోవటంతో పునాదుల దశలోనే నిలిచి పోయాయి. మరి కొందరు ముందుకు వచ్చినా కట్టిన వాటికి బిల్లులు రాక అవస్థలు పడుతున్నారు. కొన్ని గ్రామాలలో స్థానిక నాయకులే కాంట్రాక్టర్ల అవతార మెత్తి క్లినిక్‌ల నిర్మాణానికి ముందుకు వచ్చినా నిధుల గండంతో మధ్యలోనే పనులు ఆగిపోయాయి. ప్రస్తు తం ఎన్నికల సీజన్ కావటంతో ఇప్పట్లో పనులు కూడా పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. జిల్లాలో మొత్తం 497 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు కట్టాలని ప్రభు త్వం నిర్ణయించి, రూ.85 కోట్లు మంజూరు చేసింది. ఒక్కో క్లినిక్ నిర్మాణానికి రూ.17 లక్షలు ఖర్చయ్యేలా నిర్ణయించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద 50 శాతం, వైద్య శాఖ మరో 50 శాతం నిధుల భాగస్వామ్యంతో విలేజ్ క్లినిక్‌ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. రెండేళ్ల క్రితం ఈ నిర్మాణాలను ప్రారంభించగా కేవలం 140 క్లినిక్‌ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 82 క్లినిక్‌లు వివిధ నిర్మాణ దశలోనే ఉన్నాయి. మిగిలిన 275 క్లినిక్‌ల నిర్మాణాలు బేస్‌మెంట్ దశలోనే ఉన్నాయి. కట్టిన నిర్మాణాలకు రూ.24 కోట్లు విడుదల చేశారు. అయితే మిగిలిన నిర్మాణాలు ఎప్పుడు పూర్తవుతాయో అధికారులు చెప్పలేకున్నారు.



మనుబోలు : చెర్లోపల్లిలో పునాదుల దశదాటని విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం



బుచ్చిరెడ్డిపాళెం : కాలయకాగొల్లులో నిర్మాణంలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్



సంగంలో పునాదుల స్థాయిలోనే ఉన్న హెల్త్ క్లినిక్

ఎండల వేడి కాదు.. ఎన్నికల హీట్ !

- కానరాని చలివేంద్రాలు
- ప్రజలకు తప్పని తాగునీటి కష్టాలు

ఆత్మకూరు మార్చి 21: ప్రతిఏడాది మార్చి ప్రారంభంలోనే ఆత్మకూరు మున్సిపాల్టీలోని వివిధ ప్రాంతాలలో ఎటుచూసినా రాజకీయపార్టీలు, స్వచ్ఛందసేవా సంస్థలు, ప్రముఖులు చలివేంద్రాలను ఏర్పాటు చేసేవారు. అడుగడునా చలివేంద్రం కేంద్రాలు ఉండి జనాల దాహార్తిని తీర్చేవి. ఈ ఏడాది ఎన్నికల హడావిడిలో నాయకులు, జనాలు, చివరికి అధికారులు సైతం చలివేంద్రాలను మరచిపోయినట్లు ఉన్నారు. ఆత్మకూరులో బీఎస్ఆర్ సెంటర్‌లో ఎన్ఆన్ఐ మీరీ మో హిద్దీన్, ఆర్డీవో ఆఫీసుకు వెళ్లే దారిలో బాబా వెల్డింగ్ షాపు వద్ద మాత్రమే చలివేంద్రలు ఏర్పాటు చేశారు. ఆత్మకూరులో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు అధికంగా ఉన్నాయి. గతంతో పోలిస్తే వృక్షసంపద కూడా తరిగిపోయింది. ఫలితంగా మునుపెన్నడూ లేని విధంగా అధిక వేడి ఎగజిమ్ముతోంది. పైగా ఆత్మ కూరు పట్టణంలో విశాలమైన వీధులు ఉండవు. అన్నీ ఇరుకు సందులే. ఈ వేడి పట్టణం అంతా విస్తరించడంతో ఈ వేసవిలో ప్రజలకు ప్రతి 5నిమిషాలకు గొంతు ఎండిపోతుంది. బాటసారులకు మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వారందరికి చలివేంద్రాలు చల్లటి నీరునందించి దాహార్తిని తీర్చేవి. ఇప్పుడు ఎన్నికల పుణ్యమా అంటూ నేతలు, అధికారులు, యువకుల నుంచి పెద్దల వరకు అందరూ ఎన్నికల ప్రచారం, ఓట్ల అభ్యర్థనలోనే తలమునకలై ఉన్నారు. ఫలితంగా చలివేంద్రాలు పెట్టే వారు లేక దాహార్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. స్వచ్ఛందసేవా సంస్థలు, మున్సిపల్ అధికారులు స్పందించి ఆత్మకూరులోని అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



ఆత్మకూరు బీఎస్ఆర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రం

కొత్తపల్లిలో కొరవడిన పారిశుధ్యం

అనంతసాగరం: కొత్తపల్లిలో పారిశుధ్యం కొరవడి కాలనీలు అధ్వానంగా మారాయి. కొన్ని వీధుల్లో మురుగు కాలువలు లేక ఇళ్ల నుంచి వచ్చే నీరు రోడ్డుపై పారుతుండటంతో దుర్వాసన వస్తుంది. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. దోమలు ఎక్కువై విషజ్వరాలు ప్రబలే ప్రమాదం నెలకొంది.

ఆనం పరామర్శ

చేజర్ల, మార్చి 21: ఎన్వీ కండ్రిక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముప్పే పోలిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పరామర్శించారు. అనంతరం గాలిపాళెం టీడీపీ నాయకులు ఓరుగుంట రమేష్ తండ్రి సుబ్బానాయుడు ఉత్తరక్రియలకు హాజరై కుటుంబసభ్యులను పరామర్శించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సీతారామపురం: సింగారెడ్డిపల్లి, అయ్యవారిపల్లి, బసినేనిపల్లిలోని పోలింగ్ కేంద్రాలను గురువారం ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్, ఈవోపీఆర్డీ భార్గవి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. దివ్యాంగులు కేంద్రంలోకి చేరుకునేందుకు ర్యాంపులు ఉన్నాయా లేవా ఆరా తీశారు. ప్రతి కేంద్రంలో సౌకర్యాలు ఉండాలన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన

ఉదయగిరి రూరల్, మార్చి 21: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు నియమించిన ఉద్యోగులు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలపై నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్‌ప్రేమ్‌కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారి నెహ్రూబాబు అవగాహన కల్పించారు. ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ నుంచి ఈవీ తెలిపారు.

ఉదయగిరి: మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ అధికారి దేవరకొండ ఈశ్వరమ్మ దిలావర్‌భాయ్‌వీధి, అగ్రహారం, నాగులబావివీధి, దేవలాలగడ్డ, యూనియన్‌రోడ్డు, శ్రీనగర్ కాలనీ ప్రాంతాల్లో పర్యటించారు. వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లు, స్టిక్కర్లు ఎక్కడా ఉండరాదని పంచాయతీ సిబ్బందికి సూచించారు.

అప్పారికి ఘన నివాళి



ఉదయగిరి రూరల్, మార్చి 21: స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం ఐక్య ఉపాధ్యాయ సంఘ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఎడమ తిరుపతయ్య, నాయబ్, దస్తగిరి అహ్మద్, హనీఫ్, ఫణిరాజ్, భోగ్యం శ్రీనివాసులు, రంతు జానీ, సుబ్బారెడ్డి, రామకృష్ణ, వెంకటరెడ్డి, ఏడుకొండలు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

సీతారామపురం,మార్చి 21: మండలకేంద్రంలోని హరిజనవాడలో గురువారం అనారోగ్యంతో మరణించిన తెలుగుదేశం కార్యకర్త పోలిచర్ల చిన్నయ్య మృతదేహానికి పార్టీ మండల నాయకులు చింతల శ్రీనివాసులు, సర్పంచ్ భాగ్యకుమారి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు అందజేశారు. అనంతరం అదే కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న మరియమ్మ కు వైద్య ఖర్చుల కోసం రూ.5వేలు ఇచ్చారు. జామువా, చెన్నకేశవులు,అబ్రహం, ఇజ్రాయిల్, కిరణ్ పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశమివ్వండి : కాకర్ల

ఉదయగిరి రూరల్: ప్రజలారా ఆలోచించండి.. ఒక్కసారి అవకాశమివ్వండి.. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపుతానని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. గురువారం స్థానిక చెంచురామయ్య అతిథిగృహంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ మండల కన్వీనర్ సీహెచ్ బయ్యన్న అధ్యక్షతన మండల టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించి యువత, మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వలసల నివారణే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. ఎవరెన్ని డబ్బులిచ్చినా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, రియాజ్, గడ్డం వెంకటేశ్వర్లు, బొజ్జా శ్రీనివాసులు, సందానీ, భోగినేని కాశిరావు, బొబ్బూరి వెంగళరావు, ఎల్‌సీ రమణారెడ్డి, కలివెల జ్యోతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాకర్ల సురేష్

ఓటు నమోదుకు మరో అవకాశం

ఉదయగిరి, మార్చి 21: నియోజకవర్గంలో ఇప్పటివరకు ఓటు నమోదు చేసుకోని యువకులు.. గతంలో ఓటు ఉండి వివిధ కారణాలతో కోల్పోయిన వారు.. తిరిగి ఓటుహక్కు కల్పించేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం ఇచ్చినట్లు గురువారం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల సంఘం వచ్చేనెల 15వ తేదీ వరకు ఓటు నమోదుకు అవకాశం కల్పించిందన్నారు. ఆన్‌లైన్‌లో ఓటు నమోదుకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భూ పట్టాలు రద్దు చేయాలని వినతి

వరికుంటపాడు, మార్చి 21: నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేసిన భూ పట్టాలను రద్దు చేయాలని విరువూరు గ్రామస్థులు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని 5-1, 5-2, 6-1, 6-2, 7-1, 7-2, 7-3 సర్వే నంబర్లలోని 30ఎకరాల ప్రభుత్వ భూమిని ఇతర ప్రాంతాలకు చెందిన కొంతమందికి అధికారులు పట్టాలు మంజూరు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామంలో సెంటు భూమి లేని నిరుపేదలు ఉన్నా మామూళ్ల మత్తులో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ పట్టాలు రద్దు చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

కావలి టౌన్, మార్చి21: జాతీయ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కావలి టీబీ యూనిట్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ మున్సిపల్ హై స్కూల్ వద్ద జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాధిపట్ల అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు కృష్ణయ్య, ఆసిమ్, సీవో ప్రమోద్, హెల్త్ విజిటర్ ప్రసన్న పాల్గొన్నారు.

కలిగిరి: టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక పీహెచ్‌సీ పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి బిజ్జం గీతారెడ్డి మాట్లాడుతూ వారానికి మించి దగ్గు ఉన్న ప్రతి ఒక్కరు వైద్యకేంద్రాన్ని సందర్శించి గళ్ల పరీక్ష చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ తిరుపతిరావు, ఎస్‌టీఎల్ఎస్ శివ, ఎస్‌టీఎస్ షబ్బీర్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

నిన్న ఇక్కడ.. నేడు అక్కడ !

- కరేడు నేత రాజకీయ విన్యాసం

ఉలవపాడు: కరేడు పంచాయతీ రాజకీయంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ తరపున గ్రామంలో చక్రం తిప్పిన నాయకుడు లింగారెడ్డి మధుసూదన్‌రెడ్డి(మధురెడ్డి) 2014 ఎన్నికల్లో వైసీపీలో చేరారు. పోతుల రామారావు గెలుపులో ప్రత్యేక భూమిక పోషించాడు. అనంతరం పోతుల టీడీపీలో చేరగా మధురెడ్డి వైసీపీలోనే ఉండిపోయాడు. 2019 లో ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయలకు, గ్రామానికి దూరంగా మధురెడ్డి నెల్లూరులోనే ఉండి పోయాడు. కాగా టీడీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మధురెడ్డి మంచి పరిచయస్తుడు. పైగా నెల్లూరులో ఆయన కాపురం ఉంటున్నాడు. ఈనెల 16న కందుకూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కరేడులో ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. ఆ సమయంలో మధురెడ్డిని ఇంటూరి కలిశారు. అదే మధురెడ్డిని పక్కరోజునే కొందరు మధ్యవర్తులు వైసీపీ నేత విజయసాయిరెడ్డి వద్దకు తీసుకెళ్లి మాట్లాడించారు. మంతనాల అనంతరం 18న ఉదయం వైసీపీ సమన్వయకర్త బుర్రా మధుసూదన్ కరేడుకు వచ్చి వైసీపీకి మద్దతుగా పనిచేయిస్తానని మధురెడ్డి చేత ప్రకటన చేయించారు. ఈ పరిణామాలను మహీధర్‌రెడ్డి వర్గీయులు నిశితంగా గమనిస్తున్నారు.

వీపీఆర్, కావ్యల గెలుపే లక్ష్యం

బిట్రగుంట(దగదర్తి) మార్చి 21: నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యేగా కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించడమే తమ లక్ష్యమని మాలేపాటి సుబ్బానాయుడు, రవీంద్రనాయుడు అన్నారు. దగదర్తి మండల కూడలిలో గురువారం రాత్రి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల సమావేశం జరిగింది. ముందుగా మాలేపాటి సోదరులు, యువనాయకుడు భానుచందర్ నాయుడు ఆధ్వర్యంలో వీపీఆర్, కావ్యలతోపాటు పార్టీ నాయకులు బీదరవిచంద్ర, పమిడి రవికుమార్ చౌదరి, పాలిశెట్టిలకు ఘన స్వాగతం పలికారు. స్థానిక యువత బాణసంచా కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు సుధాకర్‌నాయుడు, శ్రీహరినాయుడు, అల్లంహనుమంతరావు, కంచర్లక్రిష్ణ, వినకుమార్, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.



బీద, వీపీఆర్, కావ్యలకు నేతల సన్మానం



వరికుంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో పార్టీ రంగులతో ఉన్న బెంచీలు

నామమాత్రపు పర్యవేక్షణ

మండలాధికారులు మహమ్మదాపురం, యర్రంరెడ్డిపల్లి, గొల్లపల్లి, ఇస్కపల్లి, కాంచెరువు గ్రామాల్లో ఎన్నికల కోడ్‌ను మరిచి పోయారేమో అనే ఆరోపణ లు విన్పిస్తున్నాయి. మండల కార్యాలయ ఆవరణ లోనే రాజకీయ నాయకులు పార్టీ రంగులతో ఏర్పాటు చేసిన బెంచీలు కనిపిస్తున్నాయి. ప్రధాన రహదారులు, సెంటర్లల్లో రాజకీయ నాయకుల విగ్రహాల దిమ్మెలు, ప్రభుత్వ పథకాల హోర్డింగులు దారిపొడవునా దర్శనమిస్తున్నాయి. విగ్రహాలకు నామమాత్రంగానే ముసుగులు వేసి చేతులు దులు పుకున్నారు. హోర్డింగులు, రాజకీయ నాయకుల విగ్రహ, జెండా దిమ్మెలు, శిలాఫలకాల వైపు కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యారు. జిల్లా కేంద్రా నికి శివారు మండలం కావడంతో తనిఖీలు ఉండవనే ధీమానో లేక అలసత్వమో ఏమోగానీ కోడ్ అమలులోకి వచ్చి రోజులు గడుస్తున్నా పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయి.



ఇస్కపల్లిలోనూ తొలగించని వైనం

- వరికుంటపాడు





కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

ధాన్యానికి 'మద్దతు' దక్కేనా ?

- ప్రారంభమైన వరికోతలు
- పుట్టికి రూ.4 వేలు తగ్గిన ధర

కొండాపురం, మార్చి21: చేతికందిన ధాన్యాన్ని అమ్ముకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ఈఏడాది ఇంకా కొనుగోలు కేంద్రాలను ప్రారంబించలేదు. తీవ్ర వర్షాభావంతో చెరువులకు నీరు రాకపోవడంతో మండల పరిధిలోని పలు గ్రామాల్లో బోర్ల కింద సుమారు 1000 ఎకరాల వరకు వరి సాగుచేశారు. నవంబరు, డిసెంబరు నెలల్లో సాగుచేయగా కోతలు ప్రారంభమయ్యాయి. తీవ్ర వర్షాభావంతో మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినా నేకునాంపేట, సాయిపేట, భీమవరప్పాడు, గుడవళ్లూరు తదితర గ్రామాలలో రైతులు వరి సాగుచేశారు. ఎకరం సాగుకు రూ.35 వేల వరకు అవుతుండగా, కౌలు భూమి అయితే మరో రూ.12 వేల వరకు అధికంగా ఖర్చవుతుంది. ఎకరానికి వరి దాదాపు 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడి వస్తుంది.

● పుట్టికి రూ.4 వేలు తగ్గిన రేటు

మార్చి మొదటివారంలో ఆర్ఎన్ఆర్ (షుగర్ లెస్) పుట్టి ధర రూ.24 వేలకు పైన ఉండగా మార్చి మూడవవారంలో రూ.4,000పైగా తగ్గింది. పుట్టి రూ. 24 వేలు ఉన్నప్పుడు 75 కేజీల ధాన్యం బస్తా రూ.2100 పైగా కొనుగోలు చేసేవారు. ధర తగ్గిపోవడంతో 75 కేజీల రూ.350 వరకు తగ్గింది. దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఉంటే తమకు గిట్టుబాటు ధర దక్కేదని రైతులు అంటున్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.



వరికోత కోస్తున్న యంత్రం

గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి : ఇంటూరి

లింగసముద్రం, మార్చి 21 : పరస్పర సహకారంతో గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కందుకూరు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు.గురువారం లింగసముద్రం పంచాయతీలోని జంగంరెడ్డిపాలెంలో జనసేన సీనియర్ నాయకులు కొట్టే నారాయణరావు అధ్యక్షతన జరిగిన టీడీపీ-జనసేన పార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జనసేన జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాసులు సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ సమావేశంలో ఇంటూరి మాట్లాడుతూ మీ ప్రతి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు కొట్టే నారాయణరావు, కె వెంకటాచార్యులు, కె సత్యనారాయణ, టీడీపీ నాయకులు అడపా రంగయ్య, గాలంకి ప్రసాద్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పోతులతో ఇంటూరి భేటీ

కందుకూరు : మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావుతో కందుకూరు టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం భేటీ అయ్యారు. ఒంగోలు సమీపంలోని చెరువుకొమ్ముపాలెం వద్దగల పోతుల గ్రానైట్ పరిశ్రమ కార్యాలయానికి వెళ్లి నాగేశ్వరరావు ఆయన్ను కలిసి చర్చించారు. ఈ నెల 24న కందుకూరులో నిర్వహిస్తున్న విస్తృతస్థాయి సమావేశానికి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి హాజరవుతున్నందున, ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు.

ఇంటూరికే మా మద్దతు : కందుకూరు 21వ వార్డు పరిధిలోని ఏరియా హాస్పటల్ వెనుక ప్రాంతంలో టీడీపీ ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇంటూరి నాగేశ్వరరావు విజయంకోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమం లో నాయకులు పాకల మల్లికార్జున, ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, నాదెండ్ల మమత, శ్రీలక్ష్మి, ద్రాక్షాయణి పాల్గొన్నారు. కాగా బుధ వారం రాత్రి పట్టణంలోని పాత బ్యాంకు బజారులో నివసించే పలువురు ఆర్యవైశ్యులు ఇంటూరికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారందరికీ నాగేశ్వరరావు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ఆత్మీయ సమావేశంలో అభివాదం చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

సచివాలయం మిద్దెపై వైసీపీ జెండా తొలగింపు

కావలి, మార్చి21: పట్టణంలోని పాతూరు ఉర్దూ స్కూల్‌వీధిలోని సచివాలయం-2 మిద్దెపైన ఉన్న వైసీపీ జెండాను గురువారం ఎన్నికల సిబ్బంది తొలగించారు. సచివాలయం మిద్దెపై వైసీపీ జెండా అని గురువారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. స్పందించిన అధికారులు వెంటనే జెండాను తొలగించారు. ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టణంలోని అన్ని పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలు, పోస్టర్లను తొలగించినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జీ. శ్రావణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

577 పొగాకు బేళ్ల కొనుగోలు

కలిగిరి : స్థానిక పొగాకు వేలం కేంద్రానికి గురువారం రైతులు మొత్తం 603పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వేలంలో 12కంపెనీ ప్రతినిధులు పాల్గొని 577 బేళ్లను కొనుగోలు చేశారు.నోబిడ్-5 సీఆర్-14, జంపింగ్ లాట్స్-7 కారణాలతో 26 బేళ్ల తిరస్కరణకు గురయ్యాయి. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.231, కనిష్ఠ ధర రూ.220, సగటు ధర రూ.229.11గా నమోదైనట్లు వేలం నిర్వహణాధికారి మహేష్‌కుమార్ తెలిపారు.

చేవూరు ఎంపీటీసీ శ్రీనివాసులు మృతి



నివాళులు అర్పిస్తున్న బీఎమ్మార్, మహీధర్‌రెడ్డి తదితరులు

గుడ్లూరు : మండలంలోని చేవూరు ఎంపీటీసీ సభ్యులు నక్కల శ్రీనివాసులు అనారోగ్యంతో బుధవారం అర్ధరాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి, కందుకూరు వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ తదితరులు గురువారం చేవూరుకు శ్రీనివాసులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు.

అదనపు నీటి కేటాయింపులు రాజగోపాల్ ఘనతే !

జలదంకి : ఐఏబీలో కావలి కాలువకు ఎస్వీపాలెం మేజరు ఆయకట్టు వరకే ఈ ఏడాది సాగునీటి కేటాయింపులు చేయగా, ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సీఎం జగన్‌తో చర్చించి జలదంకి మండలానికి 1.5 టీఎంసీల సోమశిల జలాలు అదనంగా కేటాయించేలా కృషి చేశారని మండల వైసీపీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీనేత పాలవల్లి మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాయకులు విలేకరులతో మాట్లాడారు. స్వంత నిధులు ఖర్చుచేసి కాలువల్లో పూడిక తీయించి రైతులకు సాగునీరు అందించామని పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో జరిగే విజయసాయి రెడ్డి, రాజగోపాలరెడ్డిల పర్యటనను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో వైసీపీ నేతలు కేతిరెడ్డి రవిరెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మేదరమెట్ల శివలీల, గోపన్నపాలెం సర్పంచి గండు వెంకారెడ్డి, వీ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

విజయసాయికి సన్మానం

కావలిటౌన్ : వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దామిశెట్టి సుధీర్‌నాయుడు గురువారం నెల్లూరులో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను కలిసి సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సుధీర్‌నాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారని, పార్టీ పటిష్టతకు అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఆయన తండ్రి, మాజీ కౌన్సిలర్ దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి జనసేనలోకి వలసలు

లింగసముద్రం, మార్చి 21 : మండలంలోని పెదపవనిలో వైసీపీకి చెందిన ఇరువురు నేతలు జనసేన పార్టీలో చేరారు.బుధవారం రాత్రి తెనాలిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో పెదపవని గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మలిశెట్టి మనోహర్, గుత్తి చిన మాల్యాద్రి మరికొందరు జనసేనలో చేరారు. కార్యక్రమంలో జనసేన నేతలు కొనిదెల శ్రీనివాసులు, దేవళ్ల భాస్కరరావు, అంగులూరి నరసింహారావు, ఇనకొల్లు శ్రీనివాసులు, బింకం నాగేంద్ర, అడపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేనలో చేరిన మలిశెట్టి మనోహర్ తదితరులు

టీడీపీలో మత్స్యకారుల చేరిక

ఉలవపాడు, మార్చి 21 : కరేడు పంచాయతీ పరిధిలోని బట్టిసోమయ్య పాలెంకు చెంది న పలువురు మత్స్యకారులతోపాటు 10వ వార్డు మెంబరు కాటం శ్రీను గురువారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కందుకూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు వారికి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. గ్రామకాపులు వాయిల మస్తాన్, కాటం రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ నుంచి బాబురావు, పోలయ్య, పార్వతయ్య కళ్యాణ్, అంజనేయులు, బ్రహ్మంగారి శివ, చిన్నంగారి పార్థన్‌రావు, ప్రయ కయకావేరి గోపాల్, పార్వతయ్య చిన్నపోలయ్య, కుమారి రాము వాయిల గణేష్, శ్రీను, రమేష్ తదితరులు టీడీపీలో చేరారు.



టీడీపీలో చేరిన మత్స్యకారులతో ఇంటూరి

ఉత్తుత్తి బటన్ నొక్కుడుతో మోసం : మల్లి

కావలి, మార్చి21: సంక్షేమ పథకాల అమలులో భాగంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి ఉత్తుత్తి బటన్ నొక్కుడుతో ప్రజలను మోసం చేయటం తగునా ? అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్. మల్లి పేర్కొన్నారు. స్థానిక జర్నలిస్ట్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బలహీన వర్గాల మహిళలకు చేయూత పథకం బటన్ నొక్కినా ఇంతవరకు ఏ ఒక్కరికి డబ్బులు పడలేదన్నారు. సమావేశంలో దళిత నేతలు జడ్డా వాసు, చలంచర్ల లక్ష్మయ్య, జరుగుమల్లి విజయరత్నం, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరా విజయలక్ష్మికి సత్కారం

కావలిటౌన్, మార్చి21: ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన అమరా విజయలక్ష్మిని గురువారం వాసవీ వనిత లెజెండ్స్ నిర్వాహకులు సత్కరించారు. ఏవీఎస్ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో లెజెండ్స్ అధ్యక్షురాలు ఇన్నమూరి హేమలత, జోనల్ చైర్మన్ అనుమాలశెట్టి కామాక్షి ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అమరా వేదగిరి, లెజెండ్స్ మట్టా రజని, గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషక కేంద్రాలుగా అంగన్‌వాడీలు

కందుకూరు : గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన అంగన్‌వాడీ కేంద్రాలు సంపూర్ణ పోషక కేంద్రాలుగా పనిచేస్తున్నాయని సీడీపీవో శర్మిష్ఠ పేర్కొన్నారు. మండలంలోని మాచవరం-3 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ పక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రభావతి, మహిళాపోలీసు, గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్లూరులో కేంద్ర బలగాల కవాతు

అల్లూరు,మార్చి21 : స్థానిక ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు గురువారం సాయంత్రం అల్లూరులోని ప్రధాన రహదారిలో కవాతు నిర్వహించాయి. అల్లూరుపేట నుంచి ప్రారంభమైన కవాతు ప్రధాన రహదారిలోని పలు కూడళ్ల మీదుగా సాగింది.



